70654 2

VISALAANDHRA, VIJAYAWADA, Phone 376
* * * Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 263 | విజయవాడ 26-12-1965 ఆదివారం | 8 పేజీలు 13 పై

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 31 00	రు 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 65	2 90

అనుభవజ్ఞులైన పరివారంతో ఇంటిని మరపించే
రుచి, శుచి కలిగిన మిలిటరీ భోజన హోటల్
హోటల్ నవయుగ
(మిలటరీ భోజన, విశ్రాంతి భవనము)
బస్సు స్టాండుకు, ఏలూరురోడ్డు, విజయవాడ-2
స్పెషల్ క్లాస్ మా ప్రత్యేకత

“ప్రపంచ శాంతి సాధనకు ప్రజానీకం అంతా కలసి పోరాడాలి”

నిడదవోలులో శాంతి పతాకను ఆవిష్కరిస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ఉద్బోధ

ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రదేశ్ శాంతిమహాసభ ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

నిడదవోలు, డిసెంబరు 25

“రాజకీయ విభేదాలతో ప్రమేయం లేకుండా శాంతి సాధనకు అందరూ కృషిచేయాలి. శాంతి స్థాపనకు అగ్రరాజ్యాలు అంగీకారానికి రావాలి. అందుకోసం వివిధ దేశాలలోని ప్రజానీకమంతా అగ్రరాజ్యాల మీద ఒత్తిడి తీసుకొనిరావాలి” అని శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడిక్కడ ప్రదేశ్ శాంతి మహాసభ సందర్భంగా శాంతి పతాకాన్ని ఎగురవేస్తూ అన్నారు.

నేటి ఉదయం 11 గంటలకు ఇక్కడ అత్యుత్సాహ వాతావరణంలో మహాసభ కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఆయుసూర్య నగర్‌లో ప్రదేశ్ శాంతి మహాసభ ప్రారంభమైంది.

మహాసభకు వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు, ప్రతినిధులు ఇప్పటికీ వస్తూనే వున్నారు.

సభకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. మహాసభకు శాసనసభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల, శ్రీ రేకాల దశరథరామిరెడ్డి, శ్రీ శ్రీనివాస లాహోటీ, శ్రీ లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీ రాస సుబ్బారావు, శ్రీ మూర్తిరాజు ప్రభృతులు హాజరయ్యారు.

శ్రీ విశ్వనాథం శాంతిపతాకాన్ని ప్రతిష్ఠించి శాంతి కపోతాలను ఎగురవేశారు, సభాధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డికూడా శాంతి కపోతాలను ఎగురవేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం జెండాను ఎగురవేస్తూ, శాంతి సాధనకు రాజకీయ విభేదాలతో ప్రమేయం లేకుండా అందరూ కృషి సల్పాలని ఉద్బోధించారు.

శాంతి స్థాపనకు అగ్రరాజ్యాలు అంగీకారానికి వస్తే ప్రపంచంలో సుస్థిరశాంతి నెలకొనగలదని ఆయన అన్నారు. అగ్రరాజ్యాలు ప్రపంచశాంతి సాధనకు కృషి సల్పేందుకై వివిధ దేశాలు వత్తిడి తీసుకొని రావాలని ఆయన అన్నారు, ప్రపంచ ప్రజానీకాభిప్రాయానికి వ్యతిరేకంగా అగ్రరాజ్యాలు వ్యవహరించజాలవని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాలలో రాజకీయపు కుట్ర

కొన్ని దేశాలు తమవద్ద అదనంగా ఉన్న ఆహారధాన్యాలను, ఇతర దేశాలకు ఇవ్వటంలో తమ రాజకీయ ప్రాబల్యాన్ని యీ దేశాలపై రుద్దేందుకు ప్రయత్నం చేస్తున్నాయని, ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి అని ఆయన అన్నారు.

శాంతి ఉద్యమం ఇలాంటి సమస్యలను కూడా తీసుకొని సక్రమంగా [illegible] రూపొందించుకొని పని చేయవలసి వుందని ఆయన అన్నారు.

సభా కార్యక్రమానికి ముందుగా ఆహ్వాన సంఘాధ్యక్షులు, పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ వి. కె. వి. డి. సత్యనారాయణరాజు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

ఆ తర్వాత మహాసభ కార్యక్రమ నిర్వహణకు ఈక్రింది అధ్యక్షవర్గాన్ని ఎన్నుకొన్నది.

శ్రీయుతులు బి.వి. సుబ్బారెడ్డి, వి.కె.వి.డి.

సత్యనారాయణరాజు, వావిలాల గోపాలకృష్ణయ్య, మూర్తిరాజు శ్రీమతి విమలాదేవి, శ్రీ అనంతరామయ్య, శ్రీ దశరథరామిరెడ్డి, శ్రీ సత్తిరాజు అంజనేయులు, శ్రీ పొన్నం వీరరాఘవయ్య.

పాక్ దురాక్రమణను ప్రతిఘటించి

(మిగతా 7 వ పేజీలో)

తాష్కెంట్ సభ వల్ల సత్ఫలితాలు తథ్యం

కొసిగిన్‌తో చర్చలు జరిపిన అనంతరం శ్రీస్వరణ్ సింగ్ ప్రకటన

మాస్కో, డిసెంబరు 25

తాష్కెంట్ శిఖరాగ్ర సమావేశంవల్ల సత్ఫలితాలు కలుగుతాయని భారత్, సోవియట్ యూనియన్‌లు ఆశిస్తున్నాయని సోవియట్ ప్రధాని కొసిగిన్‌తో నిన్న 2 గంటలపాటు చర్చలు జరిపిన భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ పత్రికలవారితో అన్నారు.

కొసిగిన్‌తో జరిపిన చర్చలలో శ్రీ సింగ్‌తో బాటు మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్‌కూడా పాల్గొన్నారు. సోవియట్ విదేశాంగమంత్రి అంద్రి గ్రోమికో కొసిగిన్‌తోపాటు చర్చలలో [illegible]న్నారు.

మొన్నరాత్రి శ్రీ సింగ్ గ్రోమికోతో కూడా ప్రత్యేకంగా రెండు గంటలు మాట్లాడారు.

వియత్నాం, రొడీషియా సమస్యల గురించి, తాష్కెంట్ సమావేశం గురించి ఇరుదేశాల విదేశాంగ మంత్రులు చర్చలు జరిపారు.

భారత రాయబారి విందు

మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ భారత విదేశాంగమంత్రి గౌరవార్థం తన కార్యాలయంలో చేసిన విందుకు సోవియట్ ఉప ప్రధాని పొల్యాన్‌స్కీ హాజరయ్యారు.

సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో, ప్రథమ డిప్యూటీ విదేశాంగ మంత్రి కుజ్నెట్సోవ్, డిప్యూటీ విదేశాంగ మంత్రి ఫిరుబిన్, [illegible] వ్యవహారాల శాఖ మంత్రి [illegible], విదేశీ సంస్కృతి సంబంధాల శాఖ మంత్రి రొమానోవ్‌స్కీ ప్రభృతులుకూడా ఈ విందుకు హాజరయ్యారు.

“స్నేహం, పరస్పర సహకారం ద్వారా భారత-సోవియట్ యూనియన్‌లు బంధింపబడి ఉన్నాయని” పొల్యాన్‌స్కీ విందులో ప్రసంగిస్తూ అన్నారు.

స్వరణ్‌సింగ్ పర్యటన ఇరు దేశాల మైత్రి మరింత బలపడటానికి దోహదం చేస్తుందని చెప్పారు.

భారత-పాకిస్తాన్ దేశాలు తమ మధ్యగల సమస్యలన్నింటినీ శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

ఆయనింకా యిలా అన్నారు.

“భారత-పాకిస్తాన్ దేశాల మధ్య విభేదాలకు ఇక చరిత్ర గ్రంథాలలో మాత్రమే స్థానం వుంటుందని నా నమ్మకం. రెండు దేశాలమధ్య [illegible] మా విశ్వాసం. ఇందుకు తాష్కెంట్ సమావేశం దోహదం చేయగలదని మా నమ్మకం.”

గత రాత్రి గ్రోమికో స్వరణ్‌సింగ్ గౌరవార్థం చేసిన విందులో భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ ప్రసంగిస్తూ, భారత-సోవియట్ యూనియన్‌ల ఉమ్మడి ఆదర్శాలకు లౌకిక వ్యవస్థకు, తాష్కెంట్ చిహ్నమని అన్నారు.

భారత-సోవియట్ దేశాల మధ్య మైత్రి కేవలం రెండు దేశాలమైత్రేగాక, ఇరు దేశాల ప్రజా హృదయాలలో దానికి స్థానమున్నదని గ్రోమికో, స్వరణ్‌సింగ్‌లు అన్నారు.

శాంతిసాధన దృష్టితోనే, తాము తాష్కెంట్ సమావేశానికి హాజరవుతున్నామని స్వరణ్ సింగ్ అన్నారు.

తాష్కెంట్ సమావేశం జయప్రదం కావాలని గ్రోమికో దోస్తు యిచ్చారు.

నిన్న కొసిగిన్‌తో శ్రీ సింగ్ అంతర్జాతీయ సమస్యలతోపాటు, ప్రధానంగా తాష్కెంట్ సమావేశం గురించి కూడా సమాలోచనలు జరిపారు.

తాష్కెంట్ సమావేశానికి కొసిగిన్ హాజరయ్యే సూచన

తాష్కెంట్‌లో భారత ప్రధాని శాస్త్రి అయూబ్ ఖాన్‌ల మధ్య జరిగే చర్చలలో, సోవియట్ ప్రధాని కొసిగిన్ పాల్గొనవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తోంది. అయితే వివాద పరిష్కారానికి మార్గంగా రష్యా స్వయంగా ఏదయినా ప్రతిపాదన చేసేదీ లేనిదీ ఇంకా తెలియటంలేదు.

తాష్కెంట్ నుంచి ఢిల్లీ బయలుదేరకు ఎప్పటి కప్పుడు వార్తలు పంపటానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

లండన్ నుంచి స్వదేశం తిరిగి వెళుతూ పాకిస్తాన్ విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి ఎ. అహ్మద్ నేడు మాస్కో విమానాశ్రయంలో ఒక గంటసేపు ఆగారు.

ఆయనను సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రి నికొలయ్ ఫిరుబిన్ కలుసుకున్నారు.

తాష్కెంట్ సభపై పోటీపార్టీ పత్రిక దాడి

కలకత్తా, డిసెంబరు 25

భారత-పాక్ సంబంధాలు మెరుగు పడేందుకు తాష్కెంట్ సమావేశం దోహదం చేయగలదని దేశప్రజలంతా ఆశిస్తూ, సమావేశం కోసం ఎదురుచూస్తూవుంటే, మార్క్సిస్టు కమ్యూనిస్టులకు మాత్రము ఈ సమావేశం ప్రమాదకరమైన సామ్రాజ్యవాదుల కుట్రలో భాగంగా కన్పిస్తున్నది.

తాష్కెంట్ సమావేశంవల్ల మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ [illegible] బెంగాల్ రాష్ట్ర మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పత్రిక ‘దేశహితైషి’ బండ బ్రద్దలుకొట్టినట్లు మొహమాటం లేకుండా చెప్పింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ తాత్కాలిక ప్రధానకార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్, కేంద్ర పార్టీ ఇంగ్లీషు పత్రిక ‘పీపుల్స్ డెమోక్రసీ’ తాష్కెంట్ సమావేశం పట్ల ఆశాభావం ప్రకటించడం పట్ల బెంగాల్ మార్క్సిస్టు కమ్యూనిస్టులకు ఏ మాత్రం గిట్టినట్టు లేదు. అందుకనే డిసెంబరు 17 ‘దేశహితైషి’ సంచికలో “చైనాను వ్యతిరేకంగా ఇండో-పాక్‌ల మధ్య సఖ్యత నెలకొల్పాలనే అమెరికా సామ్రాజ్యవాదుల పాత కుతంత్రాన్ని అనుసరించేందుకు భారతదేశం తాష్కెంట్ సమావేశంలో పాల్గొనబోతున్నది” అని వ్రాసారు.

‘ఈ కుట్రను గురించి శ్రీ డాంగే, శ్రీ కె. పి. యస్. మీనన్‌లు బహిరంగంగా అత్యుత్సాహంగా ప్రసంగించినందుకు వారిని ‘దేశహితైషి’ దుయ్యబట్టింది. ఈ విషయంలో సోవియట్ సహకారాన్నికూడా సంపాదించగలమనే అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేస్తున్నారని, ఈ పత్రిక సూచించింది.

‘చైనాతోకాక పాకిస్తాన్‌తో స్నేహసంబంధం [illegible] భారత ప్రభుత్వం సిద్ధపడటం, ఆసియా ప్రథమ శత్రువైన అమెరికాకు [illegible] ఆ పత్రిక వ్రాసింది.

ప్రపంచ మంతటా క్రిస్మస్ వేడుకలు

లండన్, డిసెంబరు 24

వియత్నాంలోని యుద్ధరంగంలోని కందకాలలో అమెరికన్ సైనికులు మొదలుకొని, మెక్సికో జైళ్ళలోని ఖైదీలవరకు నేడు ప్రపంచ మంతటా క్రిస్మస్ పండుగ జరుపుకొన్నారు.

క్రీస్తు జన్మస్థలమైన బెత్లెహేమ్ పట్టణాన్ని 8 వేల మంది యాత్రికులు నేడు సందర్శించారు.

దక్షిణ వియత్నాం యుద్ధరంగంలో గల 2 లక్షల మంది అమెరికన్ సైనికులు తమ ఆయుధాలను ప్రక్కన పెట్టి, క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. వారు ఈ వేడుకలలో పాల్గొనడానికి అవకాశం కల్పించింది వియత్‌కాంగ్ సైన్యం. క్రిస్మస్ పండుగ సందర్భంలో ‘యుద్ధవిరమణ’ జరుపుతామని వియత్‌కాంగ్ చేసిన ప్రతిపాదనను, అమెరికా తనకు యిష్టంలేకపోయినా, అంగీకరించక తప్పిందికాదు.

సైగాన్‌నుంచి వస్తున్న వార్తల ప్రకారం, వియత్నామ్ అంతటా పోరాటం తాత్కాలికంగా నిలిచిపోయిందనీ, ఎక్కడా ఫిరంగి కాల్పులు విన్పించడంలేదని తెలుస్తున్నది.

పారిస్‌లోని ఒక సినిమా హాలులో నేడు 36 గంటలపాటు విరామం లేకుండా వరుసగా సినిమా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

[illegible] రాజధానిలోని, తదితర సోషలిస్టు దేశాలలోను క్రిస్మస్ పండుగ వైభవోపేతంగా జరుపుకుంటున్న వార్తలు అందుతున్నాయి.

డికెన్స్ వంశీకులు

సుప్రసిద్ధ నవలా రచయిత చార్లెస్ డికెన్స్ వంశీకులు 16 మంది లండన్‌లో ఈ క్రిస్మస్ పండుగను పెద్ద ఎత్తున జరుపుకొంటున్నారు. డికెన్స్ మునిమనుమరాలు, రచయిత్రి అయిన మోనికా డికెన్స్ వంటకాలు తయారుచేస్తున్నది.

స్కాట్లండ్‌లోని అబర్‌దీన్ పట్టణంలో అయిదుగురు యువకులు ప్రపంచంలో అన్నార్తులైన అసంఖ్యాకులకు సానుభూతి సూచకంగా క్రిస్మస్ పండుగ సందర్భంలో భోజనాలు మాని కేవలం ‘టీ’ నీళ్ళతో కాలం వెళ్ళబుచ్చుతున్నారు.

కెనెడీ సోదరుని ఆకాంక్ష

అమెరికా మాజీ అధ్యక్షుడు కెనెడీ సోదరులు రాబర్ట్ కెనెడీ వియత్నాంలో క్రిస్మస్ పండుగ సందర్భంలో ఉభయపక్షాలు ప్రకటించిన యుద్ధ విరమణను పొడిగించి, శాంతి సంప్రదింపుల ద్వారాలు తెరవాలని సూచిస్తూ ఒక ప్రకటన జారీచేశారు.

బొంబాయిలో వేలాది క్రైస్తవులు క్రిస్మస్ ప్రార్థనలకు హాజరయ్యారు.

సరిహద్దువివాదంపట్ల పాక్ ప్రజలలో విముఖత

మాస్కో, డిసెంబరు 25

భారతదేశంతో పాకిస్తాన్ తన సంబంధాలను మెరుగుపర్చుకోవటంవల్ల ప్రస్తుతం తామెదుర్కొంటున్న ఇక్కట్లు తీరగలవనే అభిప్రాయం పాకిస్తాన్ ప్రజానీకమంతటిలో బలపడుతున్నదని కరాచీలోని ‘ప్రావ్దా’ పత్రికా విలేకరులు వ్రాసిన [illegible] పేర్కొన్నారు.

భారతదేశంతో ఘర్షణను పెంచుకోవడంవల్ల, గృహోపకరణాలవంటి వస్తువుల ఉత్పత్తి [illegible] గాకపోగా, సామాన్య ప్రజలకు అవసరమైన వస్తువుల ధరలు పెరిగి, మరిన్ని ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారని ఇది పాకిస్తాన్ ప్రజా సామాన్యానికి ఆందోళన కల్గిస్తున్నదని వారు వ్రాసారు.

ఆ లేఖలో యింకా యిలా వుంది.

‘ప్రావ్దా’ విలేకరి వివరణ

“తీవ్ర అసంతృప్తి, ఆందోళన, జన సామాన్యంలో ఇప్పుడిప్పుడే ప్రారంభమయింది.”

“గత కొలదినెలలుగా మేము అనేక మందితో, రకరకాల వృత్తులవారితో - పాకిస్తాన్ పారిశ్రామికులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, మొదలయిన వారితో మాట్లాడినప్పుడు - వారంతా తాష్కెంట్ సమావేశంపట్ల ఆశాజనకంగా వున్నట్లు కన్పించింది. భారత-పాకిస్తాన్ విదేశాలమధ్య శాంతి నెలకొంటుందని ఆశిస్తున్నారు.

పాకిస్తాన్ మొత్తం ఆర్థికవ్యవస్థ ఆంగ్లో అమెరికన్ గుత్త పెట్టుబడిదార్ల కబంధహస్తాలక్రింద వుంది. ఒక్క భారీ పరిశ్రమ అయినా పాకిస్తాన్‌లో లేదు.

ప్రపంచ రాజకీయరంగంలో ఒక కొమ్ము కాయటం, పశ్చిమ దేశాల సైనిక కూటముల్లో భాగస్వామిగావటం తమ దేశ ప్రస్తుత స్థితికి కారణమని, ప్రజలలో చాలమంది గ్రహించారు.

సైనికకూటములనుండి పాకిస్తాన్ వైదొలగాలని ప్రతిపక్ష నాయకుడు మౌలానాభాషాని డిమాండ్ చేశారు కూడా.

కరాచీ దగ్గరలో [illegible] సోవియట్ యూనియన్ [illegible] చేస్తున్నారు. ఈ పరిశోధన [illegible] కరాచీ చుట్టుపట్ల పారిశ్రామి [illegible] ఎంతో దోహదం చేస్తుంది.”

మారణాయుధాల నిర్మూలన ద్వారానే సుస్థిర శాంతి స్థాపన సాధ్యం

మహాసభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

నిడదవోలు, డిసెంబరు 25

ఆటం, హైడ్రోజన్, తదితరమారణాయుధాలను సమూలంగా నిర్మూలించినప్పుడే ప్రపంచ సుస్థిర శాంతి సాధ్యంకాగలదని, ఏసుక్రీస్తు బోధలు అప్పుడే యదార్థం కాగలవని, రాష్ట్ర శాంతిమహాసభకు అధ్యక్షత వహించుతూ రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడిక్కడ రాష్ట్ర నలుమూలలనుండి వచ్చిన ప్రతినిధులు, ఆహ్వానితుల నుద్దేశించి ఉద్బోధించారు.

శాంతి ఉద్యమం [illegible] సభ జరుపుకునే ఉద్యమంగా గాక, రాజకీయ విభేదాలు, తదితర అడ్డుగోడల్ని అధిగమించిన విస్తృత ప్రజా ఉద్యమంగా రూపొందగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ వాదులతో సహా అన్ని రాజకీయ పక్షాలవారు శాంతి ఉద్యమ అభివృద్ధికి దోహదం చేయాలని, ఈ ఉద్యమాన్ని విస్తృతపర్చాలని కోరారు.

రాష్ట్ర శాసనసభల స్పీకర్లు అందరూ, పార్లమెంటు అధ్యక్షులుకూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.

శ్రీ సుబ్బారెడ్డి ఇంకా ఇలా అన్నారు:

“శాంతి మహాసభలకి హాజరవుతున్న శాసనసభ స్పీకర్లలో నేను మొదటివాడిని కాగలిగినందుకు గర్విస్తున్నాను. ముందుముందు అందరూ భాగస్వాములు కాగలరని ఆశిస్తున్నాను.”

మహాసభను శ్రీ దత్తబిస్వాస్ ప్రారంభించారు.

ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులు వియత్నాం, లావోస్, తదితర ప్రాంతాలలో యుద్ధాన్ని రగుల్చుతున్నారని, ప్రపంచ శాంతికి వారు ప్రధాన శత్రువులుగా తయారయ్యారని శ్రీ బిస్వాస్ అన్న మాటలలో యదార్థం వుందని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ప్రపంచ శాంతికి గాంధీజీ బోధలు ఆచరణ యోగ్యమని అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం చర్చలపై ప్రణాళికాసంఘం విమర్శ

ఐ. పి. ఎ. విలేకరి

న్యూఢిల్లీ, డిసెంబరు 25

కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అమెరికా నాయకులతో జరిపిన చర్చల సందర్భంలో ఒప్పుకొన్న అంశాలు ప్రణాళికాసంఘం విమర్శకు లోనవుతున్నట్లు తెలుస్తున్నది.

నాలుగవ ప్రణాళికా కాలమంతటా పి. ఎల్ 480 క్రింద ఆహార పదార్థాల దిగుమతికి ఏర్పాట్లు చేయటం ఏ మేరకు వివేకవంతమైన చర్యకాగలదా అని ప్రణాళికాసంఘం ప్రశ్నిస్తున్నది.

మూడవ ప్రణాళికాంతానికే దేశంలో ఆహారోత్పత్తి 10 కోట్ల టన్నులకు పెరగగలదని, అది దేశావసరాలకు సరిపోతుందని, కాగా, ఈ యేడు వర్షాభావంవల్ల ఏర్పడిన ప్రత్యేక క్లిష్ట స్థితిని అధిగమించడానికి అమెరికన్ ఆహారపదార్థాలను దిగుమతి చేసుకొంటే సరిపోతుందని ప్రణాళికాసంఘం భావిస్తున్నది.

పి. ఎల్. 480 ఆహార ధాన్యాల రవాణాఖర్చులక్రింద అమెరికా [illegible] చేస్తున్న డాలరు భారతదేశానికి యిబ్బందికరంగావుంది. కాగా, యీ ఆహారపదార్థాల మూల్యంలో కొంతభాగాన్ని కూడా డాలర్లలో అమెరికా భారతదేశం నుంచి వసూలుచేసే ప్రమాదం లేకపోలేదని కూడా ప్రణాళికాసంఘం హెచ్చరిస్తున్నది. దీనివిషయం అమెరికా ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం చేసినా మనం ఆశ్చర్యపడవలసిన పనిలేదు.

భారతదేశంలో ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకు ప్రథమస్థానం యివ్వాలని, తర్వాత ఎరువుల దిగుమతికి ద్వితీయ స్థానం యివ్వాలని కాగా, ఆహారపదార్థాల దిగుమతికి ఆఖరుస్థానం మాత్రమే యివ్వాలని ప్రణాళికాసంఘం భావిస్తున్నది.

పి. ఎల్. 480 పథకంక్రింద దిగుమతి చేసుకొనే 20 లక్షల టన్నుల ఆహార పదార్థాలను అమ్మే రవాణాఖర్చులను పెట్టి కొంటే లక్ష టన్నుల ఎరువులను, లేక 2 లక్షల టన్నులు ఉత్పత్తిచేసే ఎరువుల ఫ్యాక్టరీని [illegible] ప్రణాళికాసంఘం అందచేస్తున్నది.

మన విదేశీ ద్రవ్యమారకం అసలే అస్తవ్యస్తంగావున్న తరుణంలో ఆహార పదార్థాల దిగుమతుల రవాణా చార్జీలకు నాలుగవ ప్రణాళికలో 84 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టటం [illegible] ప్రణాళికాసంఘం ప్రశ్నిస్తున్నది.

ఈ రవాణాఖర్చులను రద్దుచేసే విషయం అమెరికా ప్రభుత్వం ప్రధాని శాస్త్రి వాషింగ్టన్ వెళ్ళినప్పుడు పరిశీలించవచ్చునని, ఆ తర్వాత అమెరికా ముందుగానే మరొక ఎరువుల [illegible] తెలుస్తున్నది.

రొడీషియాపై కామన్వెల్తు సభ అనుమానాస్పదం

లాగోస్, డిసెంబరు 24

రొడీషియా సమస్యపై సమాలోచనలు జరపటానికి జనవరి 10 వ తేదీన కామన్వెల్తు దేశాల సమావేశం జరగాలనే నైజీరియా ప్రతిపాదనను బ్రిటన్‌తో సహా పెక్కు దేశాలు అంగీకరించినాయి. అయితే [illegible] ఈ సమావేశంలో పాల్గొనేదీ లేనిదీ తెలియటంలేదు.

జనవరి 10వ తేదీన అనుకున్నట్లుగా ఈ సమావేశం జరుగుతుందో లేదో కూడా తెలియటంలేదు.

ఇంజనీరింగ్ కార్మికుల దేశవ్యాప్త ప్రదర్శనలు

తాత్కాలిక భృతికై జనవరి 7 నుండి 10 వరకు జరుగుతాయని శ్రీ డాంగే ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 24

వెన్వెంటనే తాత్కాలిక సహాయాన్ని చెల్లించవలసిందిగా డిమాండు చేస్తూ ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధింపబడిన ఇంజనీరింగ్ కార్మికులు, మెటల్ అండ్ ఇంజనీరింగ్ కార్మిక జాతీయ సమాఖ్యకు అనుబంధింపబడిన కార్మికసంఘాల సభ్యులు జనవరి 7 నుంచి 10 వరకు దేశ వ్యాపితంగా ప్రదర్శనలు జరుపనున్నారని తెల్పుతూ ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి ఇంజనీరింగ్ కార్మికుల జాతీయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే నేడిక్కడ ప్రకటన చేశారు.

తాత్కాలిక సహాయానికి సంబంధించిన అంశంపై సిఫార్సులుచేసేందుకు ఇంజనీరింగ్ వేతనాల సంఘాన్ని నెలకొల్పి సంవత్సరం గడచినప్పటికీ, ఇంతవరకూ ఆ సంఘం ఏవిధ సిఫార్సులను చేయలేదని ఆయన తెల్పారు. ఇంజనీరింగ్ కార్మికులకు తాత్కాలిక సహాయం చెల్లింపు విషయమై పరిశీలించి సిఫార్సులను చేసేందుకు గత సంవత్సరం డిసెంబరు 12 న వేతనాల ఉప సంఘాన్ని నెలకొల్పారని ఆయన చెప్పారు.

వేతనాల ఉపసంఘం సిఫార్సులకై వేచిచూస్తూ అనేక పరిశ్రమల్లో యజమానులు, కార్మికులకు మధ్య వచ్చిన వివాదాలు అపరిష్కృతంగా ఉండిపోయాయని అన్నారు. అయితే వేతనాల ఉపసంఘం మాత్రం తన కర్తవ్యాన్ని పూర్తిచేయలేక పోయింది అని ఆయన అన్నారు.

యజమానులు ప్రదర్శించిన మొండి వైఖరి కారణంగానే వేతనాల ఉపసంఘం సిఫార్సులు చేయలేక పోయినట్లు తెలుస్తున్నదని, ఇదే పరిస్థితి కొనసాగుతున్న పక్షంలో వేతనాల ఉపసంఘాన్ని నెలకొల్పటంలో అర్థమే లేదని అన్నారు.

దేశం స్వయంసమృద్ధిని సాధించేందుకై తీవ్రకృషి సల్పవలసిన ఈ సమయంలో అందుకు అత్యంత ప్రాముఖ్యంగల ఇంజనీరింగ్ పరిశ్రమలో [illegible] కల్పించటం ప్రమాదకర పరిణామాలు దారితీయగలదని ఆయన హెచ్చరించారు.

కార్మిక సంఘాల ద్వారా సంఘటితమైన కార్మిక ప్రయోజనాలను దెబ్బతీయటాన్ని పరిశ్రమల యజమానులు, ప్రభుత్వం తమ విధానంగా పెట్టుకున్నట్లు కన్పడుతున్నదని ఆయన అన్నారు.

సోవియట్ ప్రతినిధి వర్గానికి పౌరసన్మానం

కాలికట్ కార్పొరేషన్‌చే

కాలికట్, డిసెంబరు 24

నేడిక్కడకు వచ్చిన సోవియట్ సాంస్కృతిక ప్రతినిధి వర్గానికి కాలికట్ కార్పొరేషన్ పౌరసన్మానం చేసింది.

రొడీషియాతో వాణిజ్యంపై పాక్ ఆంక్షలు

కరాచీ, డిసెంబరు 25

డిసెంబరు 22 వ తేదీ నుంచి రొడీషియాతో వాణిజ్యంపై పాకిస్తాన్ ఆంక్షలు విధించింది.

విశాలాంధ్ర పాఠకులకు విజ్ఞప్తి

ఇటీవల కొంతకాలంగా భారతదేశములోని వార్తా పత్రికలు చాలినంత న్యూస్‌ప్రింటు సప్లయిరాక, చాల గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.

మనదేశ అవసరాలకు తగిన న్యూస్‌ప్రింటును ఉత్పత్తి చేయుటలోగాని, దిగుమతి చేసుకోవడానికి అవసరమైన విదేశీ మారక ద్రవ్యాన్ని కేటాయించటంలోగాని ప్రభుత్వం ప్రదర్శించిన అలక్ష్యత, తాత్సారము యిందుకు ప్రధాన కారణాలు.

ఈ గడ్డు పరిస్థితిలో “ఇండియన్ అండ్ ఈస్టరన్ న్యూస్ పేపరు సొసైటీ” కార్యవర్గం న్యూస్‌ప్రింట్ వాడకంలోను, పత్రికల ధరలలోను కొన్ని మార్పులు తీసుకురావాలని నిర్ణయించినది. దరను గుణంగా “విశాలాంధ్ర” పత్రిక ధరలను “1966 జనవరి 1 వ తేదీ నుంచి యీ దిగువ విధముగా హెచ్చుచేయవలసి వచ్చింది.

1966 జనవరి 1 నుంచి విశాలాంధ్ర కొత్తరేట్లు :

దినపత్రిక	రూ. 0-10
ఆదివారం	రూ. 0-15

చందా రేట్లు :

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
ఒక నెలకు	రూ. 3-25	రూ. 3-75
రెండు నెలలకు	6-50	7-50
మూడు నెలలకు	9-75	11-25
ఆరు మాసాలకు	19-50	22-50
సంవత్సరానికి	39-00	45-00

విశాలాంధ్ర పాఠకులు, ఏజెంట్లు, పత్రికా ప్రపంచం ఎదుర్కొంటున్న యీ క్లిష్టపరిస్థితిపట్ల సానుభూతి ప్రదర్శించి సహృదయంతో యథాప్రకారం సహకరిస్తారని ఆశిస్తున్నాం.

మేనేజరు
“విశాలాంధ్ర”

మన రాజకీయాలు:

ఆహారమంత్రి అమెరికా యాత్ర ఫలితాలపై గుత్తవర్గాల సంబరం

అమెరికా యాత్రతో ఆహారమంత్రి పూర్తి సంతృప్తి చెందాడు. ఆయన సంతోషానికి అంతులేకుండా ఉంది. "అమెరికా పొలాలనుండి ఆహార పదార్థాలు నరాసరి భారతదేశంలోని గ్రామాలకు, భారతీయుల కడుపులలోకి ప్రవహించాలని." అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చెప్పినమాటలు అందుకు కారణం. యుద్ధ ప్రాతిపదిక పైన, ఇంకా మాట్లాడితే, అంటుయుద్ధ ప్రాతిపదికపైన భారత దేశంలో ఆహార సమస్యా పరిష్కారానికి అమెరికా కృషిచేయగలదని జాన్సన్ తెలియజేశాడట.

ఈ సందర్భంలో శ్రీ సుబ్రహ్మణ్యానికి గాని, ఆయనను అమెరికాకు పంపించిన భారత ప్రభుత్వ నాయకులకుగాని, ఇతర విషయాలేమీ పట్టినట్లేలేవు. ఆహార స్వయం సమృద్ధిని గురించి, ప్రభుత్వరంగ విస్తరణను గురించి, భూసంస్కరణలను గురించీ కాంగ్రెసు లోగడచేసిన తీర్మానాలు ప్రణాళికా సంఘం ప్రకటించుకున్న ఆశయాలు అన్నీ బుట్టదాఖలు చేయటానికి సిద్ధపడుతున్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం కుదుర్చుకున్న ఒప్పందం భారతదేశంలో అందరికంటె ఎక్కువగా గుత్త పెట్టుబడిదారీ వర్గాలకు తృప్తికలిగించింది. మరింతగా తమకు సౌకర్యాలు కలిగించాలని వారు కోరుతున్నారు.

రసాయనిక ఎరువులపై కంట్రోళ్ళను తొలగించటానికి ప్రభుత్వం నిర్ణయించినందుకు సంతోషం వెలిబుచ్చుతూ లాలాభరత్‌రామ్ ఒక ప్రసంగం చేశారు. పాకిస్తాన్ యుద్ధనిధికి 20 లక్షలదానంచేసిన దేశభక్తుడితడు: కంట్రోళ్ళ తొలగింపుతోపాటు ఎరువుల పరిశ్రమలో ప్రయివేటు పెట్టుబడిదారులకు ఇతోధిక స్థానమివ్వాలనిఆయన అభ్యర్థన. ఇప్పటిఅంకకు వాళ్ళ ననుసరించి, నాలుగో ప్రణాళికలో ఎరువుల పరిశ్రమలో మూడోవంతు ప్రైవేట్ విభాగానికి కేటాయించ బడ్డది. ఈభాగాన్ని ఇంకా పెంచాలని గుత్త వర్గాల ఆందోళన.

అమెరికాకు చెందిన నలుగురు నిపుణుల బృందం ప్రస్తుతం భారత దేశంలో పర్యటిస్తున్నది. వీరంతా రసాయనిక ఎరువుల పరిశ్రమకు సలహాదారులు. ప్రభుత్వం ఎరువులపై కంట్రోళ్ళను తొలగించినందుకు వారు హర్షం వెలిబుచ్చుతూ ఇలా అన్నారు

"భారత దేశానికి అవసరమైన ఎరువులను సప్లయిచేయటానికి విదేశీ ప్రయివేటు పెట్టుబడి సిద్ధంగా ఉంది, కావలసిందల్లా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలనుండి మరింత పెద్ద ఎత్తున సహకారం."

'సహకారం' అనగా వారి భాషలో సౌకర్యాలు అని అర్థం.

రసాయనిక ఎరువుల పరిశ్రమపై కంట్రోళ్ళు తొలగించినట్లే, పెట్రోకెమికల్ పరిశ్రమ విషయంలోకూడా సదుపాయాలు కావాలని అమెరికన్ వర్గాలు ఒత్తిడి చేస్తున్నాయి. అంతేకాదు ఉక్కు పరిశ్రమపైకూడా కంట్రోళ్ళు తీసేయాలనేది వారి కోర్కె.

అడుగు జారటం మొదలైతే, అంతే క్షేత్రం

ఒక కీలక పరిశ్రమలో లొంగుబాటు ప్రదర్శించిన తర్వాత. అవి అక్కడనే ఆగుతుందని, ఆగాలని ఏముంది?

ప్రయివేటు పెట్టుబడిని ప్రోత్సహించటమే ఉత్పత్తి పెరుగుదలకు ఏకైక మార్గమని భావించి నట్లయితే అరకొర చర్యలెందుకు. అన్ని పరిశ్రమలలోనూ నిషేధాలు తొలగించవలెనని అనేది గుత్తవర్గాల కోర్కె.

వ్యవసాయంలో జాయింటు స్టాక్ కంపెనీల ప్రవేశం విషయమై ప్రణాళికాసంఘం ఆహారోత్పత్తి శాఖ ఆలోచిస్తున్నందుకు ప్రముఖ గుత్తపెట్టుబడిదారు, రామకృష్ణ బజాజ్‌కు ఆనందంగా ఉంది. ఆ 'ఆలోచనను వెంటనే ఆచరణలో పెట్టాలి. ఈ లేకాను, తిరిగి ఈ భూఖండాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోనన్న హామీకూడా ఇవ్వాలి' అని కోరుతున్నారు.

నరమాంసం రుచి మరిగిన పెద్దపులి ఇక నరమాంసంతప్ప మరొకటి ముట్టనే ముట్టదట. అలాగే రసాయనిక ఎరువులపై కంట్రోళ్ళు రద్దు అనే చర్యతో ఆనంద పరవశులైన గుత్తవర్గాలు అన్ని కీలక పరిశ్రమల్లోనూ అలాంటి సౌకర్యాలనే కోరుతున్నారు.

భారత ప్రభుత్వం ఎంతటి ప్రమాదకరమైన మార్గంలో దిగజారుతున్నదో గ్రహించటానికి ఈ ఉదంతాలు చాలు.

కాని, విశాఖ పరిశ్రమల అభివృద్ధికి, ప్రయివేటు పెట్టుబడి దాతలపై ఆధారపడటం మినహా మార్గమే లేదా? ప్రభుత్వరంగం ఇంతవరకూ సాధించిన అభివృద్ధి ఏమైనట్లు? దేశీయమైన సాంకేతిక విజ్ఞానాన్ని మనం పూర్తిగా ఉపయోగించుకుంటున్నామా? సోషలిస్టు దేశాలు ప్రభుత్వ రంగంలో స్థాపిస్తామని వాగ్దానం చేసిన పరిశ్రమల సంగతి ఏమైనది?

సూరత్‌గఢ్‌లో యాంత్రిక వ్యవసాయ క్షేత్రం స్థాపించి, భారత వ్యవసాయాభివృద్ధికి సోవియట్ యూనియన్ ఒక నూతన మార్గాన్ని, గుత్తవ్యతిరేక సహకారమార్గాన్ని చూపెట్టింది. అలాంటి క్షేత్రాలను మరికొన్నిటిని భారత దేశంలో స్థాపించటానికి తాము సిద్ధంగా ఉన్నట్టు కూడా వారు తెలియజేశారు. ఆంధ్రలో ఒక యాంత్రిక వ్యవసాయక్షేత్రం ఏర్పడుతుందనే వార్తలు కూడా వెలువడ్డాయి. ఆ వాగ్దానాలను ప్రభుత్వం ఎందుకు తిరస్కరించింది?

పెట్రో కెమికల్ పరిశ్రమ స్థాపనకు జెకోస్లోవేకియా కొన్ని ప్రతిపాదనలు చేసింది. ఆ ప్రతిపాదనలు ఏమైనాయి?

రక్షణ పరిశ్రమల విషయంలో దేశం ఈనాడు దాదాపు స్వయం సమృద్ధిని సాధించిందని ఇటీవలనే కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య వెల్లడించారు. కీలకమైన ఈ పరిశ్రమ ప్రభుత్వ రంగంలో ప్రారంభం చేందుకు అనేక సంవత్సరాల క్రితం నాటి రక్షణ మంత్రి కృష్ణమీనన్ యెన్ని అడ్డంకుల నెదుర్కొనవలసి వచ్చిందో మనకు తెలుసు. దేశీయ విదేశీయ పెట్టుబడిదారులందరూ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు. అవరోధాలన్నిటినీ దృఢచిత్తంతో, దీర్ఘదృష్టితో అధిగమించి ఆనాడు శ్రీ మీనన్ అవలంబించిన విధానం, ఈనాడు సత్ఫలితాల నిస్తున్నది, ఇండో-పాక్ యుద్ధంలో ఈ స్వయం సమృద్ధి మనకెంతో తోడ్పడ్డది.

దేశీయ నైపుణ్యానికి నిరాదరణ విదేశీ సరకులకై ఆరాటం

కాగా ఆ గుణపాఠాలను ప్రభుత్వం గ్రహించకపోగా మరచిపోవాలని చూస్తున్నది. కీలకమైన రసాయనిక ఎరువులు, పెట్రో-కెమికల్స్‌లాంటి పరిశ్రమలలోనూ వ్యవసాయంలో పైతం దేశీయ విదేశీయ గుత్తవర్గాలకు ప్రవేశం కల్పించాలని చూస్తుంది. అతి ప్రమాదకరమైన మార్గాన నడుస్తున్నది.

శాస్త్రీయ పరిశోధనా మండలి డైరెక్టరు డా॥ హుస్సేన్ జహీర్ ఇటీవల ఢిల్లీలో మాట్లాడుతూ పరిశ్రమల విషయంలో, ముఖ్యంగా ఇంజనీరింగ్ పరిశ్రమలో అవసరమైన సాంకేతిక విజ్ఞానమూ, మెళకువలు నూటికి 80శాతం వరకూ ఈ పాటికే భారతీయ శాస్త్రజ్ఞులు ఆకళింపు చేసుకున్నారని, కాని దేశీయ పెట్టుబడిదారులు, ప్రభుత్వమూ యీ విజ్ఞానం వినియోగించుకోవటంలేదని వెల్లడించారు.

విదేశీ పెట్టుబడులపైన, విదేశీ సాంకేతిక విజ్ఞానంపైన ప్రభుత్వవర్గాలకుగల మోజు అతి ప్రమాదకరంగా వుంది. ఇది కేవలం మోజు మాత్రమే కాదు. విదేశీ, స్వదేశీ గుత్తవర్గాలు, వారి ప్రభావానికి లొంగిన ప్రభుత్వం, దేశీయ శాస్త్రజ్ఞులను పోషించక పోగా నిరుత్సాహపరుస్తున్నారు.

దేశంలో ప్రస్తుతమున్న ఇంజనీరింగు పరిశ్రమలో 40 నుండి 60 శాతం పని చేయటంలేదు. విడిభాగాలు, ముడిపదార్థాలు దిగుమతి కానందున ఇలా జరుగుతున్నదని ఆ వర్గాలు సమాధాన మిస్తున్నాయి. ఈ లెక్కల ప్రకారం నాలుగో ప్రణాళికా కాలంలో 1500 కోట్ల రూపాయల మేరకు విడిభాగాల దిగుమతి అవసరమని ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా ఇటీవలనే వెల్లడించారు.

ఇంత పెద్ద మొత్తంలో విదేశీ మారకం ఎలాగ లభించదు. ఆహార పదార్థాల కొనుగోలుకే నాలుగో ప్రణాళికలో విదేశీ మారకం వ్యయమైపోతుంది. కనుక విదేశీ విడిభాగాలపై ఆధారపడే ఫలితం [illegible] ఇక నాలుగో ప్రణాళికలో పరిశ్రమాభివృద్ధి పూజ్యం అవుతుంది.

ఇలాగ [illegible] ఆహారమంత్రి ఆహారపదార్థంలో ఉన్న మోహం ఏమిటో శాస్త్రీయ, పారిశ్రామిక శోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ గిల్ ఇలా తెలియజేశారు.

"మన దేశంలో తయారైన వస్తువులుండగానే, సరిగా అవసరములనే విదేశాలనుండి దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం లైసెన్సులిస్తున్నది. అంతేకాదు మనం ఇతర దేశాలకు ఎగుమతి చేసే సరుకులను, తిరిగి ఆ దేశాలనుండి మనం దిగుమతి చేసుకుంటున్నాం. విదేశీ స్వదేశీ గుత్త వర్గాలు కలిసి సాగించే పరిశ్రమల విషయంలో ఈ మోసం జరుగుతున్నది."

ఇదే విషయాన్ని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. యన్. సింగ్‌కూడా వెల్లడించారు.

దేశీయ గుత్తవర్గాలు, ప్రభుత్వంలోని వారి తాబేదారులు కలిసి, స్వతంత్ర దేశంలోని పరిశ్రమలఅభివృద్ధికాకుండా అడ్డుకుంటున్నారు. విదేశీ కంపెనీలతో లాలూచీ పడి వరాలు ఆడుతున్న నవరసనాటకం ఇది.

ఇలాంటి సంఘటనలు అసంఖ్యాకంగా ఒకవైపు వెల్లడౌతున్నా ప్రభుత్వం ఇదేమీ పట్టనట్లు తిరిగి కీలక పరిశ్రమల్లో విదేశీ ప్రయివేటు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నది.

సోషలిస్టు దేశాలు చేస్తామన్న సహాయాన్ని వినియోగించుకోక, దేశంలోని సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోక, స్వార్థదృష్టితో విదేశీ పెట్టుబడులు విదేశీ సాంకేతికమార్గదర్శకం తప్ప గత్యంతరం లేదనే దాసిభావ సిద్ధాంతాన్ని ప్రభుత్వమే ప్రోత్సహిస్తున్నది.

స్వయం సంపూర్ణత కాదు, పరాధీనత

స్వయం సంపూర్ణతను బదులు పరాధీనతను సృష్టించే దృక్పథం కింద, విదేశీ దృక్పథాన్ని ఆర్థిక స్వాతంత్ర్య సాధనను బదులు, ఆర్థిక దాస్యాన్ని పెంపొందించే విధానాలను చేపట్టి అవలంబిస్తూ, శ్రీ సుబ్రహ్మణ్యం, 'అమెరికా యిస్తోన్న సహాయానికి ఎట్టిషరతులు' లేవనటం విడ్డూరం - హాస్యాస్పదం - మోసం.

మన మూల ఆర్థిక విధానాలను, తిలోదకాలివ్వటం కంటె అవమానకరమైన షరతులింకేమి కావాలి. వాటికి మనంతట మనమే అంగీకరిస్తే, ఇక అమెరికా అధికారులకు కావలసినదేమిటి?

అమెరికన్ పెట్టుబడి దారుల షరతులకు భారత ప్రభుత్వం అంగీకరించింది కనుక, ఇప్పుడు ప్రభుత్వాంపు కూడా సుముఖ భావం ప్రదర్శిస్తున్నది. మొన్నటివరకూ, నోటు పన్నుల విధానం పాపు ఇప్పుడు ఋణ సహాయం మంజూరు చేసే విషయం ఆలోచిస్తున్నారట. ఆస్ట్రేలియా, అర్జెంటీనా, కెనడాలను కూడా వెళ్ళి ఆహార ధాన్యం దిగుమతికి అర్థించవలసిందిగా, అమెరికా అధ్యక్షుడు జాన్సన్ శ్రీ సుబ్రహ్మణ్యానికి సలహాఇచ్చారు

కాని ఇప్పటికగానే వెంటనుగాదు, కాదోయ్.

శ్రీ సుబ్రహ్మణ్యం ఎన్ని వాగ్దానాలు చేసినా, అమెరికాకు పూర్తివిశ్వాసం కలగలేదు కనుకనే దీర్ఘకాల ఆర్థిక సహాయం సమస్య ప్రధాని శాస్త్రి అమెరికా వెళ్ళిన తర్వాతగాని నిర్ణయంకాదని అమెరికన్ వర్గాలు తెలియజేశాయి.

అమెరికా ఎంతో ఉదారంగా సాయం చేస్తున్నదనే ప్రచారం పెద్దమోసం.

అమెరికా ఇస్తానన్న ధాన్యం మనకు చేరాలి, పియల్ 480 ఒప్పందంలోని షరతు ననుసరించి ఈ సరుకు అంతా అమెరికా నౌకలలోనే రవాణా కావాలి. ఆ కేవు అంతా డాలర్లలో చెల్లించాలి.

ఒక మిలియన్ టన్నుల ధాన్యం రవాణాకు 6 కోట్ల రూపాయల విదేశీ మారకం ఖర్చవుతుంది. ఈ లెక్క ప్రకారం 1966 లో మొత్తం 84 కోట్లు కలవు ఖర్చు అవుతుంది.

ఇపుడు శ్రీ సుబ్రహ్మణ్యం మరొక అన్వేషణను చెప్తున్నారు. అమెరికా ఇచ్చే ధాన్యంలోనే రవాణాఖర్చులుకూడా ఇవ్వాలంటున్నారు. అలాజరిగితే, రవాణా అప్పులు అమెరికాయే భరిస్తుంది. అయితే ఆవిషయం అమెరికా ఇప్పుడే తేల్చటంలేదు.

ధాన్యంరవాణాను చర్చించటానికి ఫిబ్రవరిలో మరొకసారి శ్రీ సుబ్రహ్మణ్యం అమెరికా రావలసి వుంటుందని వారంటున్నారు.

ఈ లోగా తాష్కెంటు సమావేశం పర్యవసానం తెలుస్తుంది. బహుశా శ్రీ శాస్త్రి అమెరికా పర్యటన కూడా జరుగుతుంది. అపుడు ఏర్పడిన రాజకీయ వాతావరణంలో ఈ రవాణా విషయాలను అమెరికా చర్చిస్తుందన్నమాట.

ఇవన్నీ రాజకీయ షరతులుకాక ఏమిటి? ఈ అంశాలను దాచిపెట్టాలని శ్రీ సుబ్రహ్మణ్యం వృధా ప్రయత్నం చేస్తున్నారు. కాని భారత ప్రజ అంత అమాయకంగా లేదు.

తాష్కెంట్ చర్చలపై ప్రపంచ శాంతిప్రియుల దృష్టి

ఈ లోగా తాష్కెంట్ చర్చలకు వాతావరణం క్రమక్రమంగా అనుకూలంగా మారుతున్నది. భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రాథమిక చర్చలకై మాస్కో వెళ్ళారు. జనవరి 3 న ప్రధాని శాస్త్రి బయలుదేర నున్నారు.

తాష్కెంట్ సమావేశం జయప్రదం కావలెననే ఆశాభావాన్ని ప్రధాని శాస్త్రి వ్యక్తం చేస్తున్నారు. సర్దార్ స్వరణ్‌సింగ్ అదే ఆశాభావం వెలిబుచ్చుతున్నారు.

పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ కూడా అలాటి ఆశాభావాన్నే వ్యక్తం చేస్తున్నాడు.

కాగా మరొకవైపున పాకిస్తాన్, సైనిక సన్నాహాలను కూడాచేస్తున్నది.

పాకిస్తాన్‌కు చెందిన కొన్ని సైనిక విభాగాలకు చైనా శిక్షణిస్తున్నదని. లండన్ నుండి వెలువడే అబ్జర్వర్ పత్రిక ప్రచురించింది. పాకిస్తాన్‌కు చైనా విమానాలనిస్తున్నట్లు, ఇండొనేషియా, సబ్‌మెరీన్లను, నౌకలను పంపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరొక వైపున నాటో సైనికకూటమికి చెందిన టర్కీ-ఇరాన్లు సైనిక విడిభాగాలను పంపుతూనే ఉన్నాయి. ఇటీవలనే పశ్చిమ జర్మనీ వెళ్ళివచ్చిన పాక్ అధ్యక్షుని యాత్ర ఫలితంగా, విమానాలను, మిస్సైల్లను ఇవ్వటానికి పశ్చిమ జర్మనీ అంగీకరించింది.

బ్రిటన్ నేటికీ బాహాటంగా పాకిస్తాన్‌ను బలపరుస్తున్నది. బలపరచటమేకాదు. పాకిస్తాన్ తిరిగి యుద్ధానికి సిద్ధం అవుతుందని, అలా కావటం సహజమూ, న్యాయమూ అనట్లు బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు ప్రచారం చేస్తున్నారు. రెండురోజులపాటు బ్రిటిష్ పార్లమెంటులో భారత పాక్ సమస్యలపై జరిగిన చర్చలో ప్రసంగిస్తూ, లేబర్‌పార్టీకి చెందిన సిల్వర్‌మన్ ఇలా అన్నాడు.

"కాశ్మీర్‌లో జనవాక్యసేకరణను భారత దేశం అంగీకరించాలి. బలవంతంగా ప్రజలను ఎల్లకాలం అణచివేయటం సాధ్యంకాదు."

కన్సర్వేటివ్ సభ్యుడు టర్నీ ఇలా అన్నాడు: "భారతం పాకిస్తాన్ల మధ్య పరిష్కారం కుదరకపోతే మరొకసారి పోరాటం ప్రజ్వరిల్లవచ్చు. ఆ పోరాటంతప్ప మరోమార్గం లేదని పాకిస్తాన్లో చాలామంది అనుకుంటున్నారు."

పాకిస్తాన్‌కు ఆయుధాలను పంపకుండా ఉండటం ఎక్కువ కాలం సాధ్యంకాదని బ్రిటిష్ ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది.

ఇవన్నీ తాష్కెంట్ చర్చలకు అనుకూలమైనవి కావు.

తాష్కెంట్ చర్చలు విఫలమైతే, తిరిగి మేమంతా మిమ్ములను బలపరచటానికి సిద్ధంగా ఉన్నామని పాకిస్తాన్‌కు పాశ్చాత్య రాజ్యాలు చాటుమాటుగా తెలియజేస్తున్నాయనేందుకు నిదర్శనం. భారత ఉపఖండంలో తిరిగి పోరాటం ప్రజ్వరిల్లాలనే దుర్బుద్ధితో సామ్రాజ్యవాద దేశాలొకవైపున చైనామరొక వైపున వ్యవహరిస్తున్నాయనేందుకుదాహరణాలు.

కాగా, తాష్కెంట్ చర్చలలో, శాంతి శక్తులు విజయం సాధిస్తే, యుద్ధోన్మాదం వెనకడుగు వేయాలని భారత ప్రజ అంతా వాంఛిస్తున్నది. అలా జరిగితే భారత ఉపఖండంలోని, రాజకీయ వాతావరణంలో ఒక గుణాత్మకమైనమార్పు రాగలదు.

—బలరామమూర్తి

---

13 భాషలలో 200 పాటలను పాడగల రష్యాబాలిక

మాస్కోలోని రిరో జాజ్ వాద్య బృందం, ఇటీవల 13 భాషలలో 200 పాటలను పాడగల బాలికచే ప్రదర్శన ఇప్పించారు. ఆ పిల్ల పేరు ఇర్మా సాఖాద్జె. ఆమె వయస్సు 9 సంవత్సరాలు మాత్రమే. కంఠం ఎంతో మధురంగా వుంటుంది. ఆమెకు మంచి సంగీతజ్ఞానం వుంది, కొత్త పాటను నేర్చుకోడానికామెకు కొద్ది నిముషాలు కూడా ఎక్కువ పట్టదు. ఇర్మా తన మూడవ ఏటనుండీ పాటలు పాడ నారంభించింది.

ప్రస్తుతం ఇర్మా, తన జన్మస్థలమైన త్బిలిసిలోని పిల్లల సంగీత పాఠశాలలో 3 వ ఫారం చదువుకొంటుంది. జార్జియా రాష్ట్ర విద్యామంత్రిత్వశాఖ అనుమతి తోనే ఆమె మాస్కోలోని రిరో వాద్య బృంద కార్యక్రమంలో పాల్గొంటుంది. ఆమెనిక ఇప్పటికే 6, 7 ఫారాలవారికి చెప్పే పియానో పాఠాలను వాయించ గలదు. అంతేగాక పియానోమీద కొన్ని పాటలకు స్వరాలనుకూడా కట్టగలదు. ఆమెచే స్వరం కట్టబడిన పాటలలో "దేవతా కథ", "శరదృతువు", "వసంత నృత్యం" అనేవి కొన్ని.

సంగీత నాటక అకాడమి అవార్డులు

ఇందిరాగాంధీచే బహూకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 24

1965 సంవత్సరానికి సంగీత నాటక అకాడమీ అవార్డులు పొందిన కళాకారులకు ఆ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ జరిగిన సభలో బహూకరించారు.

ఈ సందర్భంలో ఆమె ప్రసంగిస్తూ దేశంలో జానపద కళారూపాల సంరక్షణకు, వాటి అభివృద్ధికి అకాడమీ కృషిచేస్తుందన్నారు.

ఈ సందర్భంలో అకాడమిలో అయిదుగురు కొత్తవారిని సభ్యులుగా చేర్చుకొన్నారు.

భారతదేశం కరువుపరిస్థితిని ఎదుర్కొంటున్న దృష్ట్యా లక్ష గుల్డర్ల సాయం చేయటానికి డచ్ ప్రభుత్వం నిర్ణయించింది.

'చిత్తశుద్ధి లేని రచయిత రాణించడు'

అఖిలభారత రచయితల మహాసభలో ప్రసిద్ధ మరాఠీ కవి శ్రీ రేగే ప్రసంగం

అవన్‌నగర్, డిసెంబరు 24

సాహిత్యంలో ఒక రచయిత విశిష్ట కృషి సమాజంలో అతని స్థానాన్ని నిర్ణయిస్తుంది. కాబట్టి రచయిత సమాజంలో తన స్థానమేమిటనే విషయాన్ని గురించి మదన పడకుండా సాహిత్యసృష్టికి మాత్రమే పరిమితమై వుండాలనీ తమ రచనలను చదువరినే గిటుకాయిగా పెట్టుకోవాలనీ ప్రసిద్ధ మరాఠీ కవి, బొంబాయి ఎల్ఫిన్‌స్టోన్ కళాశాల ప్రిన్సిపాల్ అయిన ప్రొఫెసర్ పి. ఎస్. రేగే నేడిక్కడ అన్నారు.

ప్రముఖ హిందీ రచయిత శ్రీ వాత్స్యాయన్ అధ్యక్షతన ఇక్కడ జరుగుతున్న అఖిలభారత రచయితల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ రేగే ఇంకా ఇలా అన్నారు:

"సమాజం ఎన్నో ఆటుపోటులకు గురి అవుతున్నప్పటికీ, స్వతంత్రతకి చెందిన రచయితలూ, కళాకారులూ సమాజంలో సముచిత స్థానం సంపాదించుకొన్నారు.

ఈనాడు రచయితల మనస్సులో అన్నిటికన్న ఎక్కువగా మెదలుతూ వున్న ప్రశ్న సమాజంలో తమ స్థానమేమిటనే సమస్య. రచయితలు ఏమి చేయాలో ఏమి చేయగూడదో. ఒక తరం కాలంపాటు ఏదో ఒక రూపంలో చెప్పడం జరుగుతుంది. అయితే రచయిత తానేమి రాస్తున్నాడో దానికే పరిమితమై వుండాలనీ, తన స్థానాన్ని గురించి పట్టించుకోకుండా తనరాసేదేదో చిత్తశుద్ధితో రాయాలనీ నా భావన.

సమాజంలో రచయిత కుండవలసిన సముచిత స్థానాన్ని గురించి తాను నిర్ణయించు కొన్నదాన్నిబట్టి సమాజంలోని వివిధవర్గాలు రచయితపై అనేక ఒత్తిళ్ళు తెస్తుంటాయి కాని రచయిత ఈ ఒత్తిళ్ళను దూరంగా వుంచి, రచయితగా తన కర్తవ్యాన్ని నిజాయితీతో నిర్వర్తించాలి. లేకుంటేఅతను రచయితగా క్షణకాలం కూడా మనలేడు"

రచయితగా రాణించాలంటే శిల్పం ప్రధానమనే అభిప్రాయం నేను బలపరుస్తున్న విషయాన్ని పేర్కొంటూ, ఇలా అన్నారు. "ఏ వృత్తిలో నైనా శిల్పానికి అత్యున్నతమైన స్థానమున్నమాట నిజమే. రచయిత విషయంలోనూ అంతే. అయితే సృజనాత్మక కళాకారుని శిల్పానికి, ఇతరుల శిల్పానికి భేదముంది.

రచయిత తన రచనా పద్ధతిని గురించి ఆలోచించక తప్పదు. ఎన్నో ప్రయోగాలు చేస్తాడు కొత్తకళారూపాలను సృష్టిస్తు. అయితే ఇవన్నీచేస్తూనే అతనిప్రధాన ధ్యేయం భావాభివ్యక్తి కావాలి. దాన్ని ఒక నూతన శైలిలో, కళాత్మకంగా విషయపై ఐక్యంతో వ్యక్తంచేయడంకాదనీ గుర్తించాలి. దురదృష్టవశాత్తు కొందరు పాఠకులు, విమర్శకులు ఇవే ఆ రచయిత ప్రతిభకు నిదర్శనాలని భ్రమించడం కద్దు"

అంతకుముందు సమావేశ ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ కె. కె. నారాయణ్ దేశం నలుమూలల నుండి వచ్చిన రచయితలకు, కళాకారులకు, మేధావులకు స్వాగతం చెప్పారు.

నేడిక్కడ ప్రారంభం కానున్న ఐదవ అఖిలభారత రచయితల మహాసభలో విదేశాల నుండి 10 సాహిత్య ప్రతినిధి వర్గాలు పాల్గొంటున్నాయి. ఆ ప్రతినిధి వర్గాల్లో సోవియట్ యూనియన్ నుండికూడా ఐదుగురితో కూడిన ప్రతినిధివర్గం సభలో పాల్గొంటుంది.

బొంబాయి దగ్గర రు. 14 లక్షల వెండి పోలీసుల వశం

బొంబాయి, డిసెంబరు 24

బొంబాయి శివారు ప్రాంతమైన చెంబూరు సమీపంలోని మహుల్‌వద్ద సముద్రగర్భంలో దాచిన 14 లక్షల రూపాయల విలువచేసే వెండి కడ్డీలను, వెండి నాణెములను పోలీసులు గతరాత్రి పట్టుకున్నారు.

ఈ సందర్భంలోనలుగురు నావికులను అరెస్టు చేశారు. వీరట్లో సముద్రంలో ఏదో సరుకును హడావిడిగా ఒక నావపైకి ఎక్కిస్తున్నారన్న వార్త అందగానే, పోలీసులు అక్కడకువెళ్ళి, ఈ దొంగ సొత్తును స్వాధీనం చేసుకొన్నారు.

'శాబర్'ను కూల్చిన 'నాట్' మాతృసంస్థ

బెంగుళూరు, డిసెంబరు 25

ఇటీవల భారత-పాక్ సంఘర్షణలో అమెరికన్ శాబర్ జెట్‌లను హతమార్చిన 'నాట్' విమానాన్ని నిర్మించిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్" సంస్థకు పాతికేళ్ళు నిండాయి. ఇది 1941 డిసెంబరు 23 న స్థాపించబడినది.

భారతదేశం నమూనాలను అనుసరించి గొప్పగా చెప్పుకొంటున్న 'నాట్' విమానంకాకుండా ఈ కర్మాగారంలో హెచ్.ఎఫ్. 24, హెచ్.జె.టి.-16, కృషక్, పుష్పక్ అనిపేరుగల విమానాలు కూడా

జాతీయ విమాన కర్మాగార రజతోత్సవం

రక్షణావసరాలకు, పౌర అవసరాలకు నిర్మించబడుతున్నాయి.

ఈ సంస్థ ఏర్పడిన 8 నెలలకే నిర్మించబడిన తొలి విమానం పేరు "హార్లో పి. సి. 5" ఇది శిక్షణ కోసం ఉపయోగించే విమానం. '[illegible]' అనే పేరున్న విమానానికి "[illegible]" అని అర్థం.

ఈ సంస్థ దినదినాభివృద్ధి పొందుతూ, దేశ రక్షణలో కీలకపాత్ర వహిస్తున్నది. త్వరలో ఈ సంస్థ హెలికాప్టర్ విమానాలను కూడా నిర్మించబోతున్నది. పిస్టన్ ఇంజన్లు, ఓర్ఫియస్ ఇంజన్లు, జెట్ పార్ట్స్‌ను కూడా తయారు చేయబోతున్నారు.

ఈ సంస్థకు చెందిన పరిశోధనాలయాలు ఉన్నత ప్రమాణాలను సాధిస్తున్నాయి.

ఈ సంస్థ శాఖలు ఇప్పుడు నాసిక్, కోరాపుట్, హైదరాబాదులలో ఏర్పడ్డాయి.

గ్రామీణ రుణభారం-2

1962 జూన్ 30 నాటికి వున్న రొక్కపు అప్పులలో ఒక్కొక్క పరపతి ఏజన్సీకి వున్న అప్పు వివరాలను ఈ క్రింది పట్టీలో చూడవచ్చును.

1962 జూన్ 30 నాటికివున్న రొక్కపు అప్పులమొత్తం

ఆయా ఏజన్సీలవారీగా తీసుకున్న అప్పులశాతం

పరపతి ఏజన్సీ	ఆయా ఏజన్సీలద్వారా గ్రామీణ కుటుంబాలు తీసుకున్న అప్పు మొత్తం రూ కోట్లలో	మొత్తం అప్పులో ఒక్కొక్క ఏజన్సీద్వారా తీసుకున్న అప్పుశాతం
1. ప్రభుత్వము	146 85	5.3
2. సహకారసంఘాలు	254 81	9.1
3. వాణిజ్యబ్యాంకులు	11.78	0 4
4. భూస్వాములు	25.68	0.9
5. వ్యవసాయదారులైన వడ్డీవ్యాపారులు	1281.03	45.9
6. వడ్డీవ్యాపారమే వృత్తిగాగలవారు	415.90	14.9
7. వ్యాపారస్థులు-కమీషన్ ఏజంట్లు	213.98	7.7
8. బంధువులు	190.02	6.8
9. ఇతరులు	248.87	8.9
మొత్తము	2788.03	100.0

మొత్తం అప్పులో వ్యవసాయదారులైన వడ్డీ వ్యాపారులకువున్న అప్పు నూటికి 46 వంతులువున్నది. వడ్డీ వ్యాపారమేవృత్తిగా గల వారికి మొత్తం అప్పులో నూటికి 15 వంతులు, కమీషన్ ఏజంట్లకు నూటికి 8 వంతులు అప్పువున్నది. మొత్తం అప్పుగా నూటికి 70 వంతులు ఈ మూడు ఏజన్సీలకు వున్నది. గ్రామాలలోవుండే భూస్వాములే, కొన్ని ప్రదేశాలలో కమీషన్ ఏజంటుగా కూడ వున్నారు. రెండు ప్రణాళికల కాలం తరువాతకూడా నేటికి పరపతికి గ్రామీణ కుటుంబాలు ప్రధానంగా భూస్వాములమీదనే ఆధారపడవలసి వస్తోంది.

1962 నాటికివున్న మొత్తం గ్రామీణ అప్పులో ప్రభుత్వ అప్పు నూటికి 5 వంతులు సహకార సంఘాల అప్పు నూటికి 9 వంతులు మాత్రమే. వాణిజ్య బ్యాంకులకువున్న అప్పు నూటికి 0.4 మాత్రమే. అంటే దాదాపు బ్యాంకులిచ్చిన అప్పులు లేవనే చెప్పవచ్చును.

శ్రీ వై. వి. కృష్ణారావు

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధానకార్యదర్శి

1951 సర్వే సంవత్సరం నాటికి వున్న గ్రామీణ అప్పులలో వివిధ ఏజన్సీలకువున్న అప్పుల శాతాన్ని క్రింది పట్టీలో చూడవచ్చును.

1951 సంవత్సరం నాటికి వున్న మొత్తం గ్రామీణ ఋణభారంలో వివిధ ఏజన్సీలద్వారా తీసికున్న అప్పుల శాతం.

ఏజన్సీ	1951 లో తెచ్చిన అప్పులలో వివిధ ఏజన్సీలు యిచ్చిన అప్పుశాతం
1. ప్రభుత్వము	3.1
2. సహకారసంఘాలు	2.9
3. వాణిజ్య బ్యాంకులు	1.1
4. భూస్వాములు	2.0
5. వ్యవసాయ దారులైన వడ్డీ వ్యాపారాలు	24.8
6. వడ్డీవ్యాపారమే వృత్తిగా గలవారు	43.8
7. వ్యాపారస్థులు-కమీషన్ ఏజంట్లు	6.1
8. బంధువులు	14.4
9. ఇతరులు	1.8
మొత్తము	100.00

1951 సర్వేనాటికి వున్న అప్పులలో నూటికి 3 వంతులు ప్రభుత్వపు అప్పులు, మరో 3 వంతులు సహకార సంఘాల అప్పులు, కాగా వ్యవసాయదారులైన వడ్డీ వ్యాపారులకు వున్న అప్పు నూటికి 25 వంతులు, వడ్డీ వ్యాపారమే వృత్తిగా గల వారికి వున్న అప్పునూటికి 44 వంతులు వున్నది.

ఈ వివరాలను 1962 లోని వివరాలతో పోల్చితే, మనకు కొన్ని విషయాలు స్పష్టమవుతున్నాయి. 1951 లో వడ్డీ వ్యాపారమే వృత్తి గాగల వారినుండి తెచ్చిన అప్పులు నూటికి 44 వంతులుండగా 1962 నాటికి ఈ ఏజన్సీకి వున్న అప్పులునూటికి 15 వంతులు మాత్రమే వున్నాయి అంటే వడ్డీ వ్యాపారమే వృత్తిగా గలవారు గ్రామీణ పరపతిని యివ్వటం తగ్గించి. అయితే వ్యవసాయ దారులైన వడ్డీ వ్యాపారస్థుల పాత్ర 1951 లో కంటె 1962 లో బాగా పెరిగింది. 1951 లో వీరి ద్వారా వున్న అప్పు నూటికి 25 వంతులు. కాని అది 1961 లో నూటికి 45 వంతులకు పెరిగింది. వాణిజ్య బ్యాంకులు 1951 లో నూటికి 1 వంతు అప్పు యిచ్చాయి, కాగా 1961 నాటికి ఇది సగానికి సగం తగ్గింది.

పరపతి సంఘాలు యిచ్చిన అప్పులు 1951 లో నూటికి 3 వంతులు కాగా 1962 లో నూటికి 9 వంతులకు పెరిగింది. ప్రభుత్వ అప్పులు 1959లో నూటికి 3 వంతులు కాగా 1962 లో 5 వంతులకు పెరిగింది 1951 సర్వేలో గ్రామీణ కుటుంబాలను వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాలనుండి తప్పించాలని. ప్రభుత్వము, ముఖ్యంగా సహకార సంఘాల ద్వారా ఎక్కువగా అప్పులు యివ్వాలని స్పష్టంగా పేర్కొనటం జరిగింది. మొదటి ప్రణాళికలోనూ, రెండవ ప్రణాళికలోనూ సహకార సంఘాలు ఎక్కువగా రైతాంగానికి యితర వృత్తులవారికి అప్పులివ్వాలని నిర్దేశించటం జరిగింది. కాని, 1962 సర్వే ఫలితాలను చూచినప్పుడు అట్టి లక్ష్యం ఏ మాత్రం నెరవేరలేదనే చెప్పవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో 1962 జూన్ 30 నాటికివున్న అప్పులో వివిధ ఏజన్సీల ద్వారా వున్న అప్పు మొత్తం:

పరపతి ఏజన్సీ	గ్రామీణ కుటుంబాలు ఆయా ఏజన్సీలకు వున్నఅప్పు కోట్లరూపాయలు	మొత్తం అప్పులో ఆయాఏజన్సీలకున్న అప్పు వంతుశాతంలో
ప్రభుత్వము	5 37	1.6
సహకార సంఘాలు	24 10	7.3
వాణిజ్య బ్యాంకులు	1,02	0.6
భూస్వాములు	0.83	0.3
వ్యవసాయదారులైన వడ్డీ వ్యాపారులు	210.40	64.0
వడ్డీ వ్యాపారమే వృత్తిగా గలవారు	32.57	9.9
వ్యాపారులు; కమిషన్ ఏజంట్లు	35,22	10.7
బంధువులు	6.43	2.0
ఇతరులు	12,00	3.6
రాష్ట్ర మొత్తం	328 84	100.0

దేశమొత్తంమీద ప్రభుత్వ అప్పు నూటికి 5 వంతులు సహకార సంఘాలఅప్పులు నూటికి 9 వంతులు వుండగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ అప్పు నూటికి 1. 6 వంతులు. సహకార సంఘాల అప్పు నూటికి 7 వంతులు మాత్రమే వుంది. వ్యవసాయ దారులైన వడ్డీ వ్యాపారస్థులకు వున్న అప్పు దేశం మొత్తం మీద నూటికి 46 వంతులు కాగా ఆంధ్రప్రదేశ్‌లో అట్టి అప్పు నూటికి 64 వంతుల వరకు వుంది.

ప్రభుత్వ అప్పులు అస్సాం రాష్ట్రంలోని మొత్తం అప్పులలో నూటికి 16 వంతులు మహారాష్ట్రలో నూటికి 10 వంతులు, ఒరిస్సా రాష్ట్రంలో నూటికి12వంతులు ప.బెంగాల్‌లో నూటికి 10 వంతులు వున్నది.

అలాగే సహకార సంఘాల అప్పుమొత్తం అప్పులో గుజరాత్ రాష్ట్రములో నూటికి 20 వంతులు, మహారాష్ట్రలో నూటికి 28వంతులు, ఒరిస్సాలో నూటికి 14 వంతులు. మధ్యప్రదేశ్ మైసూరు రాష్ట్రాలలో నూటికి 11 వంతులున్నది.

1962 జూన్ 30 నాటికి సహకారసంఘాల వున్న మొత్తం అప్పులో వివిధ ఆస్తి గ్రూపులకు వున్న అప్పు వివరాలను ఈ క్రిందనుగల పట్టీలో చూడవచ్చును.

1962 సంవత్సరములో గ్రామీణ ప్రాంతాలలోని వివిధ ఆస్తి గ్రూపులు సహకార సంఘాలనుంచి తీసుకున్న అప్పు

ఆస్తి గ్రూపు	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1. 500 రూపాయల లోపు కుటుంబాలు	17,9	1,98	1.2	8.9
2. రు 500 నుండి 1000 లోపు కుటుంబాలు	12.2	4,01	2.3	6.2
3. రు. 1000 నుండి 2,500 వరకూ	22,8	14.11	8.2	8.3
4. రు. 2,500 నుండి 5,000 వరకూ	19.0	25,12	14.6	12,0
5. రు. 5,500 నుండి 1,010 వరకూ	14 8	31 95	20 4	13.6
6. రు. 10,000 నుండి 20,000 వరకూ	8,3	35,49	20.7	15.3
7. రు. 20,000 కు పైబడి	5.0	55.87	32.6	30.5
అన్ని గ్రూపులు	100.0	171.43	100.0	13.3

పై పట్టీని పరిశీలిస్తే పై సహకార సంఘాల అప్పులు ఎక్కువగా పై తరగతి కుటుంబాల వారికే దొరికాయనే విషయం తేటతెల్లమవుతోంది. క్రింది తరగతికి చెందిన ఆస్తిగ్రూపుకు సహకార సంఘాలు ఇచ్చిన అప్పుమొత్తంలో నూటికి 1 వంతు దొరికితే, పైతరగతి ఆస్తి గ్రూపుకు నూటికి 33 వంతులు దొరికింది. 2,500 రూపాయలు లోపు ఆస్తిగల కుటుంబాలు మొత్తం కుటుంబాలలో నూటికి 53 వంతులు కాగా-ఈ కుటుంబాలకు సహకార సంఘాలిచ్చిన మొత్తం అప్పులో నూటికి 11.8 వంతులు దొరికింది. 10,000 రూపాయిలు ఆస్తికి పైనున్న కుటుంబాల సంఖ్య నూటికి 13 కాగా, సహకార సంఘాల అప్పులలో వారికి నూటికి 53 వంతులు దొరికింది. ఈ కుటుంబాలు తెచ్చిన మొత్తం అప్పులో సహకారసంఘాల నుండి తెచ్చిన అప్పులు నూటికి 36 వంతులుండి. 20,000 రూపాయలకు పైబడిన ఆస్తిగల కుటుంబాలు నూటికి 5 వంతులు. కాగా, వారికి సహకారసంఘాల అప్పులలో నూటికి 33 వంతులు దొరికాయి. ఈ కుటుంబాలకున్న మొత్తం అప్పులలో సహకార సంఘాల నుండి నూటికి 21 వంతులు అప్పు దొరికింది. అంటే సహకార సంఘాల అప్పులున్యాయంగా దొరకవలసిన పేద కుటుంబాలకు గాక బాగా ఆస్తిపరులైన వారికే దొరుకుతోంది. ఆస్తి విలువపై సహకార సంఘాలు అప్పులిస్తున్నాయి. సహజంగానే ఎక్కువ ఆస్తిగల వారికి ఎక్కువ అప్పుదొరుకుతుంది. దానికి తోడు సహకార సంఘాలు ఎక్కువగా భూస్వాముల చేతులలోనే వున్నందువల్ల పేద కుటుంబాలకు సహకార సంఘాలలో ప్రవేశమే దొరకదు. ఉద్యోగస్తులు, చాలాభాగం పై తరగతికి చెందిన వారే పై తరగతి కుటుంబాలకు రాజకీయ, ఆర్థిక ప్రాబల్యం ఎక్కువ. ప్రభుత్వ యంత్రాంగంపై పలుకుబడి ఎక్కువ. అందువల్ల [illegible] గురించి మాటలు. ఇప్పుడున్న సహకార సంఘాలలో భూస్వాముల ప్రాబల్యం తొలగకుంటే ఏమాత్రం తగలేదు. 1951 సర్వే రిపోర్టులో సహకార సంఘాలు సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయంగా వుపయోగ పడవలసివుండగా ఎక్కువగా ఆస్తిపరులకే వుపయోగ పడుతున్నాయన్నీ, ఇక ముందైనా ఈ విషయాన్ని గమనంలోకి తీసుకొని సహకార సంఘాల అప్పులు ఎక్కువగా పేద వర్గాలకు యిచ్చేటట్లు జాగ్రత్తగా చూడాలని చెప్పబడింది. కాని, 1962 ఫలితాలను చూస్తే ఈ హెచ్చరిక ఏమీ పనిచేయలేదని స్పష్టమవుతోంది. ఆ యేటి కాయేడు సహకారసంఘాలు ఇచ్చే అప్పుమొత్తం పెరుగుతున్నదని చూపించే ప్రభుత్వాధికారులుపై విషయాన్ని గురించిఏమీ ప్రస్తావించక పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అప్పులు ఏఏ ఆస్తి గ్రూపుకు ఎంత చెందినది తెలిపే లెక్కలను సర్వేలో యివ్వలేదు. ప్రభుత్వ అప్పులు కూడ సహకార సంఘాల అప్పులలాగానే పై వర్గాలవారికే పోతున్నాయనేది నిర్వివాదాంశము.

అన్ని గ్రామాలకు సమష్టి రేడియోలు

చతుర్థ ప్రణాళికలో

న్యూఢిల్లీ, డిసెంబరు 24

చతుర్థ ప్రణాళికా కాలంలో దేశంలోని అన్ని గ్రామాలకు సమిష్టి రేడియో కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలని ప్రతిపాదించబడిందని నేడిక్కడ తెలియవచ్చింది.

పై పథకం కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ పరిశీలనలోవుంది ఆ పథకాన్ని ఆచరణలో పెట్టటంకోసం ఐదులక్షల రేడియో సెట్లు ప్రభుత్వం కొనవలసి వుంటుంది. వర్తమానంలో దేశం మొత్తంమీద రెండు లక్షల రేడియో సెట్లు గ్రామాలకు సమిష్టి యివ్వబడినాయి.

సరిహద్దు గ్రామాల్లో సమిష్టి రేడియో సెట్లను నెలకొల్పుటకు ప్రాధాన్యం యివ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రమంత్రి వర్గం కోరింది. రేడియో సెట్లను సరిహద్దు గ్రామాలకు వెంటనే సప్లయి చెయ్యడానికి కేంద్ర ప్రభుత్వం సప్లయికై డైరెక్టరేట్ జనరల్‌కు ఉత్తర్వులు పంపింది. వచ్చే మార్చిలో డైరెక్టరేట్ కొనబోతున్న రేడియో సెట్లను సరిహద్దు గ్రామాలకు సప్లయి చేస్తానని హామీ యిచ్చింది.

పారిశ్రామికీకరణను వేగిరపరచే యంత్ర పరికరాల పరిశ్రమ

ఈ నాటి పరిస్థితులలో దేశ రక్షణలను బలపరచుకోవలసిన అవసరాల దృష్ట్యా, దేశంలో పరిశ్రమలు అతివేగంగా వృద్ధి పొందుతూండటం దృష్ట్యా యంత్రపరికరాలు ఎన్నో తరహాలవి కావలసి వుంటాయి (రేపు 27 వ తేదీన హెచ్. ఎమ్. టి. 5 వ కర్మాగారాన్ని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. ఆ సందర్భంగా ఈ వ్యాసం ప్రచురిస్తున్నాము.)

శ్రీ పి. ఎమ్. రాజే

1890 లో బటాలాలో మొదటి లేతు తయారయింది. దానితో మన దేశంలో యంత్ర పరికరాల పరిశ్రమ ప్రారంభమయింది. స్వాతంత్ర్య సాధనకు పూర్వం ప్రభుత్వాధినేతలకు పరిశ్రమ అంటేనే తలదకూనదిగా వున్నరోజుల్లోనే పంజాబీ యువకులు సాంకేతిక వృత్తుల వైపు మొగ్గుదల చూపేరు, లూధియానా, జలంధర్, బటాలా మొదలయిన ప్రదేశాలలో రమారమి 250 యంత్రపరికరాల పుత్పత్తిదారు లుండేవారు. ఈ పరిశ్రమ వ్యాప్తికి బొంబాయికూడా బాగా సాయపడింది. ఆరోజులలో బొంబాయి చుట్టూ నూరుమందికి పైగా యంత్రపరికరాలను ఉత్పత్తి చేసేవా రుండేవారు.

అయితే ఈ ఉత్పత్తిదారులు తయారు చేస్తూండినవన్నీ సాధారణమైన పరికరాలు. ప్రెసిషన్ పరికరాలుకావు. అందుచ [illegible] కావు. నాణ్యతగలవీకావు.

పంజాబులోనూ బొంబాయి చుట్టుప్రక్కలా వున్న ఈ 350 మందీ నూరు తరహాల వస్తువులు చేస్తుండేవారు. అవి ప్రధానంగా స్వంత వుపయోగానికే అయివుండేవి. కనక అవి దేశ పారిశ్రామిక రంగంలో ప్రాముఖ్యం పొందలేక పోయాయి.

రెండో ప్రపంచ యుద్ధకాలం వరకూ ప్రధానంగావున్న గ్రామీణ ప్రాంతాలే మన ఆర్థిక జీవితానికి కేంద్రకాలుగా వుండేవి, ఇక మనకున్న పరిశ్రమలల్లా జౌళిపరిశ్రమ. అవి బొంబాయి, అహమ్మదాబాదు, ఢిల్లీ, కలకత్తా, మద్రాస్, షోలాపూర్ మొదలయిన కొద్ది కేంద్రాలలో పనిచేస్తూండేవి. మన దేశ పరిశ్రమలలో జౌళిపరిశ్రమే మొదటిదనవచ్చు.

రెండో ప్రపంచ యుద్ధకాలంలో పరిస్థితులు మారేయి, ఫాసిస్టు రాజ్యాలు మంచి కీలక స్థానాల నాక్రమించుకు కూర్చున్నాయి. మన దేశాన్ని అనాడు పాలిస్తున్న బ్రిటను ఇబ్బందులలో పడింది. సూయజ్‌వద్ద ప్రతిబంధకాలు ఏర్పడడంతో వివిధ రంగాలలో యుద్ధగతికి తోడ్పడేటందుకు కొత్త చోట్ల స్థావరాలు నిర్మించుకోవడం అవసరం అయింది. భారత దేశం యుద్ధరంగాలకు దూరంగా వుండడంచేత దానిని ఎన్నుకొన్నారు.

ఇక్కడ పరిశ్రమలు వృద్ధి పొందాలంటే ముందు యంత్ర పరికరాల పరిశ్రమ ఏర్పడాలని ప్రభుత్వం గమనించింది.

అయితే యుద్ధానంతరం యుద్ధకాల పరిశ్రమలన్నింటిలాగే యంత్ర పరికరాల పరిశ్రమకూడా పోటీకి తట్టుకోలేక, ప్రభుత్వ ఆదరణలేక కుంగిపోయింది.

స్వతంత్ర్య-భారత ప్రభుత్వం ఏర్పడేనాటికి దేశంలో యంత్ర పరికరాల పరిశ్రమ బాగా క్షీణదశలోవుంది. ఈ పరిశ్రమకు పెట్టుబడి ఎక్కువకావాలి. లాభాలు నెమ్మదిగా తిరిగివస్తుంది. దీని ప్రత్యేక లక్షణం అది. యుద్ధానంతర కాలంలో భారత దేశంలో ఎవరికి వారే పెట్టుబడి పెట్టడానికి వెనకాడుతున్న స్థితిలో దీనికి ప్రైవేటు పెట్టుబడులను ప్రభుత్వం ఆకర్షించలేక పోయింది, అందుచేత ప్రభుత్వమే రంగంలోకి దిగవలసి వచ్చింది. సాంకేతిక సహాయం కోసం బ్రిటన్, అమెరికాలను అడిగింది, అవి సాయం ఇవ్వలేదు. యుద్ధంలో దెబ్బతిన్న తమ ఆర్థిక వ్యవస్థను దక్కించుకోవడం కారణం కనబరచాయి. అందుచేత యుద్ధరంగానికి ఎడంగా వుండిపోయిన స్విట్జర్లాండ్‌ను అడిగేరు.

ఈ పరిస్థితులలో 1949 లో మన దేశంలో యంత్ర పరికరాల పరిశ్రమను నెలకొల్పేటందుకు స్విట్జర్లాండ్‌లోని ఓర్లికాన్ మెషిన్ టూల్ వర్క్స్ బ్యూర్లే అండ్ కంపెనీ తో భారత ప్రభుత్వం సాంకేతిక సహకార ఒప్పందం చేసుకుంది. బెంగుళూరులో హిందూస్థాన్ మెషీన్‌టూల్స్ (హెచ్.ఎమ్.టి.) ఫ్యాక్టరీ నిర్మించబడింది. ఇది 1956 నుంచి వ్యాపారావసరాలకై పుత్పత్తి ప్రారంభించింది.

ఈ రంగంలో ప్రభుత్వం ప్రవేశించడం చేత యంత్రపరికరాలనుత్పత్తి చేస్తున్న వారికి చాల దురభిప్రాయాలు ఏర్పడ్డాయి. తత్ఫలితంగా ఒకపని చేస్తున్నదే వేరొకరు చేస్తుండటమూ, ఎంతో గందరగోళమూ ఏర్పడ్డాయి. దీనికి తోడు ప్రారంభదశలో వచ్చిపడే కొన్ని ఇబ్బందులు అతి అయ్యాయి. హెచ్. ఎమ్. టి. పని ప్రారంభించడ మయితే 1953 లోనే జరిగింది, కాని 1956 వరకూ పెద్ద అభివృద్ధిలేదు. ఫలితంగా పార్లమెంటులోనూ, బయటా ఎన్నో విమర్శలు. 1956 లో మేనేజిమెంటు మారింది. వారు పట్టుదలతో ధైర్యంగా యంత్రాలనధికంగా వుపయోగంలోకి తెచ్చేటందుకు పని ప్రారంభించారు. దానితో పరిస్థితులు మారేయి. 1956 లో 57 యంత్రాలను తయారు చెయ్యాలనుకొన్నది 135 యంత్రాలు తయారు చేశారు. అయిదేళ్ళలో దాని పుత్పత్తి 1002 కి పెరిగింది. అసలు మొదట పెట్టుకొన్న లక్ష్యం 400 యంత్రాలను పుత్పత్తి చెయ్యాలని మాత్రమే.

1960-61 లో ఈ కర్మాగారం పెట్టుబడుల మీద 10 శాతం డివిడెండు పంచింది. అది సంపాదించిన లాభాలను దాని విస్తరణకే వుపయోగించడం ప్రారంభించింది.

1960 ప్రారంభంలో బెంగుళూరులో రెండవ ఫ్యాక్టరీనిర్మాణంప్రారంభించారు. 17 నెలలో కీర్తిశేషులు ప్రధాని నెహ్రూ 1961 జూలై లో దానిని ప్రారంభిస్తూ ప్రథమ కర్మాగారం దీనిని [illegible] వర్ణించారు. దీనిని రూపొందించడానికి గాని, నిర్మించడానికి గాని పనిలోకి తేవడానికిగాని విదేశీ సహకారం ఏమాత్రం అవసరం లేకపోయింది. భారత ప్రభుత్వం కూడా ధన సహాయం చేయనవసరం లేకపోయింది.

1962-63 నాటికి ఈ రెండో ఫ్యాక్టరీలో కూడా తగినంత పుత్పత్తి జరుగుతూంది. ఆ నాటికి 6.7 కోట్ల రూపాయల విలువచేసే 1615 యంత్రాలు ఆ ఫ్యాక్టరీలలో తయారయ్యాయి. 1963-64 లో ఈ రెండు ఫ్యాక్టరీలూ పూర్తి పని చేయగలస్థితికి వచ్చాయి. ఆ ఏడాది 9.25 కోట్ల విలువచేసే 2000 యంత్రాలను ఉత్పత్తిచేశాయి. 1964-65 లో హెచ్. ఎమ్. టి. కర్మాగారాల పుత్పత్తుల విలువ 11.2 కోట్ల రూపాయలు. కాని 1964-65 లో విదేశీ మారకద్రవ్యం కొరతమూలంగా పుత్పత్తి 1-1.5 కోట్ల రూపాయల మేరకు తగ్గింది.

ఈ విజయంతో మూడో ప్రణాళికలో హెచ్. ఎం. టి. మరో మూడు కర్మాగారాల నిర్మాణానికి సంసిద్ధత తెలిపింది.

అదనపు కర్మాగారాలు

మూడో హెచ్. ఎం. టి. కర్మాగారాన్ని పంజాబులో నిర్మించారు. అది 1963 లో పుత్పత్తిని ప్రారంభించింది. అనుకొన్న ప్రకారం ఉత్పత్తి ఈ ఏడాది చెయ్యగలుగుతుంది. అది నాలుగో ఫ్యాక్టరీ కేరళలో ఎర్నాకుళం సమీపంలోని కలమస్సేరి వద్ద నిర్మించబడింది. గత అక్టోబరులో అది పని ప్రారంభించింది. అయిదో ఫ్యాక్టరీని హైదరాబాదులో కట్టారు. దానికి పునాది నిరుడు వేశారు. ఈఏడాది ఇప్పుడే అంటే 17 నెలలు పూర్తి కాకుండానే ప్రారంభించింది. ఈ మూడు ఫ్యాక్టరీలు కూడా విదేశీయుల సహాయం ఏమాత్రం అవసరం లేకుండా కేవలం భారతీయులే ప్లాన్ చేసి నిర్మించారు.

ఈ అయిదు ఫ్యాక్టరీలూ పూర్తిగా పని ప్రారంభిస్తే సరికి 1967 లో 25 కోట్ల రూపాయల యంత్రాలను పుత్పత్తి చేస్తాయి. అనాటికి వానిలో పని చేసేవారి సంఖ్య 15 వేలకు పెరుగుతుంది.

ప్రస్తుతం జరుగుతున్న విస్తరణ వేగం దృష్ట్యా హిందుస్థాన్ మెషీన్‌టూల్స్ ఉత్పత్తి శక్తి ఇంకా బాగా ఎక్కువ కాగలదని చెప్పడం తప్పు కాదు. 1970-71 నాటికి అది ఏటా 40 కోట్ల రూపాయల విలువను [illegible] తాయి. అనాటికి వానిలో [illegible] కోట్ల రూపాయల యంత్ర పరికరాల పుత్పత్తి చేయగల శక్తి వుంటుంది. అంటే మనదేశానికి అవసరమయ్యే యంత్రపరికరాలలో 4 వంతు వీటిలో ఉత్పత్తి అవుతాయి. ఆ నాటికి మనకు ఏటా 130 కోట్ల రూపాయల యంత్రపరికరాలు అవసరం అవుతాయి.

వైవిధ్యం

దేశాని కీనాడు పలురకాల యంత్రాలు కావాలి. దానికి తగినట్లుగా హెచ్. ఎమ్. టి. వివిధ రకాల పరికరాల పుత్పత్తికి పూనుకొంటూంది. 1956 లో వేగాధిక్యంగల హై ప్రెసిషన్ లేత్‌ను నిర్మించింది. 57-58 లో మిల్లింగ్ మిషనుకూడా తయారయ్యాయి. 1958-59 లో రేడియల్ డ్రిల్, 1959-60లో జనరల్ పర్పస్ లేతులు, 1960-61 లో సిలిండ్రికల్, యూనివర్సల్ గ్రైండింగ్ మిషను తయారవుతున్నాయి.

అభివృద్ధి పొందిన దేశాలన్నింటా విశేషోత్పత్తికై ట్రాన్స్‌ఫర్ లైన్ యంత్రాల నుపయోగించడం పరిపాటి అయింది, ముఖ్యంగా మోటారుకార్ల పరిశ్రమలో దీనిని బాగా వుపయోగిస్తున్నారు. వానిని భారత దేశంలో కూడా అడగడం ప్రారంభమయింది. హెచ్. ఎమ్. టి. ఆ యంత్రాలను మొట్టమొదటి సారి మన దేశములో తయారు చెయ్యబూనుకొంది. ఒక ఫ్రెంచి కంపెనీ సహకారంతో 1962-63 లో ఈ సంస్థ బెంగుళూరులోని తన రెండవ కర్మాగారంలో ఈ యంత్రాల ఉత్పత్తిని ఆరంభించింది.

దేశంలో యంత్ర పరికరాలకూ, మెటల్ ఫార్మింగ్ యంత్రాలకూ డిమాండు పెరుగుతూంది, కొత్త ఫ్యాక్టరీలకు కావలసిన యంత్రాలను కూర్చాలి. అందుచేత హెచ్. ఎం. టి. ఇంకా ఇంకా వివిధరకాల యంత్రాలనుత్పత్తి చేయాలనుకొంది. 1963 లో ఒక బ్రిటిష్ కంపెనీ గేర్‌షేపింగ్ యంత్రాల పుత్పత్తికి ఒప్పందం చేసుకొంది. మొదట వీటిని బెంగుళూరులోనే చెయ్యాలనుకున్నారు. తరవాత హైదరాబాద్ ఫ్యాక్టరీలో చెయ్యాలని మార్చుకున్నారు. 63 లోనే ఒక పశ్చిమ జర్మనీ కంపెనీ సహకారంతో కేవలం పూర్తిగా విద్యుత్సహాయంతో పని చేసే "హెవీ డ్యూటీ ప్రోగ్రాం కంట్రోల్డ్ మిల్లింగ్ మిషన్"ల పుత్పత్తికి డిజైన్లు తయారు చేశారు. వీటిని పంజాబులోని పింజోరే ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారు. అదే సమయంలో తూర్పు జర్మనీ నమూనాలో "హెవీడ్యూటీ సర్ఫేస్ గ్రైండర్ల"ను బెంగుళూరు ఫ్యాక్టరీలో నిర్మించదలచారు. ఫ్రెంచి కంపెనీ ఒకదానితో సింగిల్ స్పిండిల్ ఆటోమాటిక్‌లనిర్మాణానికై లైసెన్సుకోసం రాయబారాలు సాగుతున్నాయి.

పెద్ద అగాధం

కర్మాగారాల పరికరాలు తయారుచెయ్యాలంటే ఇంకా ఎంతో పనిచెయ్యాలి. 1970-71 నాటికి దేశంలో 130 కోట్ల యంత్ర పరికరాలు కావలసి వుంటాయని పైన చెప్పాము. కావలసిన పరికరాలలో 75 శాతం ఉత్పత్తి చేయగల శక్తిని కూర్చుకోవాలన్నా నాలుగో ప్రణాళికా కాలంలో 337 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టాలి. అప్పటికి ఏటా 95 కోట్ల రూపాయల పరికరాలు ఉత్పత్తి చెయ్యాలని గమ్యంగా వానిలో పబ్లిక్ రంగంలో 50 కోట్లు ఉత్పత్తి చెయ్యగలగాలని నిర్ణయించబడింది. అసలుకి 1970 నాటికి ఏటా 4 కోట్ల రూపాయల యంత్ర పరికరాలను ఎగుమతి చేయవచ్చునని అంచనా.

డిజైనింగ్

యంత్ర పరికరాల పరిశ్రమకు కావలసిన డిజైన్ల తయారీలో కావలసినదేన్న సమూహార్య దానికి తగిన ప్రభుత్వం కృషిచేస్తూంది. హెచ్.ఎమ్.టి. సమీపంలో బెంగుళూరులో సెంట్రల్ మెషీన్‌టూల్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పరచబడింది. చెకోస్లోవేకియా సహాయంతో ఇది కొంత వరకు [illegible] సంఘం ఆధ్వర్యాన కొన్ని ప్రయత్నాలు జరగడం అవసరం.

యంత్ర పరికరాల పరిశ్రమ భవిష్యత్తు బాగుంటుందనుకోవచ్చు. కాని, ఆత్మసంతృప్తి పనికిరాదు. ఈనాటి పరిస్థితులలో రక్షణలను బలపరచుకోవలసిన అవసరాలదృష్ట్యా యంత్ర పరికరాల పరిశ్రమ చేయవలసిందెంతో వుంది, ఈ పరిశ్రమ నుంచి ఎన్నో తరహాల పరికరాలకు డిమాండు పెరుగుతుంది. రక్షణావసరాల దృష్ట్యానూ, దేశంలో పరిశ్రమలు వేగంగా పెరుగుతుండడం దృష్ట్యానూ అనేకానేకతరహాల పరికరాలు అవశ్యకం అవుతుంటాయి.

దేశ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడేటట్లు భారతీయ యంత్ర పరికరాల పరిశ్రమ ఇంకా విస్తరించగలదని ఆశిద్దాం. క్షేత్రాలూ, ఫ్యాక్టరీలూ దేశరక్షణ కార్యక్రమంలో భాగమే నన్నది మరవరాదు. క్షేత్రాలకూ ఫ్యాక్టరీలకూ కావలసిన పరికరాలు [illegible] యంత్ర పరికరాల పరిశ్రమ బాధ్యత.

రెండురంగాలలో అమెరికన్ సేనలు



లాస్ ఏంజిల్స్ మొదలయినచోట్ల చెలరేగుతున్న అసంతృప్తిని అణచివేయుటానికై అమెరికా ప్రభుత్వం స్వదేశంలో కూడ మెరైన్‌దళాల నుపయోగిస్తున్నది.

రాజనాలలో రమణి

—"కిశోర్"

నవలోకం

శ్రీ గన్నిశెట్టి వేంకటేశ్వరరావు

మరో ప్రపంచం
మహా ప్రపంచం
రావాలోయ్ రావాలి!
విరిసిన వెన్నెల
వెలిగే కాంతులు
విసిరే గాలులు
కురిసే వానలు
నదీ నదాలు
అడవులు కొండలు
అన్నీ మనుష్యుల
ఆజ్ఞకు లోనై అనువర్తనమై
ఆకలి, శోకం, అన్యాయాలు
అప్పుల బాధలు అణగని వేదన
అనంతచింతలు అన్నీ తొలగి
అజ్ఞానపు తిమిరం అవనిని వీడి
మోసం, ద్వేషం,
మూర్ఖపు యోచన
స్వార్థపు చింతన
సోమరి స్వాంతన
యుద్ధోన్మాదం
రుధిరోపాసన
కుటిల హృదయాలు
క్షుద్ర మనస్సులు
వెదికిన దొరకని
వినూత్నలోకం
సుఖము, శాంతి
నిండిన లోకం
మరో ప్రపంచం
మహా ప్రపంచం
కావాలోయ్ రావాలి.
పాలక జాతి, పీడిత జగతి
పరాన్న భుక్కులు, పరమత ద్వేషులు
భావదాస్యములు, బాధల గాధలు
రోగ పీడితులు, రక్కసి కరువులు
విధిశోధితులు, విగతాశయులు
ఇలాతలంలో వెదకిన దొరకని
నవ సమాజమే రావాలోయ్
నవీనకాంతులు నిండాలోయ్
....
రండిరండి అన్నలు
రవిబల తేజులు
రండిరండి చిన్నలు
కొదమ సింగములు
రండిరండి తల్లులు ఝాన్సీ రాణులు
రండి రండి యువతులు కోటి
రుద్రమలు
కోటి రుద్రమలు మేటి శౌర్యమున
పదండి ముందుకు కదలండంతా
ఎవరీ లోకపు రేపటి నేతలు
ఆ కార్మిక, కర్షక కర్మ వీరులు
పుడమిని వెలిగే బుద్ధి జీవులు
కవి గాయక కాంతిజీవులు
తెలుపు నలుపు రంగు జాతులు
భిన్న ఖండములు ఏక ఖండమై
వసుధ అంతా ఏక మార్గమున
పదండి ముందుకు శాంతిమార్గమున
కదలండంతా కాంతిపథమ్మున
మరో ప్రపంచం
మహా ప్రపంచం
నిర్మిద్దాం మనమంతా
ఈ లోకపు అన్యాయాలు
ఈ సాంఘిక దుర్మార్గాలు
మనలో నిలచిన మూఢాచారం
మత మౌఢ్యపు అత్యాచారం
మారణహోమం మహా యుద్ధములు
మనుజుల పాలిట మహా శత్రువులు
అందర మొకటై ఎదిరిద్దాం.
దానవత్వమును తోలేదాం
మానవత్వమును నిలిపేద్దాం భువి
నరక ద్వారములు మూసేద్దాం
స్వర్గ ద్వారములు తెరిచేద్దాం
రండి రండి రండి రండి కదలండంతా
మహా ప్రపంచం
మరో ప్రపంచం
నిర్మిద్దాం మనమంతా

విశాలాంధ్ర

స్వతంత్ర ప్రజాతంత్ర ఆర్థికవ్యవస్థ - 8.

ప్రభుత్వ రంగ ప్రధానంగా నాలుగో ప్రణాళిక

అసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామెర్స్ అండ్ ఇండస్ట్రీస్‌సభలో కలకత్తాలో తా మిచ్చిన వుపన్యాసంలో బ్రిటిష్ బడా వ్యాపారులు వారెత్తి పోగలరని శ్రీ అశోక్ మెహతా అనుకొని వుంటారు.

శ్రీ మోహిత్ సేన్

[illegible], నిజానికి మంచి క్లిష్ట సమయం వచ్చినప్పుడు భారతీయ పాలకవర్గం చేసిన దేశ వ్యతిరేక భయాందోళనలు మాత్రమే దానిలో వ్యక్తమయాయి. ఆర్థిక వ్యవస్థ ప్రజాతంత్రయుతమయిన పెద్ద మార్పులు తేవాలంటే వారికిగల భయం కనబడింది.

స్వతంత్ర ఆర్థిక విధానాన్ని వేగంగా అభివృద్ధి పరచటానికి ఏమున్నా చర్యలు తీసుకోవాలంటే ప్రజాతంత్ర వ్యవస్థ అంటే భయం, కనక ఏమీ చెయ్యడంలేదు.

శ్రీ అశోక మెహతా దీనాలాపాలు అసహ్యం కలిగిస్తున్నాయి. భారత దేశపు పాలకవర్గాన్ని ఆదుకొనేటందుకు రావలసిందిగా విదేశీ పెట్టుబడులకు చేసిన ఆర్తనాదాలవి. వారుగనక త్వరపడి రాకపోతే పరిస్థితుల వొత్తిడి మూలంగా పెద్ద పెద్ద ఆర్థిక సంస్కరణలు చేయవలసివస్తుందాయె!

పాలకపార్టీ, వారి ప్రభుత్వమూ క్రియాచరణ ద్వారా దేని మంచిచెడ్డలయినా చూడాలనే పట్టుదలగలవారలు అనుకొంటారు. 'ఏకాభిప్రాయాలు' పెంచుకొని "సిద్ధాంతాల కోసం" ఏ పనీ చెయ్యము అంటారు. ఈ మాటలన్నీ బూటకమని శ్రీ అశోక్ మెహతా తేల్చివేశారు. వారికీ ఒక పిడివాదంవుంది, దానిని "పరిమిత పెట్టుబడిదారీ విధానం" అంటున్నారు, పెట్టుబడిదారీ విధానం వృద్ధి పొందాలి, చిన్న చిన్న సర్దుబాట్లు చేసుకుంటూ నెమ్మదిగా వృద్ధి పొందాలని వారి సిద్ధాంతం. మనదేశపు ముఖ్య అవసరాలూ, ఇటీవలి పరిణామాల గుణపాఠాలూ ఈ దారి కాదని మరో దారి చూపినా వారు తమ పిడివాదాన్నే పట్టుకు కూర్చున్నారు.

పరిశ్రమలలో ప్రభుత్వ రంగాన్ని చూడండి. అభివృద్ధి పొందుతున్న ఏ ఆర్థిక వ్యవస్థలో నయినా పరిశ్రమలు, వాటి నిర్మాణ రూపం, అభివృద్ధి దానివేగాన్ని నిర్ణయిస్తాయి. జాతీయార్థికాభివృద్ధిని మొత్తంగా వేగంగా ప్రజాతంత్ర పద్ధతులలో వృద్ధి పొందేటట్లు చేయాలంటే ప్రభుత్వ రంగం ప్రాముఖ్యం వహించాలి, అది అత్యున్నత స్థానాలలో వుండి కీలకాల నన్నింటిని తన ఆధీనంలో వుంచుకోవాలి. అయితే ఇండియాలో ఆ పరిస్థితిలేదు.

దేశం పుత్పత్తిలో ప్రభుత్వ పరిశ్రమల పుత్పత్తి 1950-51, 1962-63మధ్యకాలంలో 3 శాతంనుంచి 4.1 శాతానికి పెరిగింది. అదే కాలంలో ప్రభుత్వాధీనంకాని సంస్థల పుత్పత్తి 4.5 శాతంనుంచి 7.6 శాతానికి పెరిగింది. ప్రైవేటు రంగంపుత్పత్తి కొద్దిగా అంటే 92.5 శాతంనుంచి 88.1 శాతానికి తగ్గింది.

వ్యక్తుల ఆదాయాలనుంచి ప్రభుత్వం తీసుకొనేదానిని చూస్తే ప్రత్యక్ష పన్నుల ఆదాయం 2.4 శాతం నుంచి 3.1 శాతానికి పెరిగింది. పరోక్షపు పన్నుల ఆదాయం 4.5 శాతం నుంచి 8.5 శాతానికీ చిల్లర రుసుముల వగైరాల నుంచి 1.1 శాతంనుంచి 1.3 శాతానికి పెరిగింది.

ఆర్థిక శాఖవారు ప్రచురించిన ఆర్థిక సమాచార గ్రంథం 1965 ముద్రణనుంచి ఈ లెక్కల నుదహరిస్తున్నాను. ఇవి చూస్తే ఆర్థిక వ్యవస్థమీద ప్రభుత్వ స్వాధీనం త్వరగా పెరగడం లేదనీ, అందుచేతనే దాని పెరుగుదలకు తోడ్పడలేకున్నదనీ అర్థం అవుతుంది.

కంపెనీల అభివృద్ధికి సంబంధించినంత వరకు పరిస్థితి కొంత మెరుగుగా వుంది. 1955-56 లో ప్రభుత్వ కంపెనీలు 61 వున్నాయి. వాటికి చెల్లించబడిన పెట్టుబడి 66 కోట్లు. 1964-65 లో వాని సంఖ్య 68 అయింది, 1010 కోట్ల పెట్టుబడి (చెల్లించినది) వానికి వుంది. అదేకాలంలో ప్రభుత్వేతరకంపెనీల సంఖ్య 28,813 నుంచి 26,466 కు తగ్గింది కాని వాని చెల్లించబడిన పెట్టుబడులు మాత్రం 858.2 కోట్లనుంచి 1583.4 కోట్లకు పెరిగింది. (అదే పుస్తకం)

ప్రభుత్వ కంపెనీల సంఖ్యను పెంచడంలో ప్రభుత్వం హెచ్చు వ్యయానికి గురి అయింది, జాతీయం చేయడం చాల తక్కువ. నిజానికి ఇటీవలి కాలంలో "జాతీయం చేయరాదు" అనేది మూకిగా పాటించినట్లు తోస్తుంది.

గత ఆరునెలల ఈ మధ్యకాలంలో నూనె పరిశ్రమను, బ్యాంకులను, బొగ్గు, సాధారణ భీమా, సిమెంటు, పంచదార, విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేయవలసిలేదని ప్రభుత్వం ప్రకటించింది. కమ్యూనిస్టు, కాంగ్రెసు, సోషలిస్టుపార్టీలకు చెందిన ప్రజాప్రతినిధు లనేకమంది పార్లమెంటులో నిర్దిష్ట రూపంలో జాతీయం చేయాలనే డిమాండును ప్రతిపాదించారు. ప్రతి సందర్భంలోనూ ప్రభుత్వం నిరాకరించింది.

నవంబరు 21 న పూనాలో శ్రీ హుమాయూన్ కబీర్ ప్రసంగిస్తూ ఆర్థిక వ్యవస్థలో "20 ఏళ్ళవరకూ ప్రభుత్వరంగం విస్తరిస్తుందనే భయం అవసరంలేదు," అన్నారు. ఈ ధోరణిని పూర్తిగా మార్చుకోవాలి.

1. ప్రభుత్వ రంగం కనీసమాత్రంగా విస్తరించాలన్నా నూనె, బ్యాంకులు, ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయడం ముఖ్యం, క్రియాసిద్ధివాదమనీ, 'కేవల' ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అనీ, ఈ కనీసమాత్రపు జాతీయకరణం నుంచి వెనుదీయడం కుదరదు, కాంగ్రెసులోనే అత్యధిక సంఖ్యాకుల అభిప్రాయం కూడా దీనినే సమర్థిస్తూంది.

2. విదేశీమారక ద్రవ్యం లోటు దృష్ట్యానూ ఆర్థిక-భౌతిక వనరులలోటు దృష్ట్యానూ ప్రభుత్వ రంగాన్ని పెంచాలనే ధోరణితో నాలుగో ప్రణాళికను రూపొందించాలి.

అంటే ప్రధానం ధోరణిలో పెద్ద మార్పు జరగాలి. ప్రభుత్వరంగం అవసరాలు పూర్తిగా సర్దుబాటు అయ్యేటట్లు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. ఏమంటే ఈనాడు జాతీయార్థ వనరులలే ప్రభుత్వ రంగంలో వున్నాయి. ప్రభుత్వ రంగ పరిశ్రమలను తగ్గించినా, వాని నిర్మించాలనే జాతీయవిధానం తగ్గించినావ్యయ్యం పూర్తి ఆర్థికవ్యవస్థవికాసానికే దెబ్బతగులుతుంది.

3. ఎక్కడెక్కడ [illegible] వున్నాయో సరిగ్గా చూసుకోవాలి. ఆ యా వానిలోనే ప్రభుత్వరంగం త్వరగా పెరగాలి. అసలు మన ఆర్థిక వ్యవస్థ లోటుతో నిండి వుంది. అందులోనూ కొన్ని ముఖ్యమైన అంశాలలో మరీ లోటు వుంది.

మిశ్రమ లోహాలు, ప్రత్యేకమైనఉక్కులు, ఇనుముకు భిన్నమైన లోహాలు, ఇంజినీరింగ్ పరికరాలు, ఎరువులు బాగాలోటుగా వున్నాయి. ఈ రంగా లన్నింటా కీలకంగా వున్న పెద్ద కర్మాగారాలన్నింటినీ జాతీయం చేయడమే మంచిపని, సరైన పనీను.

ఇదంతా "సిద్ధాంతాల [illegible]"అంటార్నూ, కనీసం ప్రభుత్వ రంగానికి వెలుపలవున్న కర్మాగారాలను స్వాధీనపరచుకొని, ప్రభుత్వ ఆధీనంలో పనిచేయించాలి. ఆ వస్తువుల పంపిణీ హక్కులను ప్రభుత్వం తన చేతిలో

(మిగతా 4 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

వుంచుకోవాలి.

లోటుగావున్న ప్రధాన రంగాలలో జరిగే విస్తరణ, నూతన కర్మాగారాల నిర్మాణం ప్రభుత్వ రంగంలో, ప్రభుత్వాధీనంలో జరగాలి. విదేశీ మారకం కోసంగాని, రూపాయి పెట్టుబడికిగాని సహాయం ఇచ్చేటట్టయితే ప్రభుత్వం సమాన వాటాలూ సమానంగా నిర్వహణాధికారాలూ, తనకు వుంచుకోవాలి, ప్రైవేట్ రంగాన్ని పెంచేటందుకు ప్రభుత్వరంగం మంత్రసాని పనితో సంతృప్తి పడరాదు.

4. సంయుక్తంగా పరిశ్రమలు పెట్టడానికీ వ్యాపారం ద్వారానే రుణాలు తీర్చుకొనే పద్ధతిలో వ్యాపారం వృద్ధిచేసుకోవడానికీ, సోషలిస్టు రాజ్యాలూ, కొన్ని ఆఫ్రో-ఆసియా రాజ్యాలూ ఉత్సుకత చూపుతున్నాయి, దానిని పూర్తిగా వుపయోగించుకోవాలి.

భారత దేశం ఈ దేశాలతో, ఈ పద్ధతిలో వ్యాపారాన్ని పెంచుకుంటే వివిధ రకాల పారిశ్రామిక వస్తువులకూ, వాడకం వస్తువులకూ డిమాండు హెచ్చుతుంది.

ఎగుమతులను దృష్టిలో వుంచుకొని భారత దేశంలో ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు పెట్టడంతోబాటు, అటువంటి వానిని ఆఫ్రో-ఆసియా రాజ్యాలలో నిర్మించేటందుకు కూడా ప్రభుత్వం సహకరించాలి. ఇటీవల యుగోస్లావియాతో చేసుకొన్న వ్యాపార ఒప్పందంలో ఇటువంటి ఆలోచన చేర్చబడింది.

అన్నిటికన్నా ముఖ్యమైనది బడా వ్యాపారి వర్గం, ఈ రంగంలో ప్రవేశించి పెట్టుబడులను ఎగుమతి చేయనీయరాదు.

5. ఉక్కు, బొగ్గు, ముడి యినుము, సిమెంటు మొదలయిన కీలక వస్తువులను ఉత్పత్తి చేస్తున్న ప్రైవేట్ రంగ కర్మాగారాలను గట్టి అదుపులో పెట్టాలి. స్వాధీనంలో వుంచుకోవడమో అవసరమయితే జాతీయం చేయడమో జరిగించాలి. కంట్రోళ్ళ తగ్గింపు ధోరణి వినాశకరం, దానిని మానుకోవాలి.

6. ప్రభుత్వ రంగాన్ని ప్రజాతంత్ర పద్ధతులలో నిర్వహించడం, బాగుపరచడం జరిగించాలి.

ప్రభుత్వ రంగంలో అసమర్థత తప్పనిసరిగా వుంటుందని ప్రైవేట్‌రంగం ప్రచారం చేస్తూంది.

అది [illegible], ఇటీవల నియమించబడిన పార్లమెంటరీ కమిటీ తన నివేదికలో అనుభవం లేకున్నా ప్రభుత్వరంగం బాగా పనిచేస్తున్నదని వ్రాసింది నిజం.

కోయాలీలోని ప్రభుత్వరంగ నూనెశుద్ధి కర్మాగారం "గొప్ప విజయం.. ఆ కర్మాగారానికి ప్లానువేసి కట్టిన వారిని గొప్పగా పొగడవచ్చు"నని ఎకనమిక్ వీక్లీ వ్రాసింది, అనుకొన్నదానికన్నా ముందుగా, తక్కువ ఖర్చుతో (30 కోట్ల రూపాయలు మిగిలాయి) కట్టారు. వారు డిజైన్లు తయారు చేయడంలో వారు చూపిన నేర్పు పర్యవసానంగా బరోదాలో సెంట్రల్ డిజైన్ సంస్థను ప్రారంభించేశారు.

ప్రభుత్వ కంపెనీలు చిక్కులనుంచి బయటపడ్డాయనీ, అనేకం ఏడాదికేడాదికి ఎక్కువ లాభాలను తీయగలవనీ వాని 1963-64 పని తీరులపై రిజర్వుబ్యాంకు జరిపిన పరిశీలన (1965 సెప్టెంబరు బులిటిన్) తెలుపుతూంది.

ప్రభుత్వ రంగంలో అనుసరించవలసిన సమగ్ర విధానాన్ని తయారు చేయవలసిన సమయం వచ్చింది. వస్తువుల ధరలు, వ్యాపార దృష్టితో కేవలం ధరల లెక్కలు, లాభ దృష్టితో పని, కర్మాగారాలు పనిచేసే స్వేచ్ఛ, కార్య నిర్వహణోద్యోగుల రిక్రూట్‌మెంటు, హోదాల నిర్ణయం, కర్మాగారాలలోపల ప్రజాతంత్రవ్యవస్థ, కర్మాగార నిర్వహణలో కార్మికుల పాత్ర, కార్మికులకు, కార్య నిర్వహణోద్యోగులకు సంయుక్త ఒప్పందాలు-మొదలయిన వాని విషయమై ఒక పద్ధతి నిర్ణయించుకోవాలి.

కనీసం ఐదో పంచవర్ష ప్రణాళిక నడిమి నాటికయినా ప్రభుత్వ రంగంనుంచే ప్రభుత్వాదాయం ప్రధానంగా వుండాలనే లక్ష్యంతో జరగాలి, అటువంటి సమయం వచ్చేదాకా ప్రభుత్వ రంగాన్ని పోషించడం ఒక ముఖ్య కర్తవ్యంగా ప్రభుత్వం భావించాలి.

కీర్తిశేషులయిన శ్రీ జవహర్లాల్‌నెహ్రూ జయంతి రోజున (ఈ ఏడాది) ప్రధాని శాస్త్రి ప్రసంగిస్తూ ఆర్థిక బలం కేంద్రీకరణను ఛేదించేటందుకూ, దేశాన్ని స్వయంపోషకం చేసేటందుకూ శ్రీ నెహ్రూ అభివృద్ధిపెట్టిన ప్రభుత్వ రంగాన్ని విస్తరింపచేయాలన్నారు. మృతి చెందిన ఆ నాయకుని స్మృత్యర్థం ఈ ప్రతిజ్ఞకు కట్టుబడివుండేలాగ ప్రజాతంత్రోద్యమం కృషిచెయ్యాలి.

నిండుమనసుతో సంతోషించగలిగేరోజు ...
మంచి ఆరోగ్యంలో వున్నవారు ప్రయాణంలో
నిండు మనసుతో ప్రకృతి అందాన్ని చూచి
సంతోషించ గలుగుతారు.
మీరుకూడ సాధనా వారి గొప్ప ఔషధాలు
'మృతసంజీవి' రెండుచెంచాలు, నాలుగుచెంచాల
'మహాద్రాక్షారిష్ట' (6 సంవత్సరముల నాటిది) తో
కలిపి భోజనము పిమ్మట రెండు సార్లు సేవించిన
మీరు ఆరోగ్యవంతులుగా వుండగలుగుతారు.
అది మీ అలసటను పోగొట్టి ఆకలి పుట్టించి
జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది.
దగ్గు, రొంపలనుండి మిమ్ము కాపాడుతుంది.
సాధనా ఔషధాలయం, ఢక్కా.

అధ్యక్షుడు
డా॥ జోగేష్‌చంద్రఘోష్, ఎం. ఎ.
ఆయుర్వేదశాస్త్రి F C S(లండన్) M C S
(అమెరికా) భగల్పూర్ కాలేజీలో
పూర్వపు కెమిస్ట్రీ ఆచార్యులు.
కలకత్తా సెంటరు: డా. నరేశచంద్ర
ఘోష్ M.B.B.S. (Cal)
ఆయుర్వేదాచార్య

36, సాధనా ఔషధాలయ రోడ్
సాధనా నగర్, కలకత్తా

వచనము - కవిత్వము

'విషాద భారత' రచయితకు శ్రీ సోమసుందర్ లేఖ

ప్రియమిత్రులు ... గారికి— మీరు దయతో పంపిన మీ యిటీవలి కృతి "విషాద భారతం" నిన్న సాయంత్రం టపాలో అందింది. వెంటనే తెరచి అమూలాగ్రం చదివాను, నా అభిప్రాయాలు విస్పష్టంగా వ్రాయడానికి వెనువెంటనే పూనుకున్నాను.

ఒక్కమాట ముందుగా చెప్పనీయండి. మీకు ఈ ప్రచ్ఛన్న నామం ఏ కారణం చేతనైనా అవసరమైతే కావచ్చు, కాని '[illegible] లక్ష్మి' ప్రచ్ఛన్న నామంతో మీరు చేస్తున్న సాహిత్యకృషి నైతికంగామాత్రం అవ్యక్తంగా ఉంది. ముఖ్యంగా ఈ నామధేయం మీ శ్రీమతిదే అయితే మరింత శోచనీయత సంభవిస్తోంది. కారణమేమంటారా – మీరు మీగద్య కవితలనిండా, స్త్రీలు బహిరంగంగా మాట్లాడుకోడానికి సిగ్గుపడే నేటి సామాజిక కల్మష విషయాలను బాహాటంగా యధేచ్ఛగా వర్ణిస్తున్నారు. స్త్రీ మనస్తత్వానికి-లాలిత్యానికి భంగకరమైన పదాలు, పదచిత్రాలు, వర్ణనలు చేస్తున్నారు. ఇదేమంత గర్వకారణంకాదు. ముఖ్యంగామీవర్తమానకృతి 'విషాదభారతం'లో తెలుగుజాతీయంగా పరిణవిల్లిన '[illegible] కన్యాదానం' అనేనా అనకుండా '[illegible] కన్యాదానం" అనడం "ముడ్డీ గోటా" అనడం అందున. యిలాంటి మాటల్ని ఒక తెలుగు ఆడపడుచే - గౌరవనీయురాలే అంటున్నట్లు నటించడం ఏమాత్రం గౌరవనీయంగా లేదు.

సమాజంలో సాగుతున్న దొంగ వేషాలను, మోసాలను, ఛద్మవేషాలను, అజ్ఞాతవాసాలను, లోపాయకారీ లోటుపాట్లను, ఛిద్రఛిద్రంగా మీరు కవితా కార్ముకంతో నరుకుతూ వస్తున్నప్పుడు, ఈ అజ్ఞాతనామంతో ఆంధ్ర ప్రజానీకం ఎదుట అసంఖ్యాక కావ్య సంసారంతో నిలచిన మీనిజాయితీని, నిర్భీతిని "ఫ్రాంక్ నెస్"ని సిన్సియారిటీని, గుండెనిబ్బరాన్ని సహితం శంకించాల్సిన స్థితిని మీరే కల్పిస్తున్నారు. శాస్త్రీయంగా పరిశీలించినా - ఒక స్త్రీమనస్తత్వానికి - ఒక పురుషుని మనస్తత్వానికి వస్తుతః ఎంతో విభేదం ఉంటుంది. స్త్రీ ఎంత బరితెగించినదయినా పురుషుని మామూలు ధోరణిని అనుసంధించుకోలేదు. అందుచేతనే కర్తృత్వ నామధేయానికి, కవితా వాణి ద్యోతకంచేసే, కవి హృదయతత్వానికి ఎక్కడా లంగరు కుదరదు. ఇంత అసంగత విషయాన్ని పెనవేసి పఠిత హృదయాన్ని కల్లోల పరచడం ద్వారా సాధించే అపూర్వ ప్రయోజన మేమిటో నాకు తెలీదు.

నా మనస్సులో కలిగిన అభిప్రాయాలను ఉన్నదున్నట్లుగా ఈ లేఖద్వారా, మీ ముందు పెడుతున్న నా ఫ్రాంక్ నెస్ని క్షమించగలరని, అన్యథా భావించరని ఆశిస్తాను.

2

మీరింతవరకూ కవితలనేకం వ్రాసి, వివిధ పత్రికలద్వారా ప్రచురించి ఒక విశిష్ట వాణిని సాధించుకున్నారు. మీదైన ఒక బాణీని సంతరించుకున్నారు. అందుకు నా అభివందనాలు స్వీకరించ తగుదురు. మీకవితాశైలి అనన్య సామాన్యము. అవితర సులభము. అనడంలో నేనెన్నడూ వెనుకంజవేయను. మీకవితనిండా సామాజిక విషమస్థితులపై నిజాయితీ గల కవి హృదయం సమృద్ధిగా ఉంది. సామాజిక వాస్తవాలపై పరిజ్ఞానానికి సంబంధించిన అధికార్యం మిక్కుటంగా ఉంది, కన్నుల ఎదుట తాండవిస్తున్న కళ్మలాల పట్ల, కాలుష్యాల పట్ల ఎడతెగని కక్ష ఉంది. పోవలసిన దుస్థితి, రావలసిన సుస్థితి మున్నగువాటి పట్ల ఉక్కిరి బిక్కిరి చేసే శాస్త్రీయ జ్ఞానం కూడా ఉంది.

లేనిదిలా ఒక్కచే - ఆలోచనా మృత నిష్యందిత : పాదాలు విరిచి పోగులు పెట్టిన, ఉద్వేగావేశ వచనంలాగ ఒకమారు చదివితే చాలనిపించే, ఎసిరించే. మొహాటకస్ టోన్ ఉండటం మన కవిత్వానికి నిత్యం గర్వకారణం కాదు. గుండెనిండా కక్షపూనే రాజకీయ పాక్షికోపన్యాసపు ధ్వని, శైలి, మీకు పుష్కలంగా పట్టుబడింది. తాత్కాలికమైన ఉద్రేకమూ, తాదాత్మ్యంవంటి ఆవేశమూ కలిగించడమే కర్తవ్యం సాధించాల్సిన పరమ ప్రయోజనము అయితే, మీ కవిత - మహోత్తమ కవిత. మీరే మహా కవులు. ఈ విషయంలో నేను నిరంతరంగా చెప్పగలను, కాని ఏనాడు కానీ కవిత్వం సాధించే పరమ ప్రయోజనం అది మాత్రమేకాదు. పఠితహృదయంలో మనన సౌందర్యం తెలియాలి. ఆలోచనామృతం రసప్లావితం కావాలి! అప్పుడే పఠిత హృదయంలో కవిత చిరంతన ముద్రవేయ గలుగుతుంది. అటి ఉత్తమ ప్రయోజనాన్ని మీ కవిత కలిగించడం లేదనేదే నా బాధ!

3

"ప్రాణాగ్ని" అనే పేరుతో మిత్రులు శ్రీ రమణారెడ్డి వ్రాసిన కావ్యోద్ఘాతం - అతని సహజసుందరమైన శైలిలో, నిర్మొహమాటంగా ప్రకటించిన తీవ్ర భావాలతో తాను నమ్మిన సిద్ధాంతాలపట్ల ప్రగాఢానురక్తి, ప్రసక్తితో సాగింది. అది చదువుతున్నంత సేపూ కావ్యంపట్ల అధినివేశమూ, ఉత్కంఠ కలుగుతున్నా - మీ కృతిమాత్రం ఆ యా భావాలను నిలుపుకోలేక పోయింది.

మీరు ఒక సంపూర్ణ కావ్యం వ్రాయదల్చుకుని - ఒక యితివృత్తము, ఒక [illegible]ము, ఒక అవరోహణమూ, ఒక పరాకాష్ఠ అనుసంధించి నిర్వహించుకున్నారు. కథన సంవిధానం నిర్దుష్టంగానే ఉంటుంది. కాని ఎక్కడా మరోసారి మననం చేసుకోదగిన పద చిత్రంగాని, భావనా పాటవంగాని, యుక్తి వైచిత్రిగాని లేకుండా శుద్ధ వచన రీతిలో శయ్యా సారళ్యంతో, అన్వయ శ్లిష్టతతో సాగిపోయింది. ఈ గుణం గొప్ప వచనానికి కిరీటం తొడగవచ్చును గాని, గొప్ప కవిత్వానికి మాత్రం కాదు. కనుకనే ఈ మీ "విషాద భారతం" పాదాల తుంపుల తొలగించినా యిబ్బంది కలగని గొప్ప వచనమే కాని గొప్ప కవిత్వం కాదని, నా నిస్సందేహమైన అభిప్రాయం.

గొప్ప కవిత్వానికి పూవులూ, తావులూ, సంజలూ, సంగీతాలు తప్పనిసరిగా ఉండాలన్న షరతు ఎక్కడాలేదు. ఇవన్నీ లేకుండా గొప్ప కవిత్వాన్ని సాధిస్తున్న కవులెందరో మంది అన్ని భాషల్లోనూ వున్నారు. యువతరానికి చెందిన నేటి సోవియట్ కవులు [illegible] రాజకీయోపన్యాసాలను, అసమగ్ర కవితా సంవిధానంలో చెప్పి కర్తవ్యమిదేనని డప్పులు వాయించుకోవడంలేదు. అలాంటి డప్పుల చప్పుడు ఎక్కడయినా ఉన్నా - రమణారెడ్డిలాంటి ఉత్తమవిమర్శకులు పాక్షిక దృష్టితో దానిని సిద్ధాంతం చేయడంలేదు.

పరిష్కృతభావనా పథాన్ని మరింత ఉన్నత లోకాలవైపుకు తెరిపించలేని ఏ కవిత్వమూ అది యెంతగా నా అభీప్సితాన్నే వాంఛించేదయినప్పటికీ ఉత్తమకవితగా నే నెంచుకోలేను.

ఈ కావ్యపఠనానంతరం 'ప్రాణాగ్ని'ని మరొక్కసారి చదివాను. 'అభ్యుదయ కవిత్వం పుబ్బలో పుట్టి మఖలో గిచే మూణ్ణాళ్ళ ముచ్చటకాదని; నిరూపించేందుకేమో ఈ కావ్యావతరణ!" అన్న రమణారెడ్డి ఆశాభావాన్ని నిరూపించేందుకు సర్వలక్షణ సమన్వితంగా ఈ కావ్యం అవతరించలేదనడం ఆ సమగ్ర నిర్ణయంకాదనుకుంటాను. దేశ కాల పరిస్థితులను ప్రతిబింబించ లేని ఏ కావ్యమూ సమగ్రతర సజీవత పొందినది కాదు. అటిది పలాయనవాద వ్యాధిపీడితం. అంతమాత్రాన వర్తమానకాలీన స్థితిగతుల రిపోర్టు కవిత్వం అవుతుందా?! అన్న ప్రశ్నకు సంతోషకరమైన జవాబు రాదు. "ఏకావ్యంలో నయితే దేశ కాల ప్రభావాలు ప్రతిభా సంపన్నంగానూ, సౌందర్య సంపుష్టంగానూ ఉంటాయో అది మహా కావ్యమవుతుంది' అన్న రమణారెడ్డి అక్షర సత్యాన్ని ప్రతిపాదించి అభినందనీయులయ్యారు. కాని సమన్వయంలోనే వైరుధ్యం ఏర్పడుతుంది. ఈకృతి నిర్మాతకు వ్యుత్పత్తి ఉన్నది. దర్శన శాస్త్ర బలము, కాని కవికి కావలసిన మోతాదును మించిన ఆగ్రహావేశాలూ కక్షమాత్రం కానవస్తున్నవి. కేవలం కక్ష, ఆగ్రహావేశాలు మాత్రమే కవిత్వానికి [illegible] అయితే శ్రీ మునిగొండ శివప్రసాద్ కవితకు కూడా కావ్యత్వం సిద్ధించేదేకదా!! పైగా ప్రతిభాసంపన్నత సౌందర్య సంపుష్టి కొరవడుతున్నవన్నదే నాకుగలబాధ. "ప్రత్యేకపరిస్థితులను సరిగా చిత్రించడం" లో నీరసత ఏర్పడటంవల్లనే సర్వసమగ్ర శక్తిమంతమైన కావ్యంగా "విషాదభారతం" రూపొందలేక పోయిందనే చింత కలుగుతోంది.

ఇదే సందర్భంలో గజ్జల మల్లారెడ్డి జ్ఞాపకంరాకమానడు. అతనికి వర్తమాన కిష పరిస్థితులపై మీకన్న తక్కువ కసి ఉన్నదని ఎవరూ అనలేరు. అయితే అతని గేయాలలోఉన్న వ్యంగ్య వైభవం చమత్కారలోప అతనికి కావ్యత్వాలు కల్పిస్తున్నాయి. "[illegible] దే జయా మారుతోంది?" వంటి అనేక వాక్యాలద్వారా యిది రుజువు అవుతోంది. శ్రీ రమణారెడ్డి చెప్పినట్లు మీ గేయాలలో కారం, అంగారం దట్టించబడిన మాట వాస్తవమే! కాని అదే కావ్యదేహానికి సర్వాంగీణ ఆరోగ్యాన్ని ప్రసాదించలేదు. ఈ కావ్యంలో లేనివన్నీ చెప్పిన రమణారెడ్డి ఉన్నదంటున్న కవిత్వం ఏతావున, ఏవిధంగా వ్యంజితమయిందో చెప్పలేదు. "హృదయనిర్భరత్వం కవిత్వానికి కావలసిన ద్రవ్యం." నిజమే కానీ, హృదయ నిర్భరత్వం కల "రాజకీయోపన్యాసాలన్నీ కవిత్వాలవుతున్నాయా? పొయిట్రీ యీజ్ కమ్యూనికేటివ్, బట్ ఆల్ కమ్యూనికేషన్ యీజ్ నో పొయిట్రీ. - అని తేల్చిన సుప్రసిద్ధ మార్క్సిస్టు కళా సాహిత్య విమర్శకుడు 'సిడ్నీ ఫింకిల్ స్టీన్' సూక్తి యిక్కడ స్మరణీయం కాదా!! "కవిత్వానికి కావలసింది [illegible] హృదయానుభూతి. దానిని పాఠకునికి చేరవెయ్యగలిగితేనాటు 'కవి' శబ్దం సార్థకమయి నట్టే" ఎట్లా? ఈ కవి శబ్ద సార్థకతకు, ఈ చేరవేయడమనే కార్యం ఏ విధంగా జరిగిందనే మీమాంసతో పనేలేదా? "ఈ కావ్య కర్తని మెచ్చుకోకుండాఉండటం ఆత్మద్రోహమే కాక స్వజాతి జనులకు ద్రోహమని నా మట్టుకు నే ననుకుంటున్నాను" అని రమణారెడ్డి స్వాత్మకంగా చెప్పుకుంటున్నవే పరాత్మకమైన శాపాన్ని కూడా పంపిందాడు. ఆ శాపం తగులుతుందేమో నన్న భయంతో అమూలాగ్రంగా ఈ కావ్యాన్ని మెచ్చుకుని, ఆత్మవంచన చేసుకోలేను. నేను అసాధ మస్తకంగా ఈ కావ్యాన్ని మెచ్చుకోనంత మాత్రాన మీరుకూడా రమణారెడ్డి మాటలతో [illegible] వర్గంలో జమకట్టరనే విశ్వాసం నాకుంది.

ఈ కృతిలో కృతికర్తని అభ్యస్తిన కవిగా నిల్పే వాక్యాలులేకపోలేదు. '[illegible] లాంటి నరుడు తెరచాడు కవిత్వ త్రినేత్రం" 'ఆధునిక ప్రజాస్వామ్యం ఒక ప్రాస్టిట్యూట్. ఓటు దాని గేటులు తెరిచే రేటు.' 'ఓటు ప్రభుత్వ సీటుకోసోటు చేసుకున్న [illegible] వ్యతిరేకమైన చట్టబద్ధమైన తిరుగుబాటు" వంటివి ఉన్నాయి. కాని అట్టివి తక్కువ కావటంతో ఈ కృతి పల్చబడింది. కవితా గుణాన్ని సమగ్రంగా సాధించలేకపోయింది. కనుకనే శక్తిమంత మయిన వచన కృతిగా మాత్రమే రూపొందింది.

— వై. దాంయ్య

4

మిత్రమా! ఈలేఖ ముగిస్తూ ఒక్కమాట చెప్పనీయండి: మీ [illegible] నాకెంతో గౌరవం ఉంది. బెజవాడలో జరిగిన సారస్వత సభలలో మీతోగడిపిన సత్ [illegible] నేను మరచిపోలేను. ఈ విషయంకూడా గతంలో మన మధ్యసాగిన లేఖలలో వ్యక్తమవుతూ వుంటుంది. కాని నాకు కలుగుతున్న అసంతృప్తి యీనాటిది ఒక్కటే. [illegible] కవితా ప్రక్రియను చేపట్టగలిగినంత న్యాయం చేయలేకపోయినట్లే కనుకనే ఇంతవిపులంగా ఈ లేఖ రాయాల్సి వచ్చింది. నాయీ అభిప్రాయాలు [illegible] హృదయంలో వెలువరిస్తున్నాను. [illegible]

సేల్ నోటిఫికేషన్

దిగువ తెలియపర్చబడిన యీ శాఖకు చెందిన ప్లాంట్లు 4-1-1966 తేదీన ఉదయం 11 గంటలకు అసిస్టెంటు ఇంజనీరు (ఆర్ & బి), టి & యం డివిజన్, విజయవాడవారిచే వారి ఆఫీసు ఆవరణలో బహిరంగ వేలములో అమ్మబడును.

ప్రతిప్లాంటుకు ఎదురుగా తెలియపర్చబడిన మొత్తమునకు ప్రభుత్వపాట ప్రారంభించబడును. బహిరంగ వేలములో పాల్గొనదలచిన పాటదారు పాటమొత్తములో 1/4 వంతు డిపాజిటుగా చెల్లించవలయును. ఎన్నిక కాని పాటదార్ల డిపాజిటు మొత్తము, పాట పూర్తి అయిన వెంటనే తిరిగి యివ్వబడును.

బహిరంగ పరిశీలనార్థము ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఉదయం 10-30 నుండి సాయంత్రం 5 గంటలవరకు ప్లాంటు తెరచి వుంచబడును.

ఎన్నికకాబడిన పాటదారు అమ్మకము నిశ్చయమైన తర్వాత, తెలియపర్చబడిన 30 రోజులలోగా మిగతా వంతు పాట మొత్తం చెల్లించవలయును.

ఎ. పి. డబ్ల్యు. 'డి' కోడుయొక్క అనుబంధం X ప్రకారం యితర అన్ని అమ్మకపు షరతులు నోటీసులోను [illegible] అసిస్టెంటు యింజనీరు (ఆర్. & బి.), టి. & ఎమ్. వారి ఆఫీసులోను చూడవచ్చును.

వరుస నెం	ప్లాంటు వివరము	ప్రభుత్వ పాట మొత్తము రూ.	పాటమొత్తములో 1/4 వంతు చెల్లించవలసిన ధరావత్తు రూ.
1.	ఫోర్డు లారీ A. P. K. 3533	500/-	125/-
2.	డాన్సన్ సముద్రపు బోటు ఇంజను నెం. 774336	100/-	25/-
3.	ఫోర్డు లారీ A. P. W. 2105	500/-	125/-
4.	ఫోర్డు లారీ A. P. W 87	500/-	125/-
5.	హూబార్ డీసెల్ రోలర్ నెం 2573	1 000/-	250/-
6.	ఫోర్డు లారీ A. P. G. 3633	500/-	125/-
7.	ఫోర్డు లారీ A. P. G. 4303	500/-	125/-

(సం.) యస్. యస్. శాస్త్రి
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్. & బి.)
విజయవాడ.

నా హీరో
[5 వ పుట తరువాయి]

న్యాయం పొందని మిత్రుడైన వాడూ, శత్రువునైనవాడూ అంగీకరించక తప్పలేదు, రైతులకు భూమి కావాలి. పోయిన పొలాలను మరలా రాబట్టుకోవాలి. ఒకవైపు కొందరువ్యక్తులు రైతులకురాజకీయ సంబంధమైన పుస్తకాలు వేస్తున్నారు. తీసుకున్న భూమికి బదులుగా దాని విలువకు పది రెట్లు నష్టపరిహారం కోరుతున్నారు. భారతదేశంలో నివసించే ప్రతి రైతు పది తరాలలోనూ ఆ నష్టపరిహారాన్ని చెల్లించలేడు. మరో వైపు శ్రీ వినోబా భావేగారున్నారు. వారు భూదానోద్యమం నడుపుతున్నారు. భూమిని దానంగా యిమ్మంటున్నారు. రైతుసమస్యలు దానధర్మాలతో పరిష్కారమయ్యేవైతే యేనాడో పరిష్కరింపబడేవి. ఒక వ్యక్తి యెంత వరకు దానం చేయగలడు? తనకు కష్టమూ నష్టమూ కలగనంత ప్రమాణంలో దానం చేయగలడు. దానం చేసేవాడు ఎప్పుడు తనకు నచ్చకపోతే అప్పుడే చేతులు వెనక్కు లాక్కుంటాడు.

"పొలాలు మేల్కొన్నప్పుడు" విప్లవ చైతన్యం గల రైతుల కథ. నిత్యం చెమటోడ్చి పనిచేసే రైతుల కథ. జాగీరుదారులూ, జమీందారులూ జరుపుతున్న అన్యాయాలనూ, అక్రమాలనూ, దౌర్జన్యాలనూ, చిత్రహింసలనూ ప్రతిఘటించడానికి రొమ్ము విరిచి నిలబడిన రైతులకథ. తమ భూములను కాపాడుకోవడానికి ప్రాణాలనుసైతం లక్ష్యపెట్టక తెగించిపోరాడిన తెలుగు రైతులకథ. ఎక్కడున్నా కష్టజీవులందరూ ఒకటే. రైతులూ, కూలీలూ పొలాలలో కష్టపడతారు, కార్మికులు కార్ఖానాలలో కష్టపడతారు. ఎక్కడవున్నా శ్రమజీవులందరూ ఒకటే. అందుచేతనే పట్టణాలలోవుండే కార్మికవర్గంయొక్క సహాయ సానుభూతులనూ, నాయకత్వాన్ని స్వీకరించడానికి వ్యవసాయ కార్మికులు వెనకాడలేదు. పట్టణాలనూ, పల్లెలనూ భేద భావంతో చూస్తున్న అధికారులలో కల్పించే ద్వేషభావం శ్రమజీవుల్లో కనబడదు. రైతులు మేల్కొన్నారు. సంఘటిత శక్తిని ప్రదర్శిస్తున్నారు. నాగలి పట్టడమే కాదు. పుస్తకాలుకూడా పట్టదలచుకున్నారు. చదువ దలచుకున్నారు. ప్రేమించ దలచుకున్నారు. సభ్యతలోనూ, సంస్కృతిలోనూ సంపన్నులు కాదలచుకున్నారు. వారు ఒకరి వద్ద నుండి దానం కోరడంలేదు. వారంటున్నారు, "పూర్వం నుంచీ యీ భూమి మాది. మేము దీని మీద చెమటోడ్చాము. ఈ భూమిలో పంటలు పండించాము. ఈ శ్రమతోనే ప్రపంచమంతా నడుస్తున్నది. మాభూములను జాగీరుదారులూ, జమీందారులూ అపహరించారు. ఈనాడు మాభూములను మేము స్వాధీనపరచుకొనడానికి పోరాడుతున్నాము. మా భూమి నే మాకు దానంగా యిస్తామని చెపుతున్నారు. ఇదే భావన వుంటే యీ దోపిడి దొంగలను దానాలు చేయించాలి. వీళ్ళు మహా యిస్తే మాభూమిలో యేకొద్ది భాగాన్నో దానంగా యివ్వగలరు. ఆ కొద్ది భాగమైనా మావద్ద కొద్దికాలమే వుంటుంది. వడ్డీకొడ్డీ పెంచి ఆకాస్తా వడ్డీ వ్యాపారి హరిస్తాడు. ఆ భూమి మావద్ద యెక్కువ కాలంలో వుండనే వుండదు.

ఆ భూమిని రైతులవద్దనుంచి అప్పుల వాళ్ళు కట్టుకుంటారు. ఆ భూమి వారివద్ద నుంచి పెద్దపెద్ద షావుకార్లవద్దకు పోతుంది. వారివద్దనుంచి జమీందార్లదగ్గరకు జారిపోతుంది. ఈనాటి ఆర్థిక వ్యవస్థయొక్క నియమమే యిది.

"పొలాలు మేల్కొన్నప్పుడు" మేల్కొన్న రైతులకథ. ఘటనాస్థలం ఆంధ్రదేశం. ఈ కథను రూపొందించడంలో రైతు ఉద్యమాలలోనూ, దానికి సంబంధించిన సాంస్కృతిక రంగాలలోనూ పనిచేస్తున్న మిత్రుల సహాయం తో లభించింది.

పరిస్థితులన్నీ ప్రతికూలంగా వుండటంచేత యీ ప్రతిపాదనోద్యమానికి సంబంధించిన సాహిత్య [illegible] కాలేదు. తెలుగుభాషలో కవిగా, నాటకకర్తగా ప్రసిద్ధికెక్కిన మిత్రులు వాసిరెడ్డి భాస్కరరావు ద్వారా చాలా విషయాలు సేకరించాను. ఈనవలలోనాయకుని 'రాఘవరావు' అని పేరుపెట్టాను. అతడు వ్యవసాయకూలీ కావడంచేత అతనికి 'రాఘవరావు' లాంటి మంచిపేరు వుండదని. వ్యవసాయ కూలీలపేర్లు రాములూ, సోములూ, యల్లడూ, పుల్లడూ, రంగడూ, లింగడూ లాంటి పేర్లు వుంటాయనీ మిత్రులు భాస్కరరావు నాతో అన్నారు. నిజమే 'రాఘవరావు' అనేది రాజపుత్ర నామం. అందులో రాజదర్పం వుంది. రఘుపతి రాఘవుడంటే మన శ్రీరామచంద్రుడే.

అందుచేత నేను కూడా దానిని ఆలోచించాను. ఆ పేరు పెట్టాలనే పెట్టాను. నా క్రొత్త హీరోకు క్రొత్తపేరు పెట్టాలనే పెట్టాను. రైతుల పొలాలను అపహరించిన దోపిడి దొంగలు వారికున్న మంచిమంచి పేర్లనుకూడా అపహరించారు. ఈ నాడు రైతు భూమికోసం పోరాడుతున్నాడు. పోయిన పొలాన్ని మరలా పొందబోతున్నాడు పోయిన పేర్లను కూడా మళ్ళీ రాబట్టుకోవాలి.

అందుచేతనే నాహీరో పేరు "రాఘవరావు".

ఈ నాతడు వ్యవసాయ కూలీ రాఘవుడు. కాని రేపు అతడే "రఘుపతి రాఘవ రాజారామ్" కాగలడు.

"పొలాలు మేల్కొన్నప్పుడు" నేను అందిస్తున్న రేపటి కథ. ఇప్పటికి నేను అందులో ఒక భాగం మాత్రమే చూశాను. ఇంకా చాలా చూడాలని, వ్రాయాలనే అభిలషిస్తున్నాను.

—కిషన్ చందర్

[illegible] ఈ కృతిని నాకు చదువు [illegible] అవకాశాల్ని నాకు కల్పించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

(ఈ వ్యాసము [illegible] కొంత, వరంగల్ వారి '[illegible]' [illegible] (నవంబరు)లో ప్రచురితమైనది.)

బలేబలే నేతలార!

బలేబలే నేతలార! 'కిలే' పలుకు పెదలార!
ఏ సేవనియ్యది? వివరించుడు వినిపించుడు
వాల్ స్ట్రీట్ నియమమా? వాషింగ్టన్ కేంద్రమా? ॥బ॥
స్వేచ్ఛననాన్ని పలుకుచుండు, 'స్వీట్ స్వీట్' లెక్చరిచ్చు
ఎదురు కొంచెమాడినా, ఎదరుబెట్టి నెంచుచుండు
కీలుబొమ్మగాళ్ళనిల్పి, కీలకంబు చేతబట్టు
మోజువిడని పెదలార! బూజు దులిపి కానరయ్య ॥బ॥
వాలానికిచుట్టి మనను, నాటంగా త్రిప్పగలరు
పి. యల్. ప్లానులతో, పిచ్చిపిచ్చి షరతులతో
పిప్పియంచె సొరపుంచు ఒప్పించగ జూచినారు,
మేపినారు వర్గాలను, లేపినారు తర్కాలను
ఊపినారు మెడనుబట్టి, చూపినారు వ్యూహాలను.
తొణకలేదు ప్రజలశక్తి [illegible]నారు ధనస్వాములు ॥బ॥
[illegible] 'ఫేబ'వగా, దువ్వినారు దుర్వసులిక
ఆసియా ఖండాలలో అదిగదిగో మహాజ్యోతి
ఆగబోను ఆగలేదు, సామ్రాజ్యపు తిమిరమ్ముల
పెట్టుబడి రాజ్యాలకు, కట్టుబడి మనముండలేము
ఎదుగుచున్న దేశాల పడుగుపేకలందు నొక వీరభూమి
వైదేశిక వైఖరులకు వైముఖ్యపు వర్తనతో
అరుణకాంతి చూడలేక, అరులగొల్చు 'అధికులార' ॥బలే బలే॥

కొండాలి ఉమామహేశ్వర భాగవతార్

యూనియన్ నిధులను దోచుకుతిన్న అమెరికన్ కార్మిక నాయకుడు డేవిడ్ బెక్ పతనం

అమెరికన్ కార్మికునికి డేవిడ్ దేంయర్ బెక్ ఆప్తమిత్రుడు. అతడు అమెరికాలో అధికారం చెలాయించిన వాడని కూడా చెప్పవచ్చు. అతడు అమెరికాలోని రోడ్ రవాణా కార్మికులు, గొడౌన్ పనివారు, మొదలగువారితో కూడిన కార్మిక సంఘ నాయకుడుగా అంతర్జాతీయ ఖ్యాతి గాంచినవాడు. అతడు రోడ్డు ట్రాన్స్‌పోర్టు లోని 14,00,000 మంది కార్మికులకు నాయకత్వం వహించాడు. [illegible] గలిగి కదిలే బండిమీద వుండేవాడు అతని సహ సభ్యుడే.

అతడి బలాధిక్యత జాతి గుర్తింపు కూడా పొందింది. అతడు ప్రభుత్వ భవనాలకి నిరాటంకంగా పోయి అధ్యక్షునితో కరచాలనం చేయగలిగేవాడు. ఉభయ పార్టీల పారమెంటు సభ్యులతోను విందులు ఆరగించేవాడు. గుత్త పెట్టుబడి దార్లు యితడిని విపరీతమైన పొగడ్తలతో ముంచెత్తేవారు. వారి అభిప్రాయాలు ఏమైనా బహిరంగంగా అతనియెడల అత్యధిక శ్రద్ధ కనబరచేవారు.

నైగల్ గే

అతడికి వారు యిచ్చిన బిరుదులన్నిటిలో '[illegible]' అనేది ప్రధానమైనది. అతడు పరిశ్రమాధిపతుల దుస్తులలో రాజసం ఒలకబోస్తుండేవాడు. సంవత్సరానికి 50,000 డాలర్ల వేతనంతో అద్భుతమైన జీవితం గడిపేవాడు. 85,000 డాలర్ల మూల్యం చెల్లించబడిన 16747 నెంబరుగల "లేక్ షోర్ షికార్" వెళుతుండేవాడు. గుత్తవ్యాపారులు చాలామంది అతనికి [illegible]. పై మొఖానికి రెండురెట్లు చెల్లించినా యితడు లభ్యమయ్యేవాడు. అతని భాగ్య నిలయాలు [illegible]. డాన్సురూములు ఉన్నాయి. దాని పక్కనే జలపాతం, వేడినీళ్ళ యీత తటాకం ఉన్నాయి.

డేవిడ్ బెక్ యీ భోగభాగ్యాలతో తులతూగే స్థితికి రావడానికి చాలా ఓర్పుతో కృషి చేశాడు. మొదట్లో లాండ్రీ వాన్ను నడిపే యితడు, దానిని విడిచిపెట్టి 30 సంవత్సరాలు ట్రాక్కులను అద్దెకివ్వడంలో గడిపాడు.

కార్మికులలో, తాను ప్రత్యేకంగా నిర్మించిన దళాల సహాయంతో, ముప్ఫయి సంవత్సరాల వయస్సు నాటికే, పశ్చిమతీర రవాణా కార్మికులలో ప్రబలమైన శక్తిగా యితడు పైకి వచ్చాడు.

అయితే దేశమంతటిలోకి నాయకత్వస్థానానికి కొంతకాలం వేచిఉండవలసి వచ్చింది, దానికి కారణం అంతకు పూర్వం 45 సంవత్సరాలనుండి కార్మిక సంఘాధ్యక్షుడుగా ఉన్న డాన్ టోబిన్ అనే అతడు యితనికి ఆటంకమయ్యాడు. చివరకు 1952 లో డాన్ టోబిన్, డేవిడ్ బెక్‌ను తన వారసునిగా ప్రకటిస్తూ "అతని జీవితంలో చిన్న మచ్చకూడా లేదు. అతని అంతరాత్మ దేవుని దృష్టిలో ప్రకాశమానంగా మెరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను." అని శ్లాఘించాడు. ఏది ఏమైనప్పటికి బెక్ అధికారం అతని వ్రేలిపైనున్న మూడు మణులతో ప్రకాశిస్తున్న ఉంగరంవలె మానవుల కళ్ళలో మెరిసిపోతూ వుండేది.

బెక్ జీవితంలో ఘనకార్యాలు కూడా కొన్ని ఉన్నాయి. అతడు యూనియన్ సభ్యత్వం 40% పెంచాడు బ్యాంకులో డబ్బు నిల్వ 3,50,00,000 డాలర్లకు పెంచాడు. అతని శక్తివల్ల పనివారు చాలా లాభాలను పొందారు. వారి జీవితాలు బాగుపడ్డాయి. నెపోలియన్ అంత మహోన్నత స్థాయికి పోయిన బెక్. యూనియన్ వ్యవహారాల నిర్వహణలో సభ్యులు నోరెత్తకుండా వారి గొంతులు నొక్కివేశాడు, వారికెట్టి హక్కులు లేకుండా చేశాడు. ఇంతటి నిరంకుశాధికారం ఇతనిలో పరిపూర్ణమైన అవినీతి, లంచగొండి తనాలకు దారితీసింది.

ఈ బెక్ వ్యవహారాలు క్రమేపీ బయట పడ్డాయి. పరిశోధనలకోసం నియమించబడ్డ అమెరికా సెనేట్ శాశ్వత సబ్ కమిటీకి [illegible] దాదాపు 31 సంవత్సరాల వయస్సుగల రాబర్ట్ కెన్నెడీ ఆఫీసుకు ఒక రోజున ఒక పత్రికా రిపోర్టరు వెళ్లాడు. కెన్నడీని యూనియన్ నాయకుల వ్యవహారాలు తెలుపవలసిందిగా కోరాడు.

కెన్నడీ పరిశీలించాడు ఇది చాలా పెద్దపని. కెన్నడీకి యీ పరిశోధనా కార్యక్రమం నిర్వహించడానికి సెనేట్ 3,50 000 డాలర్లను 45 గురు సుశిక్షితులైన పరిశోధకులను ఇచ్చింది. ఇది చాలా పెద్ద శ్రమతో కూడుకున్న వ్యవహారం.

పరిశోధనానంతరం ఈ పరిశోధకులజట్టు బెక్ 3,20,000 డాలర్ల యూనియన్ నిధులను మ్రింగివేసినట్టు 52 ఉదంతాలను బయట పెట్టారు. వారుబయటపెట్టిన విషయాలలో బెక్ కార్మిక నాయకుడుగాను, పెట్టుబడిదారుగాను కూడా ఎలా ద్వంద్వపాత్ర గలిగియున్నదీ తెలియచేశారు.

అతడు యూనియన్ నిధులతో ఎస్టేట్లు కొనడం, వాటిని తిరిగి లాభానికి అమ్మి ఆ లాభాలను స్వాహా చేయడం. [illegible], ఒక గ్యారేజి యజమానిగా వుండి యూనియన్‌కు 1,65,000 డాలర్ల విలువచేసే సర్వీసింగ్ చేయడం వస్తువుల నమ్మడం చేశాడు. తన కుటుంబానికి చెందిన షాపు నుండే యూనియన్ పర్నిచర్ కొనేవాడు. బెక్ కు [illegible] ఉపాధ్యక్షుడుగా ఉన్న సాధారణ కంపెనీలో ఒక [illegible] బీమా వర్కర్లకు తగ్గింపు రేటుకు ఇన్సూరెన్స్ ఏర్పాటుచేశాడు. ఈ సాకుతో బెక్ కొడుకును ఆ కంపెనీకి అధ్యక్షుడుగా చేయతలపెట్టాడు. అయితే కంపెనీలో యితడు దీనికి వ్యతిరేకించాడు. దానిపై యూనియన్ సభ్యులు యీ కంపెనీ [illegible] నిరాకరించారని వార్త వెంటనే వచ్చింది. దానితో బెక్ కొడుకు అధ్యక్షుడైపోయాడు. అన్నిటికన్న [illegible] లెహిస్ యొక్క విషాదగాథ, యూనియన్ సభ్యుల యొక్క శ్రమలన్నిటినీ తొలగించింది. ఆమె భర్త యూనియన్ [illegible] వుండేవాడు. అతడు చనిపోయినపుడు యూనియన్ సభ్యులు 80,000 డాలర్ల నిధి ప్రోగుచేశారు. ఈ నిధికి బెక్ ధర్మకర్త అయ్యాడు. ఈ డబ్బు ఆవిడకు వడ్డీకి యివ్వడానికి బదులు ఒక ఎస్టేట్ కొనడానికి వినియోగించాడు. ఈ ఎస్టేటు అమ్మడంలో వచ్చిన లాభ 11000 డాలర్లలో బెక్ కు భాగంవుంది. బెక్ యింటి నిర్మాణం విషయంలో యూనియన్ నిధులు వాడుకున్నాడు. నిర్మించిన కొన్ని సంవత్సరాలకు ఆ యిల్లు యూనియన్ కే 163 000 డాలర్లకు అమ్మాడు. ఆ దఫావేజులో బెక్ ఆ యింట్లో తన జీవితాంతం అద్దెలేకుండా నివసించే హక్కు ఉంచుకున్నాడు.

ఒక బ్రెయిలర్ కంపెనీనుండి 2,00,000 డాలర్ల అప్పు తీసుకున్నాడు. ఇదివరకు యీ కంపెనీకి యూనియన్ నిధులనుండి 15,00,000 డాలర్ల బెక్ అప్పు యిచ్చాడు.

అయితే ఆ డబ్బు తీర్చవలసి వచ్చేసరికి [illegible] 00,000 డాలర్లు యూనియన్ అకౌంటులో జమ కట్టివేశానని చెప్పి తిరిగి అప్పు కావాలన్నాడు. ఈ విధంగా యింకా అనేక ఉదంతాలున్నాయి.

ఇతడిని సెనేటులో [illegible] ప్రశ్నలడిగారు సెనేట్ సబ్‌కమిటీ వారు అతడిని పిలిపించారు. ప్రశ్నలకు జవాబు యిస్తే, తాను నేరస్థుడని రుజువవుతుందనే కారణంతో జవాబు యివ్వ నిరాకరించాడు. రాజ్యాంగానికి 5 వ అమెండ్‌మెంటు ప్రకారం జవాబు చెప్పకుండా వుండడానికి హక్కు వుందన్నాడు. 200 సార్లు యీ విధంగా జవాబు యివ్వడానికి తిరస్కరించాడు. యూనియన్ సభ్యులమైన తన నిధులను గురించి అడిగిన ప్రశ్నలకు కూడా జవాబివ్వ నిరాకరించాడు. మొత్తంమీద ఏ ప్రశ్నకూ జవాబివ్వలేదు. అయితే ఈ విషయాలన్నింటిని వివరించి చెప్పిన సాక్షులున్నారు.

అతడు పరారీకుండా వుండడం కూడా అతనిని కాపాడలేకపోయింది.

తరువాత జరిగిన యూనియన్ ఎన్నికల్లో బెక్ పోటీచేయలేదు అయినా అతడు భోగభాగ్యాలు అనుభవించడానికి కావలసిన సంపదనంతా కూడబెట్టుకున్నాడు. అందువల్ల ఏది ఎట్లాపోయినా అతనికి దిగులులేదు.

అయితే అతనికి అవి అనుభవించడానికి స్వేచ్ఛ మాత్రం లేకుండా పోయింది.

అతనికి యూనియన్ నిధులు హరించినందుకు కోర్టువారు 15 సంవత్సరాల శిక్ష విధించారు. దీనిపై అతడు అపీలు చేస్తుండగానే, ఇన్కంటాక్స్ ఎగవేసినందుకు 5 సంవత్సరాల శిక్ష విధించారు. ఈ కేసులో తీర్పు చెప్పిన జడ్జి. తనకు సహాయపడిన జూరీకి జాతి అంతటి తరఫున ధన్యవాదాలర్పిస్తూ, నేరస్థుని హక్కులేని దురా[illegible] వర్కర్లను [illegible]న్నాడు.

ఏ కాకి


—రెడ్డిపోయిన

సైనికుని భార్య
(5 వ పుట తరువాయి)

అమ్మా తనను [illegible] భావ్యతో, అనాధ్యత కోసం రేపు ఏ దెబ్బనైనా [illegible] తను దుఃఖాన్ని దిగమింగి కార్యంలోకి చూస్తూ బ్రతకాలి. [illegible] అనవి సైనికులవల్ల, తల్లిదండ్రులే నాశనమైనా, అయినా కొన్ని పట్టణాలు, అనేకమైన ఫ్యాక్టరీలు ధ్వంసమైనా మనుష్యులను [illegible] ఈ [illegible] మళ్ళీ నిలదొక్కుకొనే ఉంటాయి. ప్రేమ ఎప్పుడు తీసుకు రండి అంటుంది' తనకేమిటో చెడు ఆలోచనలు వస్తున్నాయి. అయినా తనలో వీరమాత వీరపుత్రుల రక్తం ప్రవహిస్తోంది. కన్నతల్లికన్నా మిన్నయై ప్రపంచానికే "శాంతి, కాంతి" ఇచ్చే భారతి మాతకోసం, తన తనవారిని యింకా తన సర్వస్వము పణానికి తను సిద్ధమే. ఈభావం కలిగేక కొంత ప్రశాంతత కలిగింది. ఇంక ఒంటరిగా వుండలేదు. నాలుగు రోజులలో [illegible] వెళ్ళిపోదా మనుకుంది. మామయ్యకు, అమ్మకు వాళ్ళకి అయన కబురు ఏమైని తెలిసిందేమో. తన స్థితి [illegible] అయిన అక్కడిదేరా యున్నారు ప్రభుత్వానికి. సందేహాలలోనే మగత నిద్ర పట్టింది.

నిద్రలో ఎవరో తలుపు కొట్టిన చప్పుడు కళ్ళునులుపుకొంటూ తలుపు తీయగానే అమ్మా మామయ్యలనుచూసింది. వాళ్ళ మొహానా కత్తి వేటుకు నెత్తురుచుక్క లేదు. తనని చూస్తూనే అమ్మ, కౌగలించుకొని బావురుమంది. మామయ్య చాటుగా కళ్ళు తుడుచుకుంటూ "అంతా అయి పోయింది తల్లీ. భగవంతుడు ఈ కడుపుకోతాన్ని అనుభవించమని మమ్మల్ని దీర్ఘాయువుల్ని చేశాడని" అ కోస్తున్నాడు. ఇన్నాళ్ళు బట్టి ఏ క్షణాన్ని తలచుకొని భయపడిందో అ క్షణం రానే వచ్చింది. "మానవుడు ఆపదని ఊహించుకొని భయపడంలోనే ఎక్కువబాధను అనుభవించేవాడు. భయపడిన ఆ క్షణం నిజంగా [illegible] కూడా కంట్లో నీళ్ళుండవు" ప్రపంచమంతా స్తంభించి నట్లు శూన్యం. తలలో ఏదో చప్పుడు బాధ. కాలపురుషుడు వేయి గొంతుకలతో ఆహా! యుద్ధం!! మృత్యువు!!! దాహం!! రక్త దాహం!! అంటూ వికటాట్టహాసం చేస్తున్నాడు. వికలాంగులైన సైనికుల హాహాకారాలు వారి తల్లుల భార్యల ఆక్రందనాలు [illegible] వారి [illegible] చేయరు. [illegible] ఉంటాయి. పూర్వం ఒక రాజు [illegible] ఉన్మాదలో మునిగి తన సైన్యం శత్రువులు, [illegible] కాని ఈనాడు నిరక్షర కార్మికులు, వృద్ధులు, పిల్లలు, పల్లె వాసులు, పట్టణ వాసులు, అందరు ఒక దాంట్లో [illegible] ఎప్పుడో రానున్న ప్రళయాన్ని ఇప్పుడే చూస్తున్నారు! ప్రపంచయుద్ధం, తరువాత "శాంతి శాంతి", [illegible] ప్రపంచయుద్ధంలోని మామూలు [illegible] కొంత గోడుతో [illegible] సామ్రాజ్య వాదులు, యుద్ధోన్మాదులు ఈ కక్షలు, [illegible] ప్రశ్నిస్తున్నారు. [illegible] ప్రపంచ ప్రజల 'విశ్వశాంతి కావాలన్న' ఘోషలో అణగి పోయింది. [illegible] తను కళ్ళు తెరచి చూసేసరికి తనయిల్లూ అంతటా పాడైన ఇంటావె. పక్కింటి పిన్నిగారు అందరూ '[illegible]! అమ్మ చూడు, ఇలాంటప్పుడే ధైర్యం తెచ్చుకోవాలి. నువ్వే అలా ఏడుస్తూంటే, పిల్లాడు చూడు ఎలా బెంబేలుపడి పోతున్నాడో అయినా ఈ ప్రపంచములో ఎవరికి ఎవరు? శరీరాలు పుటుకగిటుక మానవు. అయ్యొన్నాయని లేక పోతే ఏదో వంక నిమ్మత్యువు ఎత్తుకు వెళ్తుంది" అని బోధిస్తున్నారు. బావ అన్న అభయమాటలు "నీవు నా గుడిలో దేవతవై [illegible] బాబునువీరుడుగా తయారు చేస్తానని మాటఇవ్వు." అన్న పలుకులు తనని మరణించడానికి వీలులేదు అంటున్నాయి. ఇక తల్లిదండ్రి నీవే అంటున్నాడు ఎవరో వెనుకనుంచి. [illegible] కాంతట, అలాంటికాంతి నిజంగా ప్రపంచానికివస్తుందా? క్రమంగా సామూహిక నర్తనం తన బండిలో [illegible] యాంత్రికంగా జరిగిపోయాయి. ఈ భూగోళంలోని ప్రజలేనా. యుద్ధాలుపేరిట తమపై తామే చంపుకుంటారు. లేకపోగా పోను ఇంతేనా? బాబు బంధమే తనకు లేక పోతే తన భర్తను హతమార్చిన "ఆ పాక్ మూకలను" తను చీల్చి చెండాడకపోయేదా? దుష్టులను అస్త్రప్రయోగంద్వారానే బుద్ధిచెప్పాలి దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడానికి తాను,ధనాలను తృణప్రాయంగా త్యజించాలి. భావితరాల సుఖ శాంతుల కోసం తాము ఈ త్యాగం చేయక తప్పదు. ఈనాడు బాబుని [illegible] నుంచి వీరుని క్రింద తయారు చేయ్యాలనే తన దీక్ష. అందుకోసం తను ఈ దుర్భర వైధవ్యాన్ని భరించాలి. వేలాది తనలాంటి అభాగ్యుల ఆర్తనాదాలలోంచే ఉదయించేదనుకుంటే కాంతి ఈ భువిని.

గ్రంథ పరిచయం

తెలుగా, ఆంధ్రమా?
వెల రు. 1.00

తెలుగు నుడి-నానుడి
వెల రు. 7-00

రచన చి. వ. బంగారయ్య - తెలుగు నానుడికూటమి. విజయవాడ.

వత్తు అక్షరాలు తెలుగు భాషలోలేనివని, పరాయి భాషలనుండి దిగుమతైనవని, కనుక ఆ అక్షరాలనువాడటం తెలుగును అపవిత్రం చేయటమేనని ఈ రచయిత భావన.

ఈ రెండు పుస్తకాలను చదవటమే కష్టం. చదివినా అర్థం చేసుకోవటం మరీ కష్టం. ఎందువల్లనంటే, ప్రతిలైనులో ఏదో ఒక కొత్త మాట, మనం ఏనాడూ వినవిమాట తగులుతూనే ఉంటుంది.

ఈ రచనద్వారా రచయిత ఏమిసాధించదలచుకున్నాడో దురూహ్యం.

అచ్చతెలుగును పునరుద్ధరించాలని ఆయన సంకల్పమైతే అది జరిగేదికాదు. అచ్చతెలుగు గ్రంథాలకంటె కూడా ఈ రచయితవాడిన అచ్చ తెలుగు మరీ విచిత్రమైనది. ఈ గ్రంథాలలో ప్రతిపాదించబడిన ఏ ఒక్క సిద్ధాంతమూ, వాదనకు నిలిచేది కాదు.

రచయిత మరొక గ్రంథము:

నలుపు చేసిన నేరమేమి?
వెల రు. 7-00

తెలుగువారి రంగు నలుపని. తెలుపురంగు వారంతా పరాయివారని ఇందులోని సిద్ధాంతము. రామాయణ, భారతాలనుండీ, పురాణాలనుండి ఏవేవో వుదాహరణ లిచ్చారు. ఆ ప్రదేశంలో కులాల పుట్టుకను గురించి వాదించిన సిద్ధాంతము ఇదే. వీరి దృష్టిలో మానవజాతి అంతా తెలుపు నలుపు జాతుల సంఘర్షణ. ఇది చాలా ప్రమాదకరమైన సిద్ధాంతం.

ఆర్య, అనార్య సిద్ధాంతాలను, బ్రాహ్మణ, బ్రాహ్మణేతర వాదాలను, ఉత్తరాది దక్షిణాది భేదాలను వింటూ వున్నాము. ఇప్పుడిదే కోవకు చెందిన తెలుపు నలుపు వాదనను రచయిత వినిపిస్తున్నారు. ద్రవిడమున్నేత్రక జగం బహుశా ఈ సిద్ధాంతాన్ని అంగీకరించవచ్చు.

ఆర్యవైశ్యులకు చెందిన కన్యక మాన సంరక్షణకై అప్పుడే ఉరికింది, కులదేవతగా రూపొందింది. ఆ కథకు ఈ రచయిత ఇచ్చిన వ్యాఖ్య ప్రత్యేకించి హాస్యాస్పదంగావుంది. ఏమాత్రం హేతువాదంఉన్న వ్యక్తియినా, ఇటి ఈ రచయిత ప్రతిపాదించిన వికృత సిద్ధాంతాలను ఆమోదించలేడు.

ఈ గ్రంథంలోనూ వత్తు అక్షరాలులేవు. కాని ఈ పుస్తకం చదవటంకూడా కష్టమే.

—బలరామమూర్తి

వెలుగు నీడలు
(గేయ సంపుటి)
పి. వి. రామనర్సయ్య
నేత [illegible] కార్యాలయం నారాయణగూడ - హైదరాబాద్ - 29.

సాహితీస్రవంతి

సీరియల్

నీలాంటి ఒకరు

తమిళం : జయకాంతన్

అనువాదం: "సాక్షి"

"ఇలా చూస్తూ" అంటూ మంచానికి పక్కగా చేయిపెట్టి చూపింది తంగం.

మనస్సు లేకపోయినా, కాదని, చెప్పటానికి సాధ్యపడక చూస్తున్నాడు చిట్టి.

కొంచెం నెమ్మదించి ఆమె తిరిగి క్షీణ స్వరంతో యిలా అంది:

"నీవు ఓర్పివచ్చటానికి ముందుగానే నా మానం పోయిందిరా... ఇదిగో చూడు. ఇది నీ చెల్లెలు! అవును - నీవుండిన కడుపులోనే నీలాగే పదిమాసాలు మోసి మిగిలిన రత్నమే. మొదట్లో నాలాంటి ఆడది కావటంచేత యెన్ని బాధలుపడవలసి వుంటుందో అని ఆలోచించాను... అయితే, నీలాంటి ఒక అన్న దానికి వున్నట్టయితే యిలా తయారై కష్టపడి వుండేదాన్నిగాదు. అందుచేతనే - నీ కోసం, కోసం విడిచిపెట్టాకే! మనలాంటి మనుషులను అదేనురా సొత్తు. రక్ష. నీవు పాపను చూస్తావుగదూ! ఇదుగో. నీ చెల్లెలు! ఏటిపోత మెరుగవిడిచి, మామీద పుట్టదే కోపంతో నన్ను చూసినట్లుగాక. నీవనుకున్న ప్రకారం. నీకిష్టం వచ్చినట్లు నడుచుకోరా నాన్నా... ఇది నా చెల్లెలు అని చెప్పుకోవటానికి సిగ్గుపడేదిగా ముందుకు తీసుకుని వస్తేనే, మామీద నీవు చూపుతూవచ్చిన కోపానికంతటికీ న్యాయం కలుగుతుంది" అంటూ కండ్లుమూసింది. దానిపేరు మౌనం తరువాత దగ్గరనే కూర్చుండి పసిపాపను చూస్తూవున్న చిట్టిని చూసి. 'సమాధాన' ధోరణిలో మందహాసం చేసింది తంగం.

"ఏమిటి, ఆలోచిస్తావా? నీ చెల్లెలిని పెంచుతావా?" అంటూ అడిగింది.

అప్పుడు పుట్టిన ఆ పసిగుడ్డుమీద, అది తన తోడబుట్టిన బిడ్డనో - తల్లిమీదనుంచే ప్రేమ తీరక మరో మార్గం లేకనో - అతని కొక విధమైన జాలి యేర్పడింది. ఆ శిశువును చూడగానే అతడికి చాల సానుభూతి యేర్పడింది. కన్నులుగూడ చెమ్మగిల్లాయి. ఒక నిట్టూర్పు విడిచాడు. ఆమె అడిగిన దానికి జవాబుగా తలమాత్రం ఆడించాడు చిట్టి.

మరునాడంతా ఆమె మూసిన కళ్ళను తెరువలేదు. రాత్రంతా అక్కడే వున్నాడు చిట్టి. హాస్పిటల్ వరండాలోని గడియారం తొమ్మిది కొట్టటానికి యింకా అయిదు నిమిషాలు తక్కువ...

వార్డులో తంగం మంచందగ్గరనుండి "అమ్మో. నా కూతురా" అంటున్న అన్నమ్మ ముసలికంఠాన్ని విని లేచి నడిచిన చిట్టి. "అమ్మో, చిట్టి!" అంటూ ముసలివి యేడ్పటం విని వార్డువేపు పరుగెత్తాడు.

15

తంగం కథ పూర్తయింది! అతడొక చెల్లెలికి అన్నయ్యాడు. తనచే అసహ్యించుకోబడి దూరంచేయబడిన తల్లి కోరికను అంగీకరించటంచే మాత్రమే గాదు. అందులో వాస్తవం వుండటంచేత, అది తన జీవితానికే అర్థంకావటంచేత ఆ భారాన్ని మోయటానికి తయారయ్యాడు చిట్టి.

ఆ భారం చేతుల్లో ఒక శిశువుగా కనిపించినప్పటికీ, అతని హృదయంలో ఒక ప్రపంచంలా భారమైంది... అయినప్పటికీ. అందులో పరితృప్తిని ఆనందాన్ని చూశాడు చిట్టి.

హాస్పటల్‌నుండి చేతుల్లో శిశువుతోను. అన్నమ్మ అవ్వతో రిక్షాలోవచ్చి అతడు యింటి దగ్గర దిగిన తరువాత, గుమ్మంలలో నిలుచుండి వున్న వారందరూ భోరున యేడ్చారు.

ఎదురింటి అలమేలు వెక్కి-వెక్కి యేడుస్తూ పరుగునవచ్చి, చిట్టిచేతుల్లోని శిశువు నందుకోవటానికి చేతులు చాపింది.

ఇంటిలోని ప్రతి వస్తువులోను తంగం యొక్క ప్రతిరూపం, ఆమె యిక లేదనే భావం కనిపించాయి.

అప్పుడు గూటిలోని ప్లాస్టిక్ దువ్వెన రెండుముక్కలు చిట్టికంటిలో పడ్డాయి.

అది విరిగిపోవడానికి గలకారణం, అది విరిగిపోయిన నాడు తంగం సింగారించుకొన్న రీతి, ఆటుతరువాత జరిగిన ఘటనలు — అన్నీ చిట్టి మనస్సులో ఒక్కొక్కటిగా కనిపించసాగాయి, ఇప్పుడు వాటన్నిటిని మర్చిపోయి ప్రస్తుతం తాను, తన చెల్లెలు మిగిలివున్నామనే విషయం తట్టగానే అతని మనసులో ఒక ప్రశాంతత యేర్పడింది. ఆ ప్రశాంతతకు అర్థం మాత్రం అతడికి అనూహ్యం...

ప్రాణం జడపదార్థంగాదు

జడపదార్థం విరిగితే ఒక పూరవస్తువు రెండు ముక్కలుగా మాత్రమే మారుతుంది. ఆ అణువు పూర్తిభాగం పగిలితే ఒక దాన్నుండి-అనేకంగానేకాదు. అనేక సంపూర్ణమైన భాగాలు తయారవుతాయి. అందుకు ఉదాహరణ అతడు. అతని చెల్లెలు.

తల్లిని ఏవగించుకొన్న కళ్ళనుండి కన్నీటి బిందువులు రాలాయి.

అతడిని ఓదార్చటానికి, ఆ శిశువుమీద ప్రేమను కురిపించటానికి, ఆ బిడ్డను పెంచడానికి ఆ వాడలో కాపుర ముండేవారు, ఒక్కొక్క సమయానికి ఒక్కొక్కరు చొప్పున పరుగెత్తుకుంటూ వచ్చేవారు.

ఏ కార్యమైతే తప్పని. నీచమని అందరిచేత చూడబడుతూ వచ్చిందో ఆ కార్య ఫలితమైన ఆ శిశువును యెవరూ ఏవగించుకో లేదంటే అందులో ఆశ్చర్యం యేమీ లేదు. అదేమానవత్వం. "ఈపసిపాప" నే ఇది...

ఇప్పుడు చిట్టి యింతకు పూర్వంలాగనే "స్వర్ణం బస్ ఫ్యాక్టరీ"లో ఉద్యోగంచేస్తూ, సాయంత్రం పూట నంబరులో చదువుకోవటం మొదలుపెట్టి ఒక నెలయింది.

ఈ ఒక నెలలోను కట్టియప్పన్‌కు గూడ అక్కడ చిట్టి "ఒకమాట"తో పని దొరికింది.

పగలంతా పని. సాయంత్రం చదువు. తక్కిన సమయాలలో ఆశిశువును యెలా పెంచాలనే ఆలోచన...

మానవుడు ముందుకు సాగటానికి ఆశపడటానికి, ప్రయత్నించటానికి యేదైనా ఒక ఆధారం వుండాలి. ఎందుకని ముందుకు సాగాలి, ఎవరికోరకని ముందుకు సాగాలి అని తెలుసుకొన్నప్పుడు వాటికి ఆధారభూతమైన తల్లిపోయిన తరువాత ఒక చెల్లెలువుంది అతడికి..

ఒకనెలగడచినతరువాత. ఒకనాటిరాత్రి...

వాడలోనివారందరూ పడుకొని నిద్రపోతున్న సమయంలో-ఆకస్మాత్తుగా-కలగనో. స్వప్నలోకంలో మనస్సులో బాధిస్తున్నకోరిక తను తట్టుకోలేకనో చిట్టి. "అమ్మా...!!... ఆ!" అని యేడుస్తూవుంటే. ఆడవారందరూ తల్లిలేని బిడ్డకి తల్లిలాగ పరుగెత్తుకొంటూ వచ్చి. "ఏమిరా. చిట్టీ! ఎందుకురా ఏడుస్తున్నావు?" అంటూ పరితాప హృదయాలతో అడగసాగారు.

వారిమధ్య దావమీద కూర్చుండివున్న చిటి కన్నీరు తుడుచుకొంటూ వెక్కి-వెక్కి యేడ్వ సాగాడు.

"ఏమిటిరా. నాయనా! ఎందుకని యేడుస్తున్నావు? పగలంతా కష్టపడి వచ్చాడు,పాపం! నిద్రపోరా నాన్నా!" అంటూ చిట్టిని పండుకొనబెట్టటానికి అన్నమ్మవ్వ ప్రయత్నించింది.

ముసలిదాన్ని ప్రేమతో తడుముతూ ఏడ్వ సాగాడు.

"అవ్వా... అవ్వా!—

"ఏమిటిరా బంగారం! ఎందుకేడుస్తున్నావు?"

"మా అమ్మ... అమ్మ అమ్మ జ్ఞాపకానికొచ్చిందవ్వా" అంటూ అతడు వెక్కి-వెక్కి యేడుస్తూ వుంటే. 'అమ్మోయ్‌కొడుకా!'అంటూ అలమేలుయేడుస్తూ,చిట్టినీపునుతడుముతూ అంది

"చిట్టినాయనా! నీ యమ్మ మాయమర్మ మెరుగని దేవతరా. ఆమెను తలుచుకొని హాయిగా నిద్రపో!"

చిట్టి తన తల్లికి మనస్సులో నమస్కరించి పూజించటానికి వెళ్ళేను దు లోపలికివెళ్ళి, ఉయ్యాలలోనున్న శిశువుపై గుడ్డ తొలగించి చూశాడు. గోడనున్న దీపపుకాంతి ఉయ్యాలలోని శిశువుపై ప్రసరించింది.

నిద్రపోతున్న శిశువు సుఖంలో - ఎవరినో చూసి అర్థపుష్టితో నవ్వుతున్నట్టుగా కనిపించిన ఆ నవ్వు. చిట్టి శరీరంలోనికి ప్రవహించి, రోమాంచితం చేసింది.

(సమాప్తం)

స్వీకారం

శ్రీ దుర్గా సప్తశతి
వెల 50 పైసలు
ఆర్యధర్మ ప్రచారక సంఘము,
విక్రమహాలు - రాజమండ్రి.

సియెట్ టైర్సు ఆఫ్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరుగా డా॥ అంగెలా టియార్టో, కర్మింథాయ్‌ల వివాహం యీమధ్య బొంబాయిలో జరిగినది.

కథానిక

సైనికుని భార్య స్వగతం

శ్రీమతి అడవికొలను పార్వతి

సముద్రం హోరుమంటూ ఘోషిస్తోంది. పెరిగిన కెరటాలు. నల్లరాతి బండల మీద నుంచి తెల్లగా నురుగులు కక్కుతూ జారి పడుతూంటే తమాషాగా ఉంది. కొందరు సరదాగా కెరటంలో కాళ్ళుపెట్టి ఆనందిస్తున్నారు. పిల్లలు మరికొందరు ఇసుకలలో ఆల్చిప్పలు ఏరుకొని పిచ్చిగూళ్ళు కట్టుకొని వినోదిస్తున్నారు. సుదూరాన దిగంత రేఖదగ్గర సముద్రము ఆకాశము కలిసిపోయినట్లు కానిస్తోంది. తనని చెలియలికట్టదగ్గర బంధించారనేమో సముద్రుడు అదే పనిగా ఘోష పెడుతున్నాడు. 'ప్రళయం అప్పుడు చూపిస్తాను నా శక్తి, ఇప్పటికి తిరిగి పోతాను.' అన్నట్టుగా దూసుకుగా వచ్చిన కెరటాలు మళ్ళీ వెనక్కి పోతున్నాయి. దూరాన కొండమీద లైటు వెలిగింది. సముద్రముమీద ఓడలనిండా దీపాలు. వెలిగి దూరాన్నుంచి చిన్నచిన్నగా కనిపిస్తున్నాయి. బెస్తవాళ్ళ నావలు తీరాన్నుంచి కాస్సేపు కనిపిస్తూ, కాస్సేపు జాడలేకుండాపోతూ మళ్ళీ వస్తున్నాయి. రివ్వుమని చలిగాలి వేస్తోంది. శారదకు ఆలోచిస్తూంటే. తన జీవితము నట్టనడి సముద్రానున్న నావ చందముగా ఉంది. ఏ క్షణాన్నైనా ఆ నావ మునిగిపోవచ్చు. యుద్ధములో సైనికుడుగా నున్న భర్త బ్రతుకుమీద తన జీవితము ఆధారపడియుంది. వీధిలో లైట్లు వెలగగానే తన మాంగల్యం ఒకసారి కళ్ళకు అద్దుకొని ఇంటికి బయలుదేరడానికి నడక వేగం హెచ్చించింది. ఎత్తు పల్లాలుగా యున్న ఈ విశాఖపట్టణము రోడ్డున నడవడం కష్టమే. ఆ మలుపు తిరగగానే ఇంటి రోడ్డు. అదే అన్నట్టి ఈ ఊరిలో ఏ ప్రక్క నుంచి చూసినా భయంకరంగా కన్పించే అన్నట్టి ఇంటిదగ్గరగోపి ఈ పాటికి. ఆడుకొని వచ్చివుంటాడు. శూన్యంగా ఉన్నయిల్లు చూస్తే లోపలికి వెళ్ళబుద్ధి వేయదు. తాళం తీసి లైటువేసింది. రెండవసారి వండబుద్ధిగాక ప్రొద్దున్న అన్నమే తను కాస్తతిని గోపికి పెట్టింది.

అది ఆడి వచ్చాడేమో పిల్లవాడు త్వరగానే పడుకొని నిద్రపోయాడు. తనకే రాత్రిళ్ళ మరీ భయంకరంగా ఉంటాయి. ప్రొద్దున్న ఇంటామె గోపినన్న మాటలు ఎంత మరచి పోదామన్నా తనను ఇంకా వేధిస్తూనే ఉన్నాయి. గోపి వీధిగేటు తీశాడని అందువల్ల మేకలు మొక్కలు తిన్నాయని ఒకసారి. వాడూ వాడి స్నేహితులు పంపు త్రిప్పి అక్కడ బురదచేశారని ఒకసారి. ఆవిడ ఒకసారి ఇలా ఇంటావిడ నిష్కారంగా నానామాట్లు అంది.

"వెధవపిల్లలు. వెధవసంత. పిల్లాడు ఒక్కడైనా పదిమందిపిల్లల పెట్టుబాబూ! ఇల్లు ఖాళీచేసి పొమ్మన్నా పోరు బాబు, పాడుగొడవ పంపు త్రిప్పేస్తే పాడైపోదూ." ఒకటేపాదింపు. పాపం సాధారణంగా అల్లరిపనులకు వెళ్ళే రకంకాదు గోపి, వాడు వీధిగేటువేసి వెళ్ళేక ఇంటివారిపిల్లలు అతలాపులుతీసి వెళ్ళడం తనూ చూసింది. అయితే ఏం ఆక్షింతలు వీడిమీద పడ్డాయి. సాధారణంగా కొంతమంది పిల్లలు తమ పిల్లలు ఎంత తప్పుచేసినా నవ్వి ఊరుకుంటారు. ఎదుటి పిల్లలు ఒక్కపొరపాటు కూడా క్షమించలేరు. తమ పూరిలో పంపులేవు. అందుచేత సదా గొత్తి ఇంటావిడ చూడనప్పుడు వీడు పంపు క్రింద

స్నానము చేస్తూ సుఖానందపడతాడు. అద్దెకున్నవాళ్ళు పంపుదగ్గర స్నానం చేయరాదు. అనేది ఇంటావిడ మతం. కర్మము చాలక నూటికి ఒకసారు ఆవిడ అక్కడ లేనప్పుడు వీడు పంపుక్రింద స్నానానికి కూర్చున్నా నాడే ఇంటావిడ కంట ఆ తప్పు పడుతూ ఉంది. పోనీ చిన్నపిల్లవాడు కదా అని చూసీ చూడనట్టు ఊరుకోనక ఇక అపోశరాణము మొదలు పెడుతుంది. గది. వసారాలకి ఇరవై రూపాయలు. అంత అద్దెపెట్టి గుమస్తా ఉద్యోగముతో వండి తినట్లు వణక వలసినదే అయినా ఏదో ఒక బాధ చివాట్లు తప్పవు. ఈపట్టణంలో స్వంతమేడలూ కార్లు గలవారు ఉండాలి గాని మధ్యతరగతివాళ్ళు బతకలేము, తను ఊళ్ళో విశేషంలాంటి స్వంతఇళ్ళు ఉన్న భూమిని సాగుచేసుకుంటూ వుండక ఉద్యోగంఅంటూ ఈ ఊరు వచ్చారు. తన

ఆలో నీవద్దనుండి ప్రాణులగానా! నీ లోపల నీవు పుంజీ శౌర్యం ప్రకటించేవేసే పుస్తకాలు చదివి మన బాబుకూడ ఆ గాధలు చెప్పు" అని వెళ్ళిపోయాడు. ఏమిటో! తను చిన్నప్పుడు తను పల్లెటూరిలో ఎంత సుఖంగా ఉండేది. ముప్పొద్దుల [illegible] ప్రొద్దున్న [illegible] గోదావరి దారికల్యాణవహిస్తూంటే. [illegible] నిదానంగా గంభీరంగా ప్రవహించే [illegible] గాధలు [illegible] తాను ఎన్ని మధురస్వప్నాలు గాంచేదో ఆనందంగా వున్న తను జీవితను యుద్ధదేవత కబళించింది. "వార్ అండ్ పీస్" అను టాల్‌స్టాయ్ నవలలో యుద్ధాలు లేకుండా ఉండే రోజు ఎప్పటికైనా వస్తుందా? అని ఒకరు, ఒక "వృద్ధుడి" ప్రశ్నిస్తారు. అతను హాస్యాస్పదంగా ఇట్లు అంటాడు. "మానవుని రక్త

ర్త. అయినా వ్యవసాయంలో ఏమి లాభంవచ్చి వస్తోందా? తాత తండ్రులనాటి తమ తరం వచ్చేసరికి ఏదో నాలుగు ఎకరాల భూమి మిగిలింది. దానితో తను మన భూమి సేద్యానికి చాలకపోతే ఇతరుల భూమి కొంత కౌలుకు తీసుకొని అక్కడే ఉందాం అంది. ఉద్యోగం. పట్టణవాసం మోజులోపడి, తన మాట వినలేదు. పట్టణవాసం వచ్చిన ఏ కొద్దిరోజులు సుఖంగా గడిచిందో అక్కడ నుంచి మాయదారి యుద్ధం రానే వచ్చింది. దాను సైన్యంలో చేరనూ చేరాడు. తనను ఓదారుస్తూ ఇలా అన్నాడు.

"చూడు సరూ! నేను ఇంకా. పెద్దపదవులు ధనం వస్తుందని ఈ యుద్ధంలో చేరలేదు. నాలాంటి యువకులంతా దేశమాతకు ఏకొంచెమైనా, సాయపడగల్గినప్పుడే ఆమె ఋణం కొంచెమైనను తీర్చుకోగల్గుతాం. ఎక్కడో యుద్ధం జరుగుతోంది. ఎవరో సైన్యంలో చేరుతారు. మనకెందుకు ఈ బాధని ఎవరికి వారు. అనుకుంటే దేశం పరాధీనమైపోవా? పదిమంది రక్షణకోసం ఒకరు బలియైనా అన్యాయమే. మన యువకులంతా తమ స్వార్థాలు చూసుకొని చేతులు ముడుచుకొని ఇంట్లో కూర్చుంటే పరాయివాళ్ళు మన దేశాన్ని ఆక్రమిస్తే నీలాంటి స్త్రీలకు రక్షణ వుంటుందా? మన సంస్కృతిని నాశనంచేసి మన సంపదను దోచుకోరా? చూడు మన దేశంలో మాంచాల, సుభద్ర, సత్యభామ, రాణీ రుద్రమ వంటి వీరవనితలు లెక్కలకు మించి యున్నారు. అదేశంలో పుట్టిన నీవు సంతోషముగా యుద్ధానికి నన్ను సాగనంపాలి. నీవు ఇక్కడ బాబును సక్రమముగా పెంచుతూ నాకు ధైర్యాన్ని పురిగొల్పుతూ ఉత్తరాలు వ్రాస్తుంటే అక్కడ యుద్ధంలో నా విధిని సక్రమంగా నెరవేరుస్తూంటాను. తరచు ఉత్తరాలు వ్రాస్తుండు. కలవు

నాళాల్లో రక్తంబదులు నీరు ప్రవహించేటప్పుడు యుద్ధములు రావని" అయిదున్నర వేల సంవత్సరాల చరిత్రలో పద్నాలుగువేల అయిదువందలకు పైగా యుద్ధాలు జరిగేయుట. ప్రతీ రెండు సంవత్సరాలకి అయిదేసి యుద్ధాలు జరుగుతున్నాయట. అవి భాగ్యమైన గాలి నీరు, భూములలో, భూమి నాదే అని మానవుడు విర్రవీగటం వలననే కదా! ఈ సమరాలు, కలహాలు. ఇంకా శాస్త్రం అభివృద్ధి చెందితే గాలి, ఆకాశం,

గాలిని గూర్చి కూడా తగవులు పెట్టుకుంటారేమో. తనలా వ్యధపడుతున్న ఇల్లాళ్ళు, ఎక్కువ ఎంతమందో గదా! ఆయన దగ్గర నుంచి ఉత్తరము వచ్చి నెల్లాళ్ళయింది. 'యుద్ధభూమి ప్రశాంతంగా ఉంది. ప్రాణాలు తెగించి పోరాడుతున్నా మనినా గురించి ఏవార్త అందినా నీవు ధైర్యముగా జీవించు. బాబును మళ్ళీ నీవు వీరుడుగా తయారు చెయ్యాలి. ఇదే నా అర్థన. నా ఆజ్ఞ" అని వ్రాశారు. అయినా ఈ దినాలలో లేపోయినా తను వార్త చెప్పితే ఏమిహోదదని, తను దదిని [illegible] ఆధారంగా ఇక్కడ ఉద్యోగం చేస్తోంది. ఈ యుద్ధము ఇంతటితో ముగియక పోవ రాక అలక్ష్యంచేస్తే తన తరి. ఎందుకురు, అత్త మామలు వినిపిస్తున్న ఊరు వెళ్ళితేనే మంచిది. ఆయనవాళ్ళు మధ్యన వుండే కొంచెము ధైర్యంగా ఉంటుంది. "అయినా దేశం కోసం వీరత్వం చూపే వాళ్ళు ఇటుగో. మరణమో తేల్చుకుంటారు." [illegible] అవ్యక్త ప్రతుతే, ఈదుఃఖాలు అన్నిదరించవలం ఎప్పుడు అవనాని పట్టే. ఇంటగా ఇద్దరూ దనినిలాతే ఏబాధ వుండదు. తను యుద్ధంలోకి వెళ్తే

(మిగతా 4 వ పేజీలో)

సియెట్ టైర్సు మేనేజింగ్ డైరెక్టరు వివాహ సందర్భంగా తీసిన ఫొటోలు



వివాహ సందర్భములో అంగెలా టియార్టో రిజిష్టరులో సంతకము చేస్తున్న దృశ్యం అయనకు ఎడమవైపున చివర సి యెట్ జనరల్ సేల్సు మేనేజరు శ్రీ సి. పి. మల్‌హోత్రా

కొత్త సీరియల్ ❊ జనవరి 2 నుంచి

పొలాలు మేల్కొన్నప్పుడు

సుప్రసిద్ధ అభ్యుదయ రచయిత శ్రీ కిషన్ చందర్ నవల వచ్చే వారంనుండి ధారావాహిగా విశాలాంధ్ర ఆదివారం సంచికలలో వెలువడుతుందని తెలుపుటకు సంతసిస్తున్నాము. ఆ నవల పీఠికను ఇక్కడ ఇస్తున్నాం. —(సం.)

నా హీరో

శ్రీ కిషన్ చందర్

నేను రైతును కాను, రైతు బిడ్డనూ కాదు, కాని రైతులతో కలిసివుండే అవకాశాలు అనేకం లభించాయి. నా బాల్యమంతా రైతుల వద్దనే గడిచింది. వారు నాగలి బట్టేవారు. దుక్కి దున్నేవారు, కలుపు తీసేవారు. నారు పోసేవారు. నీరు పెట్టేవారు, నాట్లు వేసేవారు. పైర్లు పెంచేవారు, వాటిని కోసేవారు, కల్లాలు చేసేవారు, పంట కుప్పలను కల్లాలనుంచి చేర్చి నూర్చేవారు, ఈపనులన్నీ వారి నిత్య జీవిత కృత్యాలు. ఇవన్నీ నాకు చూపించేవారు, పొలాలను ప్రేమిస్తూనే పొలాలలో పనిచేసే రైతులనూ, కూలీలనూ ద్వేషించేవారుకూడా వున్నారు. ఈ విషయం భారతీయ రైతు జీవితాన్ని చూసే గ్రహించాను. నేను వ్రాసిన కొన్ని కథలలో కన్పించే ప్రకృతి ప్రేమనూ, స్వతంత్ర వాతావరణంలో శ్వాసించాలనే ఆకాంక్షనూ రైతు జీవితంనుంచే గ్రహించాను. ఆధునిక వ్యవస్థ ప్రాచీన వ్యవస్థను అర్థం బెట్టుకొని రైతుల మీద జరిపే అత్యాచారాలనూ, ఆక్రమాలనూ వాటికి దగ్గరగా వుండి వ్యక్తిగా నా కళ్ళతో చూశాను. నేను కూడా గ్రామంలోని అధికారవర్గం వారి బిడ్డను కావడంచేత, రైతుల మెడమీద కాడివేసిన మోయలేని భారాన్ని మోసింది నేనేనా అనిపించేది. ఈ నాడు జరుగుతున్న దోపిడీకి, దుర్మార్గానికి బాధ్యులు మా తండ్రిగారూ, మా తండ్రిగారి స్నేహితులూ, మాతండ్రిగారి స్నేహితుల స్నేహితులూ. అనే విషయాన్ని అర్థంచేసుకున్నాను. రైతులూ, రైతుబిడ్డలు నా స్నేహితులు. వారి యిళ్ళూ వాకిళ్లూ నిత్యం నాకోసం యెదురు చూస్తూనే వుండేవి. కాని నేను వుండేది ఒక అధికారి యింట్లో. మా తండ్రిగారు ఒక అధికారి, అందుచేతనే రైతు జీవితాన్ని రెండు ఖాకీళ్ళనుంచీ చూశాను. చూడదలచి చూడా కాదు. చూడవలసి వచ్చింది. చూశాను. ఈ దోపిడి ఒక వాకిటి వద్ద ప్రారంభమయ్యేది, మరో వాకిటవద్ద అంతమయ్యేది. మొదటినుంచి చివరదాకా రోజూ యీ క్రమం చూడవలసి వచ్చేది. నీతి నియమాలకు రెండు కొలతబద్దలుండేవో అప్పుడు నాకు అర్థమయ్యేది కాదు. అధికారవర్గం తనకూ, రైతులకూ వేరువేరు కొలతబద్దలు సృష్టించింది. అధికారులకు మంచిమంచి వస్తువులు రావాలి. రైతులకూ, కూలీలకూ అవి పనికిరావు, మంచిమంచి బట్టలుంచే వాళ్ళను పొగరెక్కిందంట! మా యిండ్లలోగాని, మావంటి అధికారుల యిళ్ళలోగాని ప్రతివాడు రెండుమూడుపూటలు పొట్టనిండా మెక్కేవాడు. కాని రైతురెండు పూటలా తిండిదొరకడం మహాపాపం. కడుపు నిండా తిండివుంటే ఆతడు మాట వినడట! వారికి పొగరెక్కిపోతుందట! అధికారులకు ఊడిగం చేయడట! మనకు యెవరైనా యింత దానికీ చేసిపెట్టినప్పుడు అతని శ్రమకు తగినఫలం ముట్టచెప్పాలిగదా? కాని మేమందరం రైతుల చేత వెట్టిచాకిరీ చేయించుకునేవాళ్ళం. మా యిళ్ళల్లోని స్త్రీలను చాలా మర్యాదగా, గౌరవంగా చూడాలి. అధికారుల యిళ్ళల్లోని స్త్రీలందరూ అమితంగా గౌరవించబడేవారు. మా తాలూకా తహశీల్దారుగారున్నారు, వారు వర హాలరణాల హిందువులు. అయినా వారిభార్యను నిత్యం బురఖాలోనే వుంచేవారు. రైతు కూలీల భార్యలనూ, కోడుబట్టలనూ మాత్రం అనేక రకాలుగా అవమానించడం అధికారి వర్గానికి తగిన పనిగానే వుండేది. నా చిన్నతనంలో నేను ఓ జాగీర్దారిని చూశాను, ఆయన తన సంస్థానంలో సంచారానికి బయలుదేరినప్పుడు యే గ్రామంలో బస చేస్తే ఆ గ్రామంలో రైతులనూ, కూలీలనూ, వారి భార్యలనూ. వారి కోడుబిడ్డలనూ త్రాళ్ళతో కట్టేయించేవాడు. ఆడవాళ్ళనూ, మగవాళ్ళనుచేయించేవాడు. మగవాళ్ళ నందరినీ చెప్పులతో కొట్టించేవాడు, ఆడవాళ్ళ నందరినీ తన ఉద్యోగులకు పంచిపెట్టి ఆ రాత్రికి వారి డేరాలో వుంచేవాడు. ఈ దృశ్యం భయంకరంగా నా కళ్ళతో చూశాను. ఒక్కసారి కాదు. రెండు మూడుసార్లు చూశాను. ఊహాజగత్తులో యెన్నోసార్లు చూచి వుంటాను. ఇదంతా నా చిన్నతనం నాటి సంగతి. కాని, యీ నాడు 1953 లో కూడా అటువంటి సంగతే నా కాంగ్రెసు మిత్రుడు దొకడు చెప్పాడు. "దండీ షేర్ పర్గణాలు నుంచి సిమ్లాకు వెళ్ళేదారిలో కొన్ని పల్లెటూళ్ళు తగులుతాయి. ఆ ఊళ్ళల్లో మంచినీరు దొరకదు. ఆ పల్లె పడుచులు మంచి నీళ్ళు తెచ్చుకొనడానికి అడవిలో వున్న ఓ కొండమీది సెలయేటికి వెళ్ళవలసి వచ్చేది. ఆ కొండలూ, అడవులూ అన్నీ ఆటవీ శాఖ కాపలా పెత్తనం క్రింద వుండేవి. అందువలన ఆ సెలయేటి నీరు త్రాగడానికి ఆ పల్లెటూరి స్త్రీలు తమశీలాన్ని అందంగా సమర్పించవలసి వచ్చేది" ఈ సంగతి చెప్పిన మిత్రుడు బాధ్యతగల ఓ కాంగ్రెసువాడి, బాధ్యత గల ఓ కాంగ్రెసు మంత్రి కుమారుడు, బాధ్యతగల ఓ కాంగ్రెసు పత్రిక సంపాదకుడు. ఈ సంగతిని తన పత్రికలో కూడా ప్రకటించాడు. ఈ సంగతి చదివిన తరువాత రైతులను దోచుకొనడంలోగానీ, పీడించడంలోగానీ, వారిని పీల్చి పిప్పిచేయడంలోగాని లోపమేమీ వుండలేదనిపిస్తుంది. భారతదేశ మంతటా రైతు సమస్యలు దాదాపు ఒకేవిధంగా వుంటాయి. తరతరాలనుండి వారి మీద అత్యాచారాలు జరుగుతూనే వున్నాయి. ఇంగ్లీషువాళ్ళ కాలంలోనూ, ఇంగ్లీషువాళ్ళు వెళ్ళిపోయిన తరువాతకూడా రైతులు అన్యాయాలూ, ఆక్రమాలూ గురిఅవుతూనే వున్నారు. అత్యాచారాలు జరిపించే ఆ తెల్లదొరలతో మన రైతులకు అంతగా సంబంధం వుండేదికాదు.

ప్రత్యక్షంగా అత్యాచారాలు జరిపే యీ నల్లదొరలతోనే వారి జీవితమంతా యుద్ధయాతనలు అనుభవించేవారు. జాగీరుదారు దగ్గరనుంచి, జమీందారుదగ్గరనుంచి, పటేలు పట్వారీదాకా రైతులమీద అత్యాచారాలు జరిపే వాళ్ళందరూ అప్పుడూ నల్లవాళ్ళే, యిప్పుడూ నల్లవాళ్ళే. అందుకనే వారితో "ఇంగ్లీషువాళ్ళు మన దేశంనుంచి వెళ్ళి పోయారయ్యా. వెనుకటు జరుపుకొండయ్యా" అని చెప్పితే వారి కళ్ళలో స్వాతంత్ర్య జ్యోతులు విరజిమ్మేకాంతులు కన్పించవే కన్పించవు.

రైతులమీద అత్యాచారాలు జరిపే అలవాటు యీనాటిది కాదు. ఇది అనేక శతాబ్దాలనుంచి వేళ్ళు పాతుకొని బలపడుతూ వచ్చిన సంప్రదాయం. పట్టణాలలో నివసించే శ్రీమంతులుకూడా పల్లెటూరి రైతులతోనిత్య సంబంధాలు కలిగి వుండడం సహించలేరు. వారు రైతులమీద జరుగుతున్న దౌర్జన్యాలను సంతోషంగా సమర్థిస్తారు. నీతి నియమాలను సంబంధించిన నేడు వేరు కొలబద్దలు పట్టణాలలోకూడా వున్నాయి. అయితే వీటిని సమర్థించలేని వారుకూడా కొందరు వున్నారు. వారు కూడా రైతుమీదనే నేరం మోపేవారు. "రైతు మూర్ఖుడు, చదువు సంధ్యలు లేనివాడు. పనికిమాలినవాడు. పశువు. అతనికి నాగరికత తెలియదు. అతనికి చైతన్యం కలగలేదు." అనే వారు. అయితే రైతును మూర్ఖునిగా చేసిందెవరు? అతణ్ణి అక్షరాలు రానివాణ్ణిగా చేసిందెవరు? అతణ్ణి నాగరికతకు దూరంగా వుంచిందెవరు? ఈ విషయాలను పరిశీలించగల సాహసం వారికి లేదు.

కాని నిజంగా మన సంఘాన్ని, సాంఘిక జీవితాన్ని మన ప్రజలనూ, ప్రజాజీవితాన్ని చక్కగా తీర్చిదిద్దాలంటే యీ విషయాలను పరిశీలించ వలసిందే. అందుకు సాహసించ వలసిందే. ఒక సంవత్సరం కాదు, రెండు సంవత్సరాలు కాదు, అనేక శతాబ్దాలనుంచి రైతులకు వ్యతిరేకంగా అమలు జరుగుతున్న దౌర్జన్యాలను, వాటి తీవ్రతను గమనించవలసిందే. కాని ఆశ్చర్యమేమిటంటే మనం యీ దౌర్జన్యాలను కన్నెత్తి చూడటమేలేదు. ఈ దౌర్జన్యాలను అరికట్టడానికి అవసరమైన నిర్మాణాత్మకమైన పద్ధతులను అవలంబించడమేలేదు. రైతు సమస్యలను పరిష్కరించడానికి సహాయపడటంలేదు, కాని వివశులైన రైతులు నలువైపులనుండి వచ్చే వత్తిడికి తట్టుకొనలేక, ఊపిరాడక, ఉక్కిరిబిక్కిరై తమకు తామే సహాయం చేసుకొనడానికి ముందుకువస్తే, ఈ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎదురు తిరిగి నిలబడితే, పోగొట్టుకున్న తమపొలాలను మరలా సంపాదించుకొనడానికి తలపడితే. తమ స్త్రీల శీలాన్ని కాపాడుకొనడానికి నడుం బిగించితే. మితిమీరిన దౌర్జన్యాలకు గురి కాకుండా తమ జీవితాలను భద్రపరచుకొనడానికి అవసరమైన సాధనాలను సమకూర్చుకొని వాటిని ఉపయోగిస్తే, మనం వారిమీదే కాల్పులు జరుపుతున్నాము. వారిని పూర్వపు స్థితికోనే అట్టిపెట్టడానికి ప్రయత్నిస్తున్నాము. అందుకోసం వారి గ్రామాలకు పోలీసులను పంపిస్తున్నాము. మిలిటరీని పంపిస్తున్నాము. వారి యిళ్ళను నేలమట్టం చేస్తున్నాము. వారి పంటలను నిలువునా తగల బెడుతున్నాము. పైగా రైతులే దౌర్జన్యానికిదిగారంటున్నాము. హింసాయుత చర్యలను అవలంబిస్తున్నారని ఆరోపిస్తున్నాము. వారిని పరిహసిస్తున్నాము. ఈ విధంగా పరిహసించడం స్వయంగా తుపాకులతోనూ, బాష్పవాయువుతోనూ, పోలీసులతోనూ, మిలిటరీతోనూ, దౌర్జన్యంతోనూ, చిత్రహింసలతోనూ పరిపాలన కొనసాగించేవారికి శోభ నివ్వదు.

"పొలాలు మేల్కొన్నప్పుడు"లో తెలుగు గడ్డమీద తెలుగు రైతులు నూతనంగా ప్రారంభించిన ప్రజాపుటోద్యమాన్ని ప్రధానంగా తీసుకున్నాను. ఇంతకుముందు కూడా రైతులు తమ హక్కులకోసం అనేక పోరాటాలు నడిపారు. కాని ఆ పోరాటాలలో వారు పట్టణాలలోని ప్రజాసామాన్యంతో సంబంధం పెట్టుకొనలేదు. కాని యీ సారి ముఖ్యంగా ఆంధ్రలోనూ, దక్షిణ భారతంలోని యితర ప్రదేశాలలోనూ రైతులు కొనసాగించిన పోరాటాలకు పట్టణాలలో వుండే సామాన్యప్రజల సానుభూతి కూడా లభించింది. ఈ పోరాటాలకు సమాజంలో అగ్రగామిగా వున్న కార్మిక వర్గం యొక్క రాజకీయ చైతన్యమూ, దాని నాయకత్వమూ లభించాయి. తెలంగాణా రైతుల పోరాటం భారతదేశంలోని రైతులందరి పోరాటంగా పరిగణించబడింది, తీవ్రమైనవారు దాటిన రైతాంగ సమస్యలు ఒక నిర్ణీత పద్ధతిలో, నిర్భయంగా ముందుకువచ్చి మొట్టమొదటిసారిగా భారతీయప్రజాసామాన్యం దృష్టిని ఆకర్షించాయి. వారి సమస్యలలోని యథార్థాన్ని గ్రహించిన తరువాత, తీవ్రమైన ప్రతిఘటన ప్రారంభించిన రైతుల పక్షానే

(మిగతా 4 వ పేజీలో)

నెలు - పొలు

—'కిశోర్'

"Account Test for: Executive Officers, Subordinate Officers Part 1 & II P. W. D. Deputy Inspectors & Headmasters Test Zilla Parishad Account Test. Postal Tuition Offered. Prospectus Free Apply Account Test Institute, Egmore Madras-8.

నారసింహలేహ్యం

బంగారు వంటిది, మేహము, వీక్నెస్ విస్తృతుడను హరించిబలమును, రక్తవృద్ధిని కలిగించును. 20 తు. డబ్బీ రు. 4-00.

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, దీర్ఘక్షుధ కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-50. పోస్టేజి రు. 1-80. మా క్యాటలాగు, ప్యాంఫలెట్ ఉచితం పి.సి.వి. అండ్ కో., ఆయుర్వేదవనౌషధం. పెరిదేపి. నెల్లూరుజిల్లా.





సోల్ సెల్లింగ్ ఏజంట్లు
నాగి సేల్సు కార్పొరేషను,
177, జగన్నాథ్ శంకర్ సేట్‌రోడ్, బొంబాయి-4.



క్రిషి
మరనాగలి

మీ పెట్టుబడికి మేలైన గిట్టుబాటు!

జపాను సహకారంతో ఇండియాలో క్రిషిసంస్థ తొలిగా నిర్మించిన మరనాగలి రైతుల పాలిట వరప్రసాదం!

ఎంతో పరిశోధించి, అనుభవాన్ని జోడించి ప్రతి భాగం మంచి నాణ్యంగా తయారయింది. దున్నడానికి దమ్ముచేయడానికి. విత్తడానికి, నీరు తోడడానికి, రవాణా సౌకర్యానికి వేవిధాల వ్యవసాయానికి ఇది కల్పవృక్షం!

దీని ప్రత్యేకతల్ని గమనించండి

- నాలుగు జతల ఎడ్లపని ఇదొక్కటే చేస్తుంది.
- తేలిక బరువుతో సులభంగా ఉపయోగపడుతుంది.
- ఒక టన్ను బరువున్న తొట్టిని లాగుతుంది.
- తక్కువ ఖర్చుతో దీన్ని నిర్వహించవచ్చు.
- పెద్దపెద్ద రకరకాలను సులభంగా తోడవచ్చు.



క్రిషి ఇంజన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సికింద్రాబాదు - 3
Kiron

'కథానాయకుడు కథ'లో ఎం. జి. రామచంద్రన్, జయలలిత

కథానాయకుడు కథ

అనగా అనగా కళింగదేశ సర్వాధికార్లు కొందరు తిరుగుబాటు చేస్తారు. వారికి వైద్యం చేసి, రాజకీయ నాయకత్వం వహించినందుకు మణిభద్రుడు (ఎం.జి.రామచంద్రన్) అతని సహచరులు కాంచనదీవి రాజుకు బానిసలుగా అమ్మబడతారు. అక్కడి రాజకుమారి మోహిని (జయలలిత) మన మణిభద్రుడిని ప్రేమించేసిందని మీకు వేరే చెప్పనక్కరలేదుగా! "మాతృదేశ స్వాతంత్ర్య సాధన" అనే కర్తవ్యాన్ని శిరసున మన మణిభద్రుడు దృష్టిపెట్టి వున్నాడు గనుక యింకా ఆ అమ్మాయిగారి ప్రేమను ఈ అబ్బాయిగారు అంగీకరించ లేదనుకోండి!

ఇంతలో మరొక దీవి నాయకుడు (నంబియార్) తన సముద్రదొంగలముఠాతో వచ్చి కాంచనదీవిని ముట్టడించాడు. ఆ సందర్భంగా మణిభద్రుని ముఠా తప్పించుకొనింది.

నిర్మాణం: ఆనందగోటి ఫిలిమ్సు: మాటలు: వీటూరి; పాటలు: శ్రీశ్రీ; సంగీతం: కోదండపాణి; ఛాయ: వి. రామమూర్తి, దర్శకత్వం: బి. ఆర్. పంతులు; విడుదల: పూర్ణా పిక్చర్స్.

నేపథ్యగాయకులు: సుశీల, ఘంటసాల, పి. బి. శ్రీనివాస్, జానకి, మాధవపెద్ది.

కాని మణిభద్రుడు దొంగగా మారాడని తెలిసి అమ్మాయి గారి ఆగ్రహానికి పాత్రుడయ్యాడు. ఆ అలకలో అకాల సముద్రయానం జరిపిన రాకుమారి మోహిని సముద్రదొంగల నాయకునికి చిక్కింది. సరే ఇక ఈ 'మోహిని' కారణంగా మన మణిభద్రుడు, ఆ దొంగల నాయకుడూ తలపడక మానుతారా! దాంతో అమ్మాయిగారు తన ఆగ్రహం అపోహ మాత్రమేనని తెలుసుకొని అబ్బాయి గారిని దారికి తెచ్చుకొనడంలో ఎన్నో తన నృత్య, రాగ, లాసాది విద్యలను ప్రదర్శించి ప్రేక్షక మహాశయులకు ఖుషీ చేస్తుందనుకోండి!

అయితే 'కథానాయకుడు' వస్తుతః మంచివాడు (అనికదా కథారచయిత చెప్తాడు!) కాబట్టి, మోహిని నాశింపజేసిన దొంగల నాయకుడు మణిభద్రునిపై కుట్రలు జరిపాడు. అయినా కత్తియుద్ధంలో ఓడిన తన్ను చంపని మణిభద్రుని 'మంచితనానికి మెచ్చి' ఇద్దరూ కలిసి సర్వాధికారిపై దాడిచేశారు. అక్కడ కూడా మణిభద్రుని మంచితనానికి సర్వాధికారికి పశ్చాత్తాపం కలిగింది. అందరితోపాటు మోహినీ-మణిభద్రులను సూత్రసంపుటులుగా ఆశీర్వదించి మనంకూడా ఇంటికి వచ్చేస్తాం!

* * *

ఇదొక జానపద కథయనీ, తమిళం నుండి అనువాదం చేయబడినదనీ స్పష్టమే. హాస్య సంభాషణలూ, నాగేష్ హాస్యమూ తమిళ పక్కీలో వుంటూ తెలుగువారికి కొంచెం అతిగా తోచినప్పటికీ, ఇతర అంశాలవల్ల ఇది మంచి కాలక్షేప చిత్రంగా తయారైంది. నాయికగా జయలలిత నటనలోని నృత్యంలోని లాలిత్యం, యథార్థంవలె కనిపించే కత్తియుద్ధాలూ, ఓడల పోరాటాలూ, సముద్ర దృశ్యాలను హెచ్చుగా ఇముడ్చుకొన్న కథను చిత్రించిన ఔట్‌డోర్ షూటింగ్ పటిమా, అన్నిటికంటే మించి జెమినీ కలర్ ప్రింటింగు అందంగా వుండటమూ ఆ ఇతరాంశాలు.

శ్రీ శ్రీ పాటల సాహిత్యం బాగుంది, పి. సుశీల కంఠం నుండి "నవమె ఒకపాట మురిపించే ఆట" జానకి కంఠం నుండి 'ఓ రాజా నారాజా ఏ జాడమె నా ప్రోవ' 'అనలేక అదెదనే పాడలేక పాడెదనే" పాటలు శ్రావ్యంగా వున్నాయి. ఆఖరు పాటలో "రాణివో నెరజాణవో" పాటలో జయలలిత చక్కగా నృత్యం చేసింది.

—యశోధర

శ్రీ ఎస్. డి. లాల్ పరిచయం

అదృష్టం కొందరిని వెతుక్కుంటూ వచ్చి వరిస్తుంది. అదృష్టం కోసం కొందరు నిత్యం వెతుకుతూ వేసారి పోతుంటారు. కొందరు సాధించి జీవితాన్ని సార్థకపరుచుకోగలుగుతారు. కొందరు అన్వేషణ గానే మరి ముందుకు సాగిపోలేక చతికిలబడి పోతుంటారు. స్వయం ప్రతిభతో కాలాన్ని తన కనుసన్నల నడుపుకు పురోగమించ గలగడం సామాన్య విషయం గాదు. ఎవరి అండదండలూ, ప్రోత్సాహాలూ లేకుండా కార్యసాధకులవటం మాటలుగాదు.

శ్రీ ఎస్. డి. లాల్ గుంటూరు క్రిస్టియన్ కాలేజీలో చదివారు. అయితే వారిని కాదని, ఏదో తెలియని ఆవేదనతో మద్రాసు చేరుకున్నారు. ఏదో చేయాలి, ఆ చేసింది పదిమంది మెప్పు పొందగలగాలని అపుడే అతని తాపత్రయం. సంఘంలో పలుకుబడి పాటినవారి చేయూత వుంటే యిది సులభంగా నెరవేర గలుగుతుంది. కాని ఆ మనవంటి ఒంటరి జీవికి సాధ్యపడేదికాదని, అందుకే ఎవరికీ తప్పిందికాదు. చలనచిత్ర పరిశ్రమలోని వివిధ శాఖల్లో అనుభవం గడించారు. ఎడిటింగ్, ఫొటోగ్రఫీ, డైరెక్షన్ శాఖల్లో ప్రముఖులందరివద్దా పరిశ్రమించారు. శ్రీయుతులు ఎల్. వి. ప్రసాద్, అనుర్తి సుబ్బారావు, సి. పుల్లయ్య, జంపన, బి. విఠలాచార్య, వి. ఎ. రంగనాథదాస్, కీ॥ శే॥ టి. ఆర్. సుందరం, (మోడరన్ థియేటర్స్) మొదలైన వారందరితోనూ పనిచేసే అవకాశం లభించింది. ఇటాలియన్ దర్శకుడు హ్యూగో ఫ్రెగొనీస్‌వద్ద "హాక్ బ్లాక్ అండ్ ది టైగర్" చిత్రానికి అసోసియేట్ దర్శకుడుగా వ్యవహరించారు. జర్మన్ డైరెక్టర్ పాలీ క్లిన్ స్కోకల్స్

'రోడాజాతి' వారి జీవితాన్ని డాక్యుమెంటరీగా నిర్మించారు. ఈ డాక్యుమెంటరీకి అంతర్జాతీయ బహుమతి లభించింది.

ఏమో చేయాలనే ఆయన లోపలున్న ఆవేశానికి రూపురేఖలు తీర్చిదిద్దే అవకాశంకొరకు యిన్నాళ్ళుగా వేచివున్నారు. ఇరవైయ్యవపేట యీ పరిశ్రమకు వచ్చిన శ్రీ లాల్‌కు యిపుడు 34 సంవత్సరాలు.

"ఎంత జటిల సమస్యనైనా, సన్నివేశాన్నైనా సామాన్య ప్రేక్షకునికి అర్థమయే రీతిగా ఎన్ని అభిప్రాయాలను తెరపై అనుసరించ గలిగినదే దర్శకుని ప్రధాన ధర్మం. కథాగమనంతోపాటు ప్రేక్షకులను గూడా తనతో తీసుకొనిపోగల సమర్థత గలిగిననాడే దర్శకుని కృషిసఫలం కాగలుగుతుంది." అంటారు శ్రీ లాల్

శ్రీ లాల్ యిప్పుడు మోడరన్ థియేటర్స్' వారి 'మొనగాళ్ళకు మొనగాడు' అనే 122వ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. (ఈ చిత్రం ఈ నెల 29న సెన్సార్ చేయబడుతుందని వార్త) సంక్రాంతి కానుకగా ఆంధ్ర ప్రేక్షకులు దీనిని చూడగలరు. ఇది సస్పెన్స్ థ్రిల్లర్, కార్టర్ యాక్టర్ ఎస్. వి. రంగారావు, కత్తుల రత్తయ్య ఈ చిత్రంలో అపూర్వనటన కనబరిచారు. హరనాథ్ చలం ప్రభాకరరెడ్డి, రాజబాబు, కృష్ణకుమారి, రత్న, సావిత్రి (అతిథి) ఈ చిత్రంలో అతిధర నటిస్తున్నారు... అతని కృషిఫలితం ఎలాగుందో మీరు చూస్తారుగా!

విజయవాడ విజయటాకీస్‌లో 'భక్తపోతన'

విజయవాడ శ్రీవిజయటాకీస్‌లో 26-12-65న ఆదివారం ఉదయం 9 గంటలకు 'భక్తపోతన' చిత్రం ప్రదర్శించబడును. టిక్కెట్లు 0.20; 0.43 [illegible]

సారథీ స్టూడియోలో 'నవరాత్రి' చిత్ర ప్రారంభోత్సవ దృశ్యం

సినిమా

కొత్తసంవత్సరం నాటికి నిర్మాణంలో వున్న చిత్రాలు

(1) రామకృష్ణా పిక్చర్సు వారి "తారాశశాంకం", (2) గౌరీ ప్రొడక్షన్సువారి "మనిషి కాని మనిషి", (3) విజయసారథి ప్రొడక్షన్సు వారి 'వీరపూజ'. (4) కమలా పిక్చర్సువారి "కాదంబరాజు కథ". (5) హృషికేశ్ పిక్చర్సు "చిత్రం", (6) గోపాల్ ఆర్ట్ ప్రొడక్షన్సువారి 'శ్రీ ఆంజనేయ యుద్ధం'. (7) రేఖా అండ్ మురళీ ఆర్ట్సువారి 'పొట్టిప్లీడరు' (8) మోడరన్ థియేటర్సువారి - (102వ చిత్రం) - 'మొనగాళ్ళకు మొనగాడు' (9), వి. ఎ. యస్. ప్రొడక్షన్సువారి "మోహినీ భస్మాసుర" (10) కె. ఎల్. కె. పిక్చర్సువారి "చిత్రం" (11) సుజాత చిత్రావారి "చిత్రం" (12) జగదంబా ప్రొడక్షన్సువారి "చిత్రం" (13) కనకదుర్గా పిక్చర్సువారి "చిత్రం" (14) పద్మజ ప్రొడక్షన్సువారి "చిత్రం", (15) రోనా ఫిలిమ్సువారి "అమ్మ నాన్న". (16) విజయ చిత్రావారి 'చిత్రం'. (17) అనూరాధా ఫిలిమ్సువారి "కచ దేవయాని", (18) అజిత్ ఆర్ట్సు "చిత్రం", (19) అంజలీ పిక్చర్సువారి "చిత్రం", (20) అశ్వరాజ్ పిక్చర్సువారి "చిత్రం", (21) ధనలక్ష్మి పిక్చర్సువారి "చిత్రం". (22) జైరామ్ ప్రొడక్షన్సువారి "చిత్రం". (23) కమలశ్రీ ఫిలిమ్సువారి "ధనలక్ష్మి". (24) శ్రీ సరస్వతీ మూవీస్‌వారి "చిత్రం", (25) వ్యర్థశి ప్రొడక్షన్సువారి "చిత్రం", (26) సుగంధి పిక్చర్సువారి "గ్రామదేవతలు", (27) గజేంద్ర ప్రొడక్షన్సువారి "చిత్రం", (28) నలినా పిక్చర్సువారి "చిత్రం", (29) భాగ్యలక్ష్మి ఫిలిమ్సువారి "చిత్రం", (30) మాధవీ ఫిలిమ్సువారి "మనపూజ", (31) సుధా మూవీస్‌వారి "చిత్రం", (32) ప్రకాష్ ప్రొడక్షన్సువారి "చిత్రం" (33) సుయూర్ ప్రొడక్షన్సువారి "ప్రాణస్నేహితులు" (34) సుష్మితా ఆర్ట్ ప్రొడక్షన్సువారి చిత్రం (35) నాగేంద్ర ప్రొడక్షన్సువారి "వాసవీ కన్యకాపరమేశ్వరి" (36) నాగార్జున ఫిలింస్ వారి "చిత్రం" (37) ప్యామి ఫిలిమ్సువారి "చూడబోతే చుట్టాలే" (38) ఎమ్. ఆర్. ఏ. ప్రొడక్షన్సువారి "కీలుగుర్రం" (39) జూపిటర్ "చిత్రం" (40) గణేశ్ వారి "చిత్రం" (41) వెంకట్రామా ఫిలిమ్సువారి "చిత్రం" (42) మురుగన్ బ్రదర్సువారి "నల్లపిల్ల" (43) వెంకటాద్రి పిక్చర్సువారి "కాశీమహాత్మ్యం" (44) మురళీ ఫిలిమ్సువారి "స్వర్ణగిరి" (45) రఘురాం ఫిలిమ్సువారి "[illegible]" (46) కమలశ్రీ పిక్చర్సువారి "తిక్క శంకరయ్య", (47) ప్రసాద్ మూవీస్ "నడమంత్రపు సిరి". (48) లలితశ్రీ పిక్చర్సువారి డాక్యుమెంటరీ చిత్రం. (49) ఎన్. ఎ. టి.వారి శ్రీకృష్ణ "పాండవీయం", (50) రాజ్యం పిక్చర్సువారి "అభిజ్ఞానశాకుంతలం" (51) ఎస్. కళ్యాణరావు అండ్ కంపెనీవారి జాతీయచిత్రం "పుణ్యభూమి" (52) శ్రీ విఠల్ ప్రొడక్షన్ అండ్ కో. "అగ్గిబరాటా" (53) ఎ. వి. ఎమ్. వారి "భక్త ప్రహ్లాద", (54) లలితా శివజ్యోతి ఫిలిమ్సువారి "రహస్యం", (55) బాబూ మూవీస్‌వారి "కన్నెమనసులు", (56) శ్రీదేవీ ప్రొడక్షన్సు "పరమానందయ్య శిష్యులకథ". (57) రవి బృందావారి "పిల్ల చిత్రం". (58) మాధవీ ప్రొడక్షన్సువారి "సింహాచలుడు". (59) అనూరూపావారి "పల్నాటి యుద్ధం" (60) అన్నపూర్ణావారి "చిలకాగోరింక" (61) రిపబ్లిక్ ప్రొడక్షన్సువారి మూడవ "చిత్రం" (62) సురేష్ పిక్చర్సువారి, "శ్రీకృష్ణ తులాభారం" (63) భరత్ ఫిలింస్‌వారి, "భక్తపోతన" (64) అన్నపూర్ణావారి, "ఆత్మగౌరవము" (65) జగపతి పిక్చర్సువారి "ఆస్తిపరులు" (66) గౌరీ ప్రొడక్షన్సువారి, "శ్రీమతి కళ్యాణం" (67) రవీంద్ర ఆర్ట్ పిక్చర్సు "జమీందారు" (68) రేఖా అండ్ మురళీ ఆర్ట్సువారి "మా భూమి". (69) వాహినివారి "రంగుల రాట్నం" (70) పద్మశ్రీ వారి "కొత్తకాపురము". (71) విజయ సారథి ప్రొడక్షన్సువారి "వీరపూజ". (72) శ్రీ రామా పిక్చర్సువారి "సుందరకాండ". (73) మహాలక్ష్మి పిక్చర్సువారి 'శ్రీ ఆంజనేయ యుద్ధం'. (74) హరిహరన్ ఫిలిమ్సువారి 'అమ్మ ఎవరు', (75) కళామందిర్‌వారి "సుప్రభాతం", (76) శ్రీ జయలక్ష్మి పిక్చర్సువారి 'శివలీల'. (77) శ్రీనిలయం పిక్చర్సువారి "శ్రీమతి".

జనవరి 2వ తేదీన 'ఫిలిం బ్యాలెట్; ఓటర్లకు సూచనలు

విజయవాడ, డిసెంబరు 25

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు గారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన జనవరి 2వ తేదీ ఆదివారంనాడు ఫిలిం బ్యాలెటు జరుగుతుంది. ఫిలిం ఫాన్స్ అసోసియేషన్సున్న పట్టణంలో రెండు థియేటర్లలో మ్యాటినీకి, ఆట ఆటలకు బ్యాలెటు పేపరు యివ్వబడుతాయి. ఆ బ్యాలెటులో తెలుపబడిన వివరాలు చదివి అక్కడ ప్రేక్షక మహాశయులు ఓటు చేయవచ్చును. అసోసియేషన్ లేనిచోట్ల పోస్టలు బ్యాలెటుకు కూడా అవకాశం కల్పించబడింది. పోస్టలు బ్యాలట్లు మా కార్యాలయానికి చేరవలసిన ఆఖరు తేదీ జనవరి 6. పోస్టలు బ్యాలెటు పేపరు కావలసినవారు పది పైసల బిళ్ళను కవరులో పెట్టి "ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్, విజయవాడ-2"కు వ్రాయాలి.

అతి త్వరలో విడుదల కానున్న 6 చిత్రాలు

ఇందులో అతిత్వరలో విడుదల అగుటకు ఈ క్రింది 6 చిత్రాలు నిరీక్షిస్తున్నాయి.

(1) సువర్ణా ఫిలింస్‌వారి "ఆట బొమ్మలు" (2) రామకృష్ణ-ఎన్. ఎ. టి. కంబైన్సు వారి 'శ్రీ కృష్ణపాండవీయము' (3) అనురూప వారి పల్నాటి యుద్ధం (4) అన్నపూర్ణావారి "ఆత్మగౌరవం" (5) రవీంద్రా ఆర్టుపిక్చర్సు "జమీందారు" (6) మొనగాళ్ళకు మొనగాడు

'పాదుకా పట్టాభిషేకం'

కాంతారావు రాముడుగా, కృష్ణకుమారి సీతగా అమరావతీ చిత్రవారు నిర్మిస్తున్న 'పాదుకా పట్టాభిషేకం' కూడా జనవరిలో విడుదల కాగలదంటున్నారు, ఇప్పటికి ముగింపు దశలో పడింది. ఇందులో యింకా ధూళిపాళ, రమణారెడ్డి, హరనాథ్, మాలాని, సూర్యకాంతం, లీలావతి, మాలతి, వాణిశ్రీ, విద్య మున్నగువారు నటిస్తున్నారు. రచన: వడాలి; సంగీతం: ఘంటసాల; దర్శకత్వం: అమరావతీ చిత్ర టెక్నికల్ యూనిట్.

'పాదుకా పట్టాభిషేకం'లో శ్రీరాముడుగా కాంతారావు

'నవరాత్రి'

తమిళంలో శతదినోత్సవములు జరుపుకొని విజయవంతంగా ప్రదర్శింపబడిన 'నవరాత్రి' చిత్రమును తెలుగులో పునర్నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి డిసెంబరు 20న మధ్యాహ్నం శ్రీ సారథి స్టూడియోస్‌లో ఓపెనింగ్ ప్రారంభోత్సవం జరిగింది, శ్రీ జెమినీ గణేష్ క్లాప్ కొట్టగా, నవరాత్రి తమిళచిత్ర నిర్మాత శ్రీ ఎ. పి. నాగరాజన్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. శ్రీమతి సావిత్రి తొలి దృశ్యం షూటింగ్‌లో పాల్గొన్నది. ఈ చిత్రంలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు నాయకపాత్ర ధారిగా 9 రకాల భిన్న పాత్రలను పోషిస్తారు. నాయకీ నాయకుల మినహా ఇతర నటీనటులంతా [illegible] చిత్ర నిర్మాణం పూర్తిచేయనున్నట్లు శ్రీ ఎ. పి. సుబ్బారావు తెలియజేశారు. ముహూర్తానికి అనేకమంది నిర్మాతలు, [illegible] రావు, ప్రత్యగాత్మ, నవయుగ అధినేత శ్రీ కె. శ్రీనివాసరావు మొదలగు ప్రముఖులు విచ్చేశారు. దర్శకత్వం: తాతినేని రామారావు; [illegible]

సంక్రాంతికి 'శ్రీకృష్ణ పాండవీయం'

శ్రీకృష్ణ, దుర్యోధన పాత్రలను రెండింటినీ ఎన్. టి. రామారావు పోషించిన, రామకృష్ణ-ఎన్. ఎ. టి. కంబైన్సువారి భారీచిత్రం శ్రీకృష్ణపాండవీయం, సంక్రాంతి పండుగకు విడుదల కాగలదట. రుక్మిణిగా నర్తకీమణి కె. ఆర్. విజయ నటించింది. ఇంకా, గీతాంజలి, రత్న, సత్యనారాయణ, శోభన్ బాబు, కాంతారావు, రాజనాల, ధూళిపాళ, మొదలగువారు నటించారు. రచన: సముద్రాల(సీ); సంగీతం టి. వి. రాజు; నిర్మాత: ఎన్. త్రివిక్రమరావు.

'వీరపూజ'

కాంతారావు, బాలయ్య, నాగయ్య, కాంచన, రాజశ్రీ, జి. వరలక్ష్మి, టి. జి. కృష్ణ మున్నగువారితో విజయసారథి వారు నిర్మిస్తున్న జానపద చిత్రానికి 'వీరపూజ' అని పేరు పెట్టారు.

రచన: వీటూరి; సంగీత: ఘంటసాల; దర్శకత్వం: ఆమంచర్ల శేషగిరిరావు; నిర్మాత పి. [illegible] చౌదరి.

కొత్త సోవియట్ చిత్రం

సోవియట్ సినీప్రేక్షకులు, 'మోల్నియా-1' అనే సోవియట్ కమ్యూనికేషన్ స్పుత్నిక్ ఎలా ఎగురవేయబడిందీ చూడగలుగుతారు. "కాస్మిక్ వంతెన" అనే పేరుతో సోవియట్ కెమేరామెన్, ఒక విజ్ఞాన శాస్త్ర చిత్రాన్ని తయారు చేశారు.

ఆ స్పుత్నిక్ ఎలా రూపొందింపబడిందీ ఈ సంవత్సరంలో అది ఎలా ఎగురవేయబడిందీ ఆ చిత్రం చూపుతుంది. ఈ "మోల్నియా" అనే స్పుత్నిక్ సహాయంతో మాస్కోవాసులు ఇతర నగరవాసులు, తమకు 10 వేల కిలోమీటర్ల దూరానవున్న వ్లాదివోస్టోక్ లాంటి చోటనున్నా, యూరల్ లాంటి ఇతర దేశాలో ఏమి జరుగుతోందో వార్తలను ఎప్పటికప్పుడు తెలుసుకోగలుగుతారు.

"మోల్నియా-1" ద్వారా మాస్కోనుంచి, ప్యారిస్ నగరానికి ప్రసారం చేయబడిన రంగుల టెలివిజన్ చిత్రాన్నికూడా ప్రేక్షకులు ఈ చిత్రంలో చూడగలుగుతారు. (టాస్)

రవీంద్ర ఆర్ట్ పిక్చర్సువారి '[illegible]'లో ఒక దృశ్యం

సారథీ స్టూడియోలో కొత్తఫ్లోర్‌కు శంకుస్థాపన

హైద్రాబాద్‌లో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వసహాయసహకారముల క్రింద సారథీస్టూడియోస్ [illegible] చేసింది. దాంతో సారథీ స్టూడియోలో మూడవ ఫ్లోరు డిసెంబరు 20 తేదీ సాయంత్రం సుప్రసిద్ధ నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు శంకుస్థాపన చేశారు. ఈ ఫ్లోరు ఇదివరకు ఉన్న ఫ్లోరుల కంటే పెద్దది. దీని నిర్మాణం సంవత్సరాది నాటికి పూర్తికాగలదని ఆశిస్తున్నారు.

చాలా నిరాడంబరంగా జరిగిన ఈ ముహూర్తానికి ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నిర్మాత శ్రీ ఎ. వి. సుబ్బారావు, శ్రీ టి. వి. యస్. శాస్త్రి నిర్మాత, దర్శకుడు శ్రీ కె. ప్రత్యగాత్మ, నటీనటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీమతి సావిత్రి, నవయుగ అధినేత శ్రీ కె. శ్రీనివాసరావు, సారథి స్టూడియోస్ మేనేజరు శ్రీ సి. వి. వి. ఆర్. ప్రసాద్, దర్శకుడు శ్రీ ఎ. సంజీవరావు, రచయిత శ్రీ ముళ్ళపూడి [illegible] లిమిటెడ్ మేనేజరు శ్రీ ఎన్ బి గుప్త (స్వస్తిక్) పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తాలూకు శ్రీ యం.వి. సుబ్బారావు మొదలగువారు. పత్రికా ప్రతినిధులు విచ్చేశారు.

అంబికాఫిలింస్

జగ్గయ్య, కాంతారావు, కృష్ణకుమారి, సూర్యకాంతం, క్రొత్తనటుడు శ్రీధర్ లతో అంబికా ఫిలింస్‌వారు తమ ప్రొడక్షన్ నెం. 2ను ప్రారంభించారు. ఈనెలాఖరులోగానే సెట్సుపైకి వెళ్ళనున్న ఈ సాంఘిక చిత్రానికి రచన: 'రాజశ్రీ'; ఛాయ: హరినాథ్; సంగీతం: శివప్రసాద్; నృత్యం: రాజా-చిన్నరాం; నిర్మాత, దర్శకుడు కొండిన్య.

పి. సుశీల, పి. బి. శ్రీనివాస్‌లు పాడిన యుగళగీతాన్ని, ఎల్. ఆర్. ఈశ్వరి పాడిన ఒక నృత్యగీతాన్ని విజయ విక్రమ్ స్టూడియోలో రికార్డు చేశారు.

'దైవమిచ్చిన బిడ్డ'లో జమున

'ఆస్కార్' ఎవార్డుకు భారతీయచిత్రంగా 'గైడ్'

ప్రసిద్ధ భారతీయ నవలా రచయిత ఆర్. కె. నారాయణ్ కథ ఆధారంగా పెరల్‌బక్ సహాయంతో ఇండో-అమెరికన్ సహకారం కృషితో దేవానంద్ నిర్మించిన ఇంగ్లీషు, హిందీ భాషలలో పూర్తి టెక్నికలర్ చిత్రం 'గైడ్' హిందీ చిత్రానికి ఈ సంవత్సరం 'ఆస్కార్' ఎవార్డులో పాల్గొనుటకు ఉత్తమ భారతీయ చిత్రంగా ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ యిండియా వారిచే ఎన్నిక చేయబడినది.

రెండు పాత్రలలోను దేవానంద్, వహీదా రెహ్మాన్ నటించారు. హిందీచిత్రంలో కిషోర్ సాహూ మొదలగు పెద్ద నటులుకూడా కలరు.

ఈ చిత్రానికి దర్శకత్వం: విజయానంద్, సంగీతం: ఎస్. డి. బర్మన్, ఫోటోగ్రాఫ్: ఫాలీమిస్త్రీ. భారతదేశంలో ఈ చిత్రం జనవరి నెలలో విడుదల కావచ్చు. ఆంధ్రదేశంలో శ్రీ దుర్గ ఫిలింస్‌వారు విడుదల చేస్తారు.

విజయపురి నాగార్జున సారస్వత, సాంస్కృతిక సమితి వార్షికోత్సవం

విజయపురిలోని నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితి ద్వితీయ వార్షికోత్సవ సభలు హిల్ కాలనీలోని నాగార్జునసాగర్ క్లబ్‌లో డిసెంబరు 28, 29 తేదీలలో జరుగుతాయి. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభకు 28వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు. వారు సమితిచే నిర్వహించబడు "సంస్కృతి" పత్రిక ద్వితీయ వార్షికోత్సవ సంచికను కూడ ఆవిష్కరిస్తారు. ఈ సంచిక మన వీరసైనికులకు అంకితము చేయబడింది.

మొదటిరోజు సభకు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహిస్తారు. 'కవిసామ్రాట్' శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రసంగిస్తారు.

రెండవరోజుసభకు మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారు. "కరుణశ్రీ" శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి ప్రసంగిస్తారు.

ఈసందర్భంలో సాంస్కృతిక ప్రదర్శనలు గూడ యేర్పాటు చేయబడినవి.

'ఆటబొమ్మలు'

ఎస్. విజయలక్ష్మి, రమణారెడ్డి, జి. వరలక్ష్మి, గీతాంజలి, కాంతారావు ఎస్. వి. రంగారావు, సత్యనారాయణ, రాజబాబు మొదలగువారు నటించిన సువర్ణా ఫిలింస్‌వారి 'ఆటబొమ్మలు' జనవరిలోనే విడుదల కాగలదు అంటున్నారు. రచన: ఎ. కె. మూర్తి; సంగీతం: కోదండపాణి.

ఉదయ భాస్కర్‌వారి 'నవ్వులు - పువ్వులు'

ఉదయ భాస్కర్ పిక్చర్సువారు ఇటీవల "నవ్వులు-పువ్వులు" అనే తమ తెలుగు చిత్రానికి షూటింగ్ ప్రారంభించారు. కృష్ణకుమారి చలంపై ఒక పాటను చిత్రీకరించారు. ఈ చిత్రంలో ఇంకా జగ్గయ్య, శారద, సూర్యకాంతం, [illegible] నటిస్తున్నారు, కథ, మాటలు: 'రాజశ్రీ', పాటలు: నారాయణరెడ్డి, దాశరథి, 'రాజశ్రీ'

మోహన్ పిక్చర్సువారి 'దైవమిచ్చిన బిడ్డ'

"కొరడా వీరుడు" "రాజాధి రాజుకథ" "దొంగలు-దొరలు" మొదలగు చిత్రాలకు సంగీత దర్శకులుగా పనిచేసి చాలా సంవత్సరముల నుండి పరిశ్రమతో పరిచయమున్న యువకుడు కె. పురుషోత్తం వారి సోదరుడు, వి. మోహన్‌రావుగార్లు మోహన్ పిక్చర్సు అను సంస్థను స్థాపించారు. "దైవమిచ్చిన బిడ్డ" అను సాంఘిక చిత్రాన్ని పూర్తి చేస్తున్నారు. ఈచిత్రంలో జమున, కళ్యాణకుమార్, యం. ఆర్. రాధా, నగేష్ నటిస్తున్నారు.

రచన-రాజశ్రీ-సంగీతం-కె. పురుషోత్తం.

డాక్యుమెంటరీ

దేశంలో గాజు, పింగాణీ పరిశ్రమలపై ఫిల్మ్సు డివిజన్ క్రొత్తగా తీసిన డాక్యుమెంటరీ చిత్రం ఈ నెల 17వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల అయింది. దేశంలో గాజు, పింగాణీ గాజు స్ఫటికల తయారీకి సంబంధించిన పరిశ్రమలో ఇంతవరకు సాధించిన అభివృద్ధిని గురించి ఈ చిత్రంలో వివరించారు. గాజు, పింగాణీ సామగ్రుల దూరదర్శిని, సూక్ష్మదర్శినులతో ఉపయోగించే స్ఫటికపు గాజు పలకల ఎగుమతుల అభివృద్ధిని గురించి కూడా ఈ చిత్రంలో వివరించారు.

ఈ నెల 17వ తేదీ దేశవ్యాప్తంగా విడుదల అయిన భారతీయ వార్తా చిత్రాలలో నాగార్జునసాగర్ ద్వితీయ వార్షికోత్సవం, అగ్రగామి ప్రాంతాలలో రాష్ట్రపతి పర్యటన దృశ్యాలకు ప్రాధాన్యం కల్పించారు. [illegible] ప్రారంభోత్సవం, బొంబాయిలో సంయుక్త అరబ్ రిపబ్లిక్‌నుంచి వచ్చిన [illegible] చిత్రాల ప్రదర్శన జరిపారు.

తాష్కెంట్ నగరం

"ఉజ్బెకిస్తాన్‌పై నాకు గల అభిప్రాయం ఏమంటే - అది అద్భుతంగా అభివృద్ధి చెందింది అని. దీనిని చాలాముందే నాకు సంగతి తెలుసు. నేను తాష్కెంటు నగరాన్ని ఇదివరకే చూశాను కాని అది ఎంత త్వరగా అభివృద్ధి చెందుతున్నదీ చూశాను. నేను సందర్శించిన సమస్త వ్యవసాయ క్షేత్రాలలో ఎటువంటి పురోగమన వాతావరణం వున్నదో తెలుసుకున్నాను. ఎక్కడ చూసినా అలాంటి త్వరిత పురోగమన వాతావరణమే కనిపిస్తుంది."

(1961లో తాష్కెంటు పత్రికా విలేకరులకు నెహ్రూ యిచ్చిన ఇంటర్వ్యూ నుండి)

ఉజ్బెకిస్తాన్ రాజధాని శీతాకాలంలోగనుక ఎవరైనా వెళ్ళితే అక్కడ 20 డిగ్రీల సున్నాకు మించి [illegible] ఏడాది పొడుగునా ఆకుపచ్చగానే మొక్కలన్నీ తెల్లని మంచు ముసుగులను కప్పుకొని ఉండడం చూడగలరు. అయితే, అదే శీతాకాలంలో, సున్నా డిగ్రీ ఇరవై డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే వేడిమి, ప్రకాశవంతమైన రోజులను గూడా అనుభవించగలరు. ఆకాశం మేఘాలతోనిండివున్నా, నగరం సూర్యకాంతితో నిండి ఉన్నట్లుంటుంది.

వసంత శోభను ధరించిన తాష్కెంట్ నగరం ఏడాది పొడుగునా ప్రకాశమానంగానూ మనోహరంగానూ ఉంటుంది. నగరంలో ప్రతి ఒక్క మిలియన్ పౌరుడికీ నాలుగేసి మిలియన్ల పూల చెట్లున్నాయి. నగరం గుండా అన్ని వైపులకూ పోయే వీధులూ, కాలువలకు రెండు ప్రక్కలా ఓక్, యాపిల్, చెస్ట్ నట్, పోప్లార్, ఎల్మ్, ప్లేన్ చెట్లున్నాయి. ఇప్పు పండ్లతోటలు, ద్రాక్షతోటలు ఒకిలో ఒదిగి ఉన్నట్లుంటాయి. పూలతోటల్లో మెట్ట తామర, రోజా, లిల్లి పువ్వులు ఇంద్రధనస్సు రంగులను ప్రతిబింబిస్తుంటాయి.

అనేక విషయాల్లో తాష్కెంట్‌ను పెద్ద పెద్ద యూరోపియన్ పట్టణాలతో పోల్చవచ్చును. ఎన్నో అంతస్థుల ఇటుక, కాంక్రీట్ నివాస భవనాలున్నాయి. అంగళ్ళమీదా, కాలువల మీదా, పెద్ద పెద్ద వంతెనలున్నాయి. చౌకలలో అలంకారంగా మెట్లు మెట్లుగా ఉన్న జలయంత్రాలున్నాయి. టెలివిజన్ స్టూడియో గోపురం సుదూరానికి కూడా కనపడుతూ వుంటుంది. అన్నిటికన్నా ముఖ్యంగా చిలాంజార్ వుంది.

తాష్కెంట్‌లో అడుగుపెట్టి పెట్టగానే ఈ మాట చెవిని పడుతుంది. కళ్ళముందే పెరిగి పోతున్న ఒక నివాస ప్రాంతం పేరది.

అది "నగరంలో నగరం" లాంటిది. దాని నిర్మాణం బ్లాకుల వారీగానూ, మైక్రో జిల్లాల వారీగానూ సాగుతూంది. ఇక్కడ చాలా భాగం [illegible] ఇప్పు అనేకవైపుల తలవాకిలి కలిగి వున్నాయి, కొన్ని వంద ఫ్లాట్లు అర్ధచంద్రాకారంగా వున్నాయి. ప్రతి బ్లాకుకు సొంతంగా పాఠశాల, షాపులు, సౌకర్యాలసంస్థ వున్నాయి. భోజనశాలల్లో క్రీడా సరాలూ, పిల్లల ఆటస్థలాలూ, ఈత కొలనులూ వున్నాయి. ఇక్కడి యిళ్ళ చుట్టూ చెట్లూ, పొదలూ, పూలమొక్కలూ వున్నాయి.

ప్రతి ఒక్క బ్లాకునూ వాస్తు శాస్త్రజ్ఞులు అసాధారణమైన, స్వంత పోకడ ప్రస్ఫుటంగా కనబడుతుంది, [illegible]

ఎప్పటికప్పుడు వున్న చతుర్భుజాలాంటి ఇళ్ళ కేఫ్లు, రెస్టారెంట్లూ, ముందుభాగాలు అల్యూమినియం తాపిన డిపార్ట్మెంటు స్టోర్సులూ, అద్దాలూ, కాంక్రీటుతో సమానాంతర చతుర్భుజాకారాల్లో నిర్మించిన తెల్లని భవనాలూ, నల్లరాతితో నిర్మించిన మార్గాల్లోనూ ఇలా సర్వత్రా అపూర్వంగా తాష్కెంటు బాయలు కనబడతాయి.

నగరంలో చాలా మేరకు [illegible] ఇప్పుడు కనబడుతూ, చిరపరిచితమైనవే [illegible] దాని కొత్తగా నిర్మాణమయినదే. పూర్వం అక్కడవున్న వంకర టింకర, ఇరుకు సందులు, మట్టికొంపలూ, వీధివైపు కాకుండా పెరటివైపు మాత్రమే ఉండే వాటి కిటికీలూ నగరం పర్యటనలోని [illegible] దీపాలూ - ఇవన్నీ నగరంలోని పురాతనవారికి దాఖలా [illegible]. ప్రాచీన మసీదులూ, చెదురు మదురుగా వున్న, పురాతన రష్యా సామ్రాజ్య అధికారుల, స్థానిక వర్తక ప్రముఖుల ఇటుక భవనాలు మాత్రమే. ఆనాటి నగరంలో కొత్తగా వచ్చినట్లు కనబడేవి. తక్కినవన్నీ దాకి తెచ్చు లేకుండా ఉన్న మట్టికొంపలే.

1720 నాటి తాష్కెంటు [illegible]

అనేక శతాబ్దాల్లోకన్నా ఈ నలభై ఏళ్ళ లోనే తాష్కెంటు ఎంతో ఎక్కువగా మారిపోయింది. అయితే, అంతా ఒక్కసారే అమాంతంగా జరిగిపోలేదు. మొట్టమొదట ఇళ్ళకు విద్యుచ్ఛక్తి, సీటి నీళ్ళను అందజేశారు, దుమ్మురేగిన వీధుల స్థానంలో తారు రోడ్లు వచ్చాయి. పై అంతస్థులు లేని ఇళ్ళు పోయి, అనేక అంతస్థులు కలిగి, సకల సౌకర్యాలూ సమకూర్చిన భవనాలు వెలిశాయి. ఇంత పెద్దదిగా పెరిగి పోతున్న నగరానికి, అంతవరకున్న వీధులు చాల ఇరుకు అనిపించాయి. అప్పుడు వాటిని వెడల్పు చేశారు. అవి రెండు ప్రక్కలా చెట్లు నాటిన విశాలమైన రోడ్లయాయి. ఆ తరువాత నగరం మరింత పెరగనారంభించింది.

నగరంలో నేడు యాభైకి పైగా ఉన్నత పాఠశాలలూ, ప్రత్యేక శిక్షణా పాఠశాలలూ ఉన్నాయి. ప్రజల్లో ప్రతి 10 మందికి ఒకరు చొప్పున విద్యార్థి ఉన్నారు. ఉజ్బెకిస్తాన్ విజ్ఞాన పరిషత్తులోనూ, డెబ్బై పరిశోధనాసంస్థలలోనూ, 11,000 మందిసిబ్బంది పనిచేస్తున్నారు. తాష్కెంట్ లోని పరిశ్రమలు, ముఖ్యంగా ఇంజనీరింగ్ పరిశ్రమలు, ఎంతో ఉన్నత స్థాయికి అభివృద్ధి చెందాయి. అంతేగాక ఆ నగరంలో ఒక ట్రాక్టర్ నిర్మాణ కర్మాగారం, రసాయనిక పరిశ్రమ, లోహనిర్మాణ [illegible] గృహనిర్మాణ సామగ్రి తయారుచేసే ఫ్యాక్టరీలు ఇతర ఆధునిక పరిశ్రమలు కూడా వున్నాయి.

ఒక్క తరంలోనే ఇక్కడ జరిగిన మార్పులు నిజంగా ప్రశంసనీయమైనవి. అడుగడుగునా మనకా మార్పులు కన్పిస్తూనే వుంటాయి. తమ ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి వారి జీవితం ఎక్కువ సౌఖ్యవంతంగానూ, ఆనందదాయకంగానూ, కాంతియుతంగానూ, వుండేట్లు చేయడానికి ఉజ్బెక్ శాస్త్రజ్ఞులు అసాధారణమైన కృషిచేస్తున్నారు.

గుంటూరు ఎ. ఐ. సి. సి. డాక్యుమెంటరీ చిత్రం

ప్రముఖ డాక్యుమెంటరీ చిత్ర నిర్మాతలు ఎస్. కళ్యాణరావు అండ్ కంపెనీవారు ఇటీవల గుంటూరులో జరిగిన అఖిలభారత కాంగ్రెసు మహాసభలపై సుమారు 3 వేల అడుగుల తీసిన చిత్రమును ఆంధ్రలో [illegible] వారి శ్రీనివాసకోటూ, తదితర కేంద్రాలలోను డిసెంబరు 25వ తేదీన ప్రీమియర్ ఫిలిమ్సు వారు విడుదల చేశారు. ఆ చిత్రంలో కాంగ్రెస్ పూర్వ చరిత్రను తెలిపే నాలుగు జాతీయ గీతాలు వున్నాయి.

నెహ్రూ, రాజేంద్రప్రసాద్, మహాత్మాగాంధీ ఉన్న నాటి '[illegible]' దీనిలో ప్రత్యేక ఆకర్షణ. సినీనటుడు జగ్గయ్య రచించిన "రక్తతర్పణ" నాటికను కూడా చేర్చారు. ఇది మరొక ప్రత్యేకాకర్షణ.



డిసెంబరు 31తో మూడు రోజుల ప్రదర్శన పూర్తికానున్న "సి. ఐ. డి."లో జమున, రామారావు, పండరీబాయి.

1966 క్యాలెండరు

కూర్పు: శ్రీ కె. వి. స్వామి

	1	2	3	4	5	6	7
	8	9	10	11	12	13	14
	15	16	17	18	19	20	21
	22	23	24	25	26	27	28
	29	30	31	*	*	*	*
మే 31	ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని
ఆగస్టు 31	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని	ఆది
ఫిబ్రవరి 28 : మార్చి 31 : నవంబరు 30	మం	బుధ	గురు	శుక్ర	శని	ఆది	సోమ
జూన్ 30	బుధ	గురు	శుక్ర	శని	ఆది	సోమ	మం
సెప్టెంబరు 30 : డిసెంబర్ 31	గురు	శుక్ర	శని	ఆది	సోమ	మం	బుధ
ఏప్రిల్ 30 : జూలై 31	శుక్ర	శని	ఆది	సోమ	మం	బుధ	గురు
జనవరి 31 : అక్టోబరు 31	శని	ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర



కృష్ణా - పశ్చిమ గోదావరిజిల్లాల సరిహద్దుల్లోగల ఉప్పుటేరు వద్ద ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్

వాటర్ ప్లాంటుకు ప్రారంభోత్సవం

విజయవాడలో ఉపరాష్ట్రపతి చే

విజయవాడ, డిసెంబరు 24

ప్రజలు మంచి ఆలోచనలతో, సుఖమయ జీవితాన్ని గడపాలంటే వారు పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా వుండటం అవసరం, అందుకోసం ప్రజలందరికీ కనీసం మంచి నీటిని సరఫరా చేయాలి, అని ఉపరాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ నేడిక్కడ 50 లక్షల గ్యాలన్ల మునిసిపల్ వాటర్ ప్లాంటుకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

పరిశుభ్రమైన నీటిని ప్రజలకు సరఫరా చేయటం ద్వారా మరణాల సంఖ్యను తగ్గించవచ్చునని ఆయన అన్నారు. అనారోగ్యంతో నిశ్చేష్ట జీవితాన్ని గడిపే ప్రజల నుండి ఉత్తమాశయాలను, ఆలోచనలను ఆశించటం అవివేకం అని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి రాష్ట్ర మున్సిపాలిటీల మంత్రి శ్రీ చెంచు రామానాయుడు అధ్యక్షత వహించారు.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఖుమాస్ ఉపరాష్ట్రపతికి స్వాగతం పల్కుతూ ఈ పథక నిర్వహణలో కేంద్రమంత్రి శ్రీ కె. యల్. రావు చేసిన సహాయానికి కృతజ్ఞతలుచెప్పారు.

పట్టణంలో ప్రస్తుతం వున్న నీటి సరఫరా ఏర్పాట్లను వివరిస్తూ, ముందుముందు ఇతోధికంగా పట్టణ ప్రజానీకానికి నీటి సరఫరా కావించేందుకు పురపాలక సంఘం తలపెట్టిన పథకాలను స్థూలంగా వివరించారు. వాటర్ వర్క్స్ సూపరింటెండింగ్ ఇంజనీరు పథకాన్ని వివరిస్తూ నివేదికను సమర్పించారు.

సభాధ్యక్షులు రాష్ట్ర మంత్రి శ్రీ చెంచు రామానాయుడు మాట్లాడుతూ జనాభా పెరుగుదల అతివేగంగా జరుగుతున్నందువల్లనూ, విజయవాడ పట్టణం కొలది కాలంలో పెద్ద నగరంగా రూపొందే సూచనలు కన్పడుతున్నందు వల్లనూ, నీటి సరఫరా ఏర్పాట్లను ఎక్కువచేయాలని అన్నారు.

పెద్దపెద్ద వాటర్ ప్లాంటులను, రిజర్వాయర్లను నిర్మించటంతో సరిపోదని, క్రమమైన నీటి పంపిణీ విధానం అమలులోకి రావాలని ఆయన అన్నారు.

పురపాలకసంఘ ఉపాధ్యక్షులు శ్రీ దళవాయి సుబ్బరామయ్యగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

ఈ వాటర్ ప్లాంటు ఫలితంగా పట్టణంలో ఇప్పుడు నీటిసరఫరాకలిగివున్న ప్రాంతాలలో ప్రజలకు మాత్రమే అధికంగా నీరు లభ్యం కాగలదని, ఇంతవరకూ నీటి సరఫరాలేని ప్రాంతాలకు ఈ వాటర్ ప్లాంటువల్ల ఉపయోగంలేదని కొందరు భావిస్తున్నారు.

ఆ తర్వాత ఉపరాష్ట్రపతి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను సందర్శించారు. సిరీస్ కంపెనీవారు ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొన్నారు. అక్కడ శ్రీ జాకిర్‌హుస్సేన్ ప్రసంగిస్తూ దేశంలో పరిశ్రమలు పెంపొందవలసిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. శ్రీ జి. యస్. రాజు ఉపరాష్ట్రపతికి తమ కంపెనీలోని లేబొరేటరీని చూపించారు.

రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

శాస్త్రీయ సంగీతాన్ని స్థానిక సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నేదునూరి కృష్ణమూర్తి వినిపించారు.

నాజర్ దళంవారు బుర్రకథ చెప్పారు.

ఉపరాష్ట్రపతి నేడురాత్రి ఇక్కడ నుంచి మద్రాసు వెళ్తున్నారు.

ఈ పథకానికి మొత్తానికి 30 లక్షల రూపాయలు ఖర్చు అయినట్లు అంచనా వేశారు. 2½ లక్షల స్థిరనివాసులు, 40 వేల మంది వచ్చిపోయే జనాభా గల విజయవాడకు రోజూ 40 లక్షల గాలన్ల నీరు కావలసివుంది.

ఈ నీటిలోసగం బోరింగ్ పంపులనుంచి ప్రజలు నీరు తెచ్చుకుంటున్నారు. అయితే యీ పథకం ప్రకారం తొమ్మిది చదరపు మైళ్ళగల విజయవాడలో మూడు మైళ్ళవరకే నీటిగొట్టాలు వేశారు. ఇంకా 6 మైళ్ళ పట్టణానికి నీటి సరఫరా చేయవలసివుంది.

స్వతంత్ర ఆర్థిక అభివృద్ధి సాధనకు భారతదేశం కృషి

సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' హర్షం

మాస్కో, డిసెంబరు 23

పారిశ్రామికీకరణను సాధించేటందుకూ, తన స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను నిర్మించుకొనేటందుకూ భారత దేశం చేస్తున్న కృషికి హర్షిస్తూ సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా నేడొక ప్రత్యేక వ్యాసం ప్రచురించింది.

అంతర్జాతీయ శాంతికోసం, వివిధ దేశాలతో మైత్రికోసం చేస్తున్న కృషి భారతదేశానికి కీర్తి ప్రతిష్ఠలనూ, గౌరవాన్ని ఆర్జించిపెట్టింది. అంతర్జాతీయ రంగంలో దాని పలుకుబడికి దోహద మిచ్చింది. భారతదేశం అనుసరిస్తున్న ప్రపంచ శాంతిని పటిష్ఠంచేసే విధానం ఆదేశం తన స్వీయ అభివృద్ధి సాధించే కోసం తన కున్న సమస్యలను పరిష్కరించుకొనే కోసం జరుపుతున్న ప్రయత్నంతో ముడిపడివుంది. ఆ దేశ భవిష్యత్తు దీనిపైనే ఆధారపడి వుంది.

భారతదేశం పారిశ్రామికీకరణ సాధించిందనేది నిర్వివాదమే. అయితే అది ఆ రంగంలో సాధించిన విజయం దేశ అవసరాలకు తగినంత పెద్దఎత్తున లేదు. ఆ విషయంలో అనేక యిబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. పశ్చిమదేశాలు ఆ యిబ్బందుల్ని అధిగమించేందుకు భారత దేశానికి ఎలాంటి రాయితీలు చూపడానికి సిద్ధంగా లేవు.

ఆహార సమృద్ధి

భారతదేశం తనవనరులను పెంపొందించుకోవడం ద్వారా ఆహార సమస్యను పరిష్కరించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నది. వచ్చేకొలది సంవత్సరాలపాటు ఆ దేశం నిర్వర్తింపవలసిన కర్తవ్యాల్లో అదే ప్రముఖమైన అంశంగా వుంటుంది.

విద్యారంగంలో భారతదేశం సాధించిన ప్రగతిని కూడా ఇజ్వెస్తియా హర్షించింది.

1970 నాటికి భారత - రష్యా వాణిజ్యం రెట్టింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 24

1970 నాటికల్లా భారత సోవియట్ దేశాల మధ్య వర్తక వాణిజ్యాలను సాలీనా 300 కోట్ల రూపాయలస్థాయికి పెంపొందించేటందుకు (యిప్పుడున్న ప్రమాణానికి రెట్టింపు) ఉద్దేశించిన ఒక ఒప్పందంమీద 1966 జనవరి రెండో వారంలో సంతకాలు జరుగనున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ సందర్భంగా సోవియట్ విదేశ వాణిజ్య మంత్రి పాటోలిచెవ్ మరి కొందరు ఉన్నతాధికారులను వెంటబెట్టుకొని జనవరి 4 వ తేదీన ఢిల్లీ వస్తున్నారు.

సోవియట్ వాణిజ్యవేత్తల ఒక ఉన్నతాధికార బృందం యిప్పటికే మన దేశం వచ్చి వున్నది. వారు పై ఒప్పందానికి సంబంధించిన వివరాలను తయారుచేసే పనిలో నిమగ్నులై వున్నారు.

ఈ ఒప్పందం కోసం జరిగే సంప్రదింపుల్లో మన ప్రతినిధి వర్గానికి వాణిజ్యమంత్రి మనూభాయ్ షా నాయకత్వం వహిస్తారు.

పరస్పరం ప్రయోజనకరంగావుండే పద్ధతిలో ఉభయ దేశాల్లో కొత్త పరిశ్రమలను నిర్మించే విషయం కూడా వారు చర్చింపుతారు.

పాకిస్తాన్ కవ్వింపులు

న్యూఢిల్లీ, డిసెంబరు 24

ఈ నెల 21, 22 తేదీలలో లాహోర్ రంగంలో పాక్ సైనికులు ఆరుసార్లు యుద్ధవిరమణ ఉల్లంఘనలు జరిపారు. హుసేనీవాలా, మామ్‌దోట్, ఫాజిల్కా, చమన్‌వాలా ప్రాంతాలపై పాకిస్తాన్ సైనికులు ట్రెంచ్ మార్టరు పాటులతో, కాల్పులు జరిపారు. ఖుర్కీ, ఖానిన్, జహమాన్ కెంకరాన్ ప్రాంతాలలో పాక్ సైనికులు కందకాలు త్రవ్వుతున్నారు.

ఈ నెల 22 కాశ్మీరు రంగంలో జాన్‌ఘర్ వద్ద భారత భూభాగంలోనికి పాకిస్తాన్ దళాలు చొచ్చుకొని వచ్చారు. భారతీయ దళాలు వారిని తరిమికొట్టి యిద్దరిని కాల్చివేశాయి. ఒకరు పట్టుబడ్డారు.

ఇలాంటి ప్రయత్నమే మెంధార్‌రంగంలో కూడా జరిగింది. ఇక్కడ కూడా ఒక పాక్ సైనికుడు గాయపడ్డాడు.

జమ్మూ-కాశ్మీరు, రంగంలో మొన్న పాక్ దళాలు 10 సార్లు యుద్ధవిరమణ ఉల్లంఘనలు జరిపాయి. కార్గిల్, కెరాన్, యూరీ, పూంచ్ రంగాలలో పాక్ సైనికుల రక్షణ చర్యలను కట్టుదిట్టం చేస్తున్నారు.

మొన్న రాజస్థాన్‌లోని నగరమైన గాద్రా మీద గుర్తు తెలియని విమానాలు ఎగిరాయి. మియాజిలాన్ సమీపంలో వున్న భారతీయ స్థావరాన్ని ఆక్రమించడానికి పాకిస్తాన్‌దళాలు ప్రయత్నించాయి. అయితే భారత దళాలు సర్వసన్నద్ధంగా వుండటంతో అక్కడ నుండి ఉపసంహరించుకున్నాయి.

విజయవాడ, మాంటిస్సోరి పాఠశాలలో బాలల ఆటవస్తువుల కేంద్రానికి ఉపరాష్ట్రపతి ప్రారంభోత్సవం

బోనస్ చట్టం అసమగ్రత కారణంగా ప్రబలుతున్న పారిశ్రామిక అశాంతి

ఐ. యన్. టి. యు. సి. వార్షిక నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 23

బోనస్ సమస్యమీద నిరంతరంగా కొనసాగుతున్న తగాదాల దుష్ఫలితం అప్పుడే పారిశ్రామికరంగంలో ప్రతిఫలించ నారంభించింది. అని ఐ. యన్. టి. యు. సి. 1965 వ సంవత్సరపు వార్షిక నివేదికలో చెప్పబడింది.

ఈ నివేదికను 26 వ తేదీన భిలాయ్‌లో ప్రారంభం అవుతున్న ఆ సంస్థ 16 వ వార్షిక మహాసభకు సమర్పించే కోసం సిద్ధం చేశారు.

బోనస్ చట్టంలోని ప్రధాన అంశాలను చాలావాటిని సవాలుచేస్తూ, పారిశ్రామిక యజమానులు అప్పుడే కోర్టుల కెక్కారు అని ఆ నివేదిక తెలియజేసింది.

పరిశ్రమల మూత

కొన్ని పరిశ్రమలు ముడి సరుకు కొరత కారణంగా మూతపడే పరిస్థితి యేర్పడింది. కొన్ని అప్పుడే మూత పడిపోయాయికూడా. జౌళి పరిశ్రమ వంటి వాటిల్లో పెద్ద పెట్టున లేఆఫ్‌లు, పని నిలుపుదలలు ప్రారంభమైనవి. నిరుద్యోగం ప్రబలింది అని ఆ నివేదిక తెలియ జేసింది.

తమ ప్రయోజనాలపట్ల యిలాంటి కష్టనష్టాలు జరుగుతున్నా దేశరక్షణ కృషికి విఘాతం కలుగకుండావుండేటందుకని కార్మికవర్గం తన సమ్మె అనుమతుల్ని స్వచ్ఛందంగా మూలపెట్టింది. ఏవిధమైన ఆందోళనలను విరమించింది. కార్మికవర్గం ప్రదర్శిస్తున్న యీ త్యాగనిరతిని పరిశ్రమదారులు తమ స్వీయ లాభార్జన కోసం దుర్వినియోగ పరుచుకుంటున్న ఫిర్యాదులు వస్తున్నవి అని అందులో చెప్పారు.

పారిశ్రామిక అశాంతికి కారణాలు

పారిశ్రామిక రంగంలో అశాంతి, అస్థిరతకు కారణాలని చెబుతూ, ఈ నివేదిక ఒకే పరిశ్రమలో అనేక యూనియనులుండటాన్ని పేర్కొన్నది. ఇందుకు బాధ్యత ప్రభుత్వానిదీ, వ్యక్తులదీ, రాజకీయ పార్టీలదీ కూడానని చెప్పింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బలీయమైన, యోగ్యత కార్మికోద్యమాన్ని ప్రోత్సహించే పథకమే లేదని విమర్శించింది. అన్ని ట్రేడ్ యూనియన్లనూ సమాన దృష్టితో చూస్తుననే పేరిట ప్రభుత్వం ఐ. యన్. టి. యు. సి. కి అన్యాయం చేస్తున్నదనీ, ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో ఐ. యన్. టి. యు. సి. యూనియన్ల అభివృద్ధికి అడ్డుతగులుతున్నదనీ చెప్పింది.

ప్రభుత్వరంగ పరిశ్రమల నిర్వాహకులు పోషలికంపట నమ్మకంగలవారూ, పరిశ్రమల నిర్వహణలో నిష్ణాతులూ అయివుండాలని యీ నివేదిక కోరింది.

తాష్కెంట్ సభ ఖాయం

ప్రధాని శాస్త్రి

న్యూఢిల్లీ, డిసెంబరు 24

తాష్కెంటు సమావేశం అనుకున్న విధంగా జరుగుతుంది. ఈ విషయమై యెటువంటి క్లిష్ట పరిస్థితులు యేర్పడలేదు. అని ప్రధాని శాస్త్రి నేడిక్కడన్నారు.

కలకత్తా నుండి ఢిల్లీ తిరిగి వచ్చి పాలం విమానాశ్రయంలో పత్రికల వారితో ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి జనవరి మూడున తాష్కెంటు బయలు దేరాలని అనుకుంటున్నానని అన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో, తాను జనవరి, 4, గానీ లేక 5 న గానీ సమావేశ మవుతానని, యిది పాక్ అధ్యక్షుని రాకమీద ఆధారపడి వుంటుందని శ్రీ శాస్త్రి అన్నారు.

తాష్కెంటు సభ సులభ సాధ్యంగా వుంటుందా అని ఒక విలేకరి ప్రశ్నించగా అదంతా అక్కడి చర్చలమీద ఆధారపడి వుంటుందని సమాధాన మిచ్చారు.

విదేశ వ్యవహారాలమంత్రి స్వరణ్‌సింగ్ మాస్కోకు వెళ్ళడం ఆశ్చర్యకరంగా వున్నదని యీ పర్యటనకు తాష్కెంటు సమావేశానికీ ప్రాముఖ్యమైన సంబంధం వుందా అని ప్రశ్నించగా సోవియట్ ఆహ్వానం మీదట స్వరణ్‌సింగ్ అక్కడకు వెళ్ళారని శ్రీ శాస్త్రి అన్నారు. ఈనెల23నుండి25వరకు తనను పలుకాగా వుంటుందని సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో తెలియపరచిన మీదట రంగూన్‌లో వున్న స్వరణ్‌సింగ్‌కు యీ విషయం తెలియపరచబడిందని. వెంటనే ఆయన అక్కడకు వెళ్ళారని శ్రీ శాస్త్రి అన్నారు.

తాష్కెంటు సమావేశం పైగూడా గ్రోమికోతో స్వరణ్‌సింగ్ చర్చలు జరుపుతారని శ్రీ శాస్త్రి ప్రశ్నలకు సమాధానంగా అన్నారు.

ఈసమావేశ కార్యక్రమం తాష్కెంటులో నిర్ణయింప బడుతుందని శ్రీ శాస్త్రి అన్నారు.

ఆయూబ్‌ఖాన్‌కు తనకు మధ్య జరిగే సంభాషణలలో "అవసరమైతే" సోవియట్ ప్రధాని కొసిగిన్ హాజరవుతారని శ్రీ శాస్త్రి అన్నారు.

తాష్కెంటునుండి తిరిగి వచ్చేటపుడు ఒక రోజుపాటు కాబూల్‌లో ఆగాలని అనుకొంటున్నానని, అయితే తేదీ నిర్ణయం చేయబడలేదని శ్రీ శాస్త్రి అన్నారు.

ఫైర్‌మన్ చమన్‌లాల్‌కు అశోకచక్ర అవార్డు

న్యూఢిల్లీ, డిసెంబరు 23

పాకిస్తాన్ విమానదళం జరిపిన కాల్పులకు డీజెలు నూనె తీసుకొని పోతున్న గూడ్సు రైలు మంటలకు ఆహుతి అయిపోతున్న సమయంలో ఉత్తర రైల్వేలోని చమన్‌లాల్ అనే ఫైర్‌మన్ తాను ఏమైపోతానో అనే విషయం కూడా లెక్కచేయకుండా, అతి ధైర్యంతో రైలును రక్షించి, ఆమంటలలో అతడు చనిపోయాడు, ఆయనకు అశోకచక్ర బిరుదు ప్రదానం చేయబడింది.

ఉత్తర రైల్వేలోని అమృతసర్ - పఠాన్ కోట సెక్షన్లో గురుదాస్‌పూర్ స్టేషనువద్ద 1965 సెప్టెంబరు 13 న పై ఘటన జరిగింది.

చమన్‌లాల్ తన ప్రాణాలను లక్ష్యపెట్టకుండా ప్రదర్శించిన ధైర్యం, దూరదృష్టి మూలంగా మిగిలిన వాగన్లను, అందులోని డీజెల్ నూనెను మంటలకు ఆహుతి కాకుండా రక్షించడమే కాకుండా, రైల్వే స్టేషన్లో వున్న చాలమంది ప్రాణాలను కూడా కాపాడారనీ, తన కర్తవ్యంపట్ల చమన్‌లాల్ ప్రదర్శించిన పట్టుదల, ధైర్యం, స్వార్థరాహిత్యం ఒక ఉదాహరణగా నిలచి వుంటాయనీ అవార్డుతో బాటు యిచ్చిన సన్మానం తెలియజేసింది.

ఒక్కొక్క బస్సులో 718 మంది ప్రయాణీకులు కూర్చొనుటకు వీలైన మూడు పెద్ద బస్సులను మాస్కోవీధుల్లో నడిపి పరిశీలన జరుపుతున్నారు.

కోయంబత్తూరు మరమగ్గాల ఫ్యాక్టరీ యజమానుల రిట్

మద్రాసు హైకోర్టు ఆమోదం

మద్రాసు, డిసెంబరు 23

తమ మరమగ్గాల ఫ్యాక్టరీకి రాష్ట్ర విద్యుత్ బోర్డునుండి విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా సలహాయివ్వాలని కోరుతూ కోయంబత్తూరు జిల్లా మరమగ్గాల ఫ్యాక్టరీ యజమానులు పెట్టుకున్న రిట్ పిటీషన్లను మద్రాసు హైకోర్టు ఆమోదించింది.

మరమగ్గాల ఫ్యాక్టరీవారు డిమాండ్ చేస్తూ పిటీషన్ల దాఖలుచేసే అవకాశంలేదని, అత్యవసర పరిస్థితి దృష్ట్యా ప్రస్తుత విద్యుత్ కొరత ఏర్పడిందని కోర్టు అనుకుంటున్నదని అభిప్రాయపడింది.

కాబట్టి యీ డిమాండ్‌లను పరిశీలించే అధికారం విద్యుచ్ఛక్తిబోర్డుకే వదిలివేస్తూ కోర్టు తన అభిప్రాయాన్ని తెలియ చేసింది.

బొంబాయి జౌళి పరిశ్రమల కమిషనర్ నుండి అనుమతి పత్రాలు పొందనందువల్ల యీ దరఖాస్తు దారులకు విద్యుత్ సరఫరాను ఆపివేశారు.

ఇలాంటి అనుమతి పత్రాలు పొందిన వారికే విద్యుత్ సరఫరా చేయవలసిందిగా యీ కోర్టు తెలియ చేసింది.

ఐ. యన్. టి. యు. సి మహాసభకు అధికార్ల గృహదానం

భిలాయ్, డిశంబరు 25

నివాస గృహాల కొరత అనేది దేశమంతటా వుంది. పెద్ద నగరాలు, పట్టణాలు పారిశ్రామిక కేంద్రాలలో ఈ కొరత మరీ జాస్తి అని చెప్పనక్కరలేదు.

కాని కార్మికులకోసమని భిలాయ్‌లో కట్టిన నివాసగృహాలు ఖాళీగా పడివున్నాయి. వీటిని భిలాయ్ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకోసం ఫ్యాక్టరీ తరపున నిర్మించారు.

కార్మికులు ఈ ఇండ్లలో వుండటానికి ఇవి పనికిరావు అని కాదు. ఖాళీగావున్నవి కేటాయింపు అయితే ఇచ్చినకే అయ్యాయి. ఆ ప్రకారం కార్మికులు యిండ్లలో ప్రవేశించాలని ఆతురతపడుతున్నారు. కానివారిని ప్రవేశింపనీయటంలేదు.

కారణం? ఈ సంవత్సరం ఐ. యన్. టి. యు. సి. సదస్సులు భిలాయ్‌లో 24 వ తేది నుంచి జరుగుతుందని ముందుగానే తెలుసుకున్న ఫ్యాక్టరీ అధికారులు తరఫునాలో పాల్గొనే ప్రతినిధులకు బసచేసేవారి కోసం ఖాళీగా వుంచారు.

అందువల్ల జనవరిదాకా యిండ్లలో ప్రవేశించడానికి వీలులేదన్నారు. కొన్ని నెలల నుంచి ఇలా ఖాళీగా వుంచిన యిండ్లు 10 లేక 15 కాదు. 1600 వరకూ వున్నాయి. ఇంత కాలంనుంచి ఖాళీగా వుంచినందువల్ల వచ్చే అద్దెనష్టం ఎవరు భరిస్తుకాకో?

సభలు - సమావేశాలు

నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశము నెల్లూరులో తేది 28-12-65 సాయంత్రం 6 గంటలకు జరుగుతుంది. కార్యవర్గ సభ్యులంతా ఇదే నోటీసుగా భావించి సకాలములో రావాలని శ్రీ బి. శంకరయ్యగారు కోరుతున్నారు.

శాంతి మహాసభ

(1 వ పేజీ తరువాయి)

వీరోచితంగా పోరాడి ప్రాణార్పించిన భారతీయ సైనిక వీరులకు మహాసభ జోహార్లు సమర్పించింది.

పోలెండ్ ప్రఖ్యాత అణుశాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ లాంగ్, మహానాయకులు షోలింగర్ మృతికి సభ గాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది.

సంతాప తీర్మానాలను సభాధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రతిపాదించారు.

మహాసభ ప్రాంగణం వద్ద స్వర్గీయ దుగ్గిరాల రాజశేఖరరావు పేరిట ప్రధాన ద్వారాన్ని ఏర్పాటు చేశారు.

స్వర్గీయ డా. అచ్చమాంబ పేరిట సభా వేదిక ఏర్పాటు చేయబడింది.

శాంతి మహాసభ సందర్భంగా పట్టణమంతా దృగ్గోచరమౌతున్న కూడలి ప్రాంతాలలో శాంతి పతాకాలు ఎగురవేయబడ్డాయి. పాకిస్థాన్ దురాక్రమణను అరికట్టాలి అని, వియత్నాంలో అమెరికా పైశాచిక కృత్యాన్ని ఖండిస్తూ ఆసియా, ఆఫ్రికాల లాటిన్ అమెరికాదేశాల సమైక్యతా సభ జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని ఉద్ఘాటిస్తూ తాష్కెంట్ సమావేశం జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ పలుచోట్ల బ్యానర్లు కట్టారు.

శాంతి మహాసభలో పాల్గొనేందుకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు, ప్రముఖ వ్యక్తులు హాజరు కావటం పట్ల పట్టణ ప్రజలు హర్షాన్ని ప్రకటిస్తున్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుని స్వాగతోపన్యాసం

నిడదవోలు, డిసెంబరు 25

పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో ఆంధ్రప్రదేశ్ శాంతి మహాసభ నేడు ప్రారంభమయింది. ఈ మహాసభలో పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ బి.వి.సుబ్బారెడ్డికి, సోవియట్ శాంతిసంఘసభ్యులు శ్రీ జ్దా షెనుకోవ్‌కి, అఖిల భారత శాంతిసంఘ కార్యదర్శి శ్రీ చిత్తనిస్వామికి ఆంధ్రప్రదేశ్ శాంతి మహాసభ ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ వి. కె. డి. వి. సత్యనారాయణరాజు స్వాగతం చెప్పారు.

శాంతి మహాసభకు హాజరయిన తదితర ప్రతినిధులకు తన హృదయపూర్వక స్వాగతం చెబుతూ శ్రీ సత్యనారాయణరాజు యీవిధంగా అన్నారు.

"చారిత్రాత్మకమైన నిడదవోలు పట్టణంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ శాంతిమహాసభకు విచ్చేసిన మీ అందరకూ నా హృదయపూర్వక స్వాగతం.

నిడదవోలు పట్టణం ఆంధ్ర చరిత్రలో ప్రముఖ స్థానాన్ని అలంకరిస్తూనేవుంది. దీనిని పూర్వం నిరవద్యపురమనీ, నిరవద్య ప్రాంతమనీ పిలిచేవారు.

చారిత్రాత్మకమైన యీ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ శాంతి మహాసభ జరుపుకొనటం ముదావహం.

ప్రపంచాన్ని ముఖ్యంగా మనదేశాన్ని అనేకక్లిష్ట పరిస్థితులు చుట్టుముట్టుతున్న సమయంలో వివిధ అభిప్రాయాలుగలవారు రాజకీయ వర్గాలు శాంతి వేదికమైన సమావేశం కావడానికి శాంతి స్థాపనపట్ల అందరికీ వున్న ఆకాంక్షే కారణమని వేరే చెప్పనక్కరలేదు.

ఆయుధాల విస్తరణ జరగడంతో ప్రపంచ శాంతికి మరింత ప్రమాదం యేర్పడుతుంది. ఒక ప్రక్క భారత - పాకిస్తాన్ సంబంధాలు చక్కబడలేదు.

యుద్ధవిరమణ జరిగినా పాక్ కవ్వింపు చర్యలు జరుగుతూనేవుంది. అమెరికా, బ్రిటన్లు తమ కుటిల రాజనీతితో పాక్‌ను ప్రోత్సాహం యిస్తూనే వున్నాయి. భారత్‌లో అంతర్భాగమైన కాశ్మీరును తమ స్వప్రయోజనాలకు వినియోగించుకోవాలని చూస్తున్నారు.

ఇటు భారతదేశంలో, వియత్నాంలోనూ సామ్రాజ్యవాదులు సమస్యలు సృష్టిస్తూ శాంతికి భంగకరంగా ప్రవర్తిస్తున్నారు.

భారతదేశానికి విరుద్ధంగా అమెరికా వారితో కుట్రలు పన్నుతున్న బ్రిటన్‌కు సంబంధించిన కామన్వెల్తు నుంచి వైదొలగడానికి యీ మహాసభ తగు నిర్ణయం తీసుకోగలదని ఆశిస్తున్నాము.

అమెరికా ఆహార దిగుమతులమీద ఆధారపడక స్వయంశక్తిని, రక్షణ పాటవాన్ని పెంపొందించుకోవాలి.

పాక్, భారత అధినేతల మధ్య జరిగే తాష్కెంటు సమావేశం జయప్రదం కావాలని ఆశిస్తున్నాము.

వియత్నాంలో అమెరికా క్రూర చర్యలు ఖండించాలి. ఏ దేశభవిష్యత్తును ఆ దేశ ప్రజలే తీర్చి దిద్దు కొనే సిద్ధాంతాన్ని అమెరికా సామ్రాజ్యవాదులు గమనించి వియత్నాం నుండి వారు వెంటనే వైదొలగాలి.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధించాలి. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధించాలని భారతప్రజలు ఆందోళన చేయాలి.

సమగ్రమైన సంపూర్ణమైన నిరాయుధీకరణనుకోరే ఉద్యమాన్ని తీవ్రతరం చేయుటకు భారతప్రజలు కృషిచేయాలి.

ఈ విషయాలన్ని మహాసభ కూలంకషంగా చర్చలు జరపాలి. మహాసభకు విచ్చేసిన పెద్దలకు, ప్రతినిధులకు కూడా హృదయపూర్వక అభివందనాలు యింకొకసారి తెలియచేస్తున్నాను అని ఆయన తన స్వాగతోపన్యాసం ముగించారు.

సిద్ధేంద్ర కళాక్షేత్ర వార్షికోత్సవం

మణిపురీ నర్తకుల నృత్య ప్రదర్శనం

కూచిపూడి, డిసెంబరు 23

ఈనెల 21 న కూచిపూడిలో శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్ర వార్షికోత్సవం జరిగింది.

సుప్రసిద్ధ మణిపురీ నర్తకులు ఝవేరీ సోదరీమణులు ఆ ఉత్సవంలో పాల్గొనడం ఒక ప్రత్యేకత.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖాధికారి శ్రీ ఎం.వి. రాజగోపాల్, ఎం. ఏ.(కాంటాబ్) ఐ. ఎ. ఎస్. ప్రారంభోత్సవం చేశారు.

ఉత్సవానికి శ్రీమతి నయనఝవేరీ అధ్యక్షత వహించారు.

సిద్ధేంద్ర కళాక్షేత్రం కార్యదర్శి, యితర అధికారులు సంస్కృతం, హిందీ, ఇంగ్లీషు భాషలలో స్వాగత పత్రాలు చదివారు.

కూచిపూడి నాట్యం ఆంధ్రప్రదేశ్‌కు పెన్నిధివంటిదని శ్రీ రాజగోపాల్ ప్రారంభోపన్యాసంలో తెలియజేశారు. తాను ఆకాశవాణి డైరెక్టరుగా విజయవాడలో వున్నప్పుడు కూచిపూడి నాట్యంతో తనకుగల సంబంధాన్ని ఆయన తెలియజేశారు. కూచిపూడి నాట్యాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్‌లో వున్న ధనికులంతా భారీగా విరాళాలు యిచ్చి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తనను కూచిపూడి ఆహ్వానించినందుకు శ్రీమతి నయనఝవేరి సంతోషం వెల్లడించారు. కూచిపూడి వచ్చి అసలు కూచిపూడి నృత్యాన్ని చూడగలగడం చాలా ఆనందకరమైన విషయమని ఆమె తన అధ్యక్షోపన్యాసంలో చెప్పారు. అనేక కేంద్రాల్లో కూచిపూడి నృత్యం పేరుతో అనేకమంది ప్రదర్శనలు యిస్తుండగా తాను చూడడం తటస్థించిందనీ, అవి అసలు కూచిపూడి నృత్యాలు, కాదని యిక్కడకు వచ్చిన తర్వాతనే తెలుసుకున్నానని ఆమె చెప్పారు.

కూచిపూడి నృత్యకళ అభివృద్ధికి కళాక్షేత్రానికి శ్రీమతి ఝవేరి రు. 1000 లు బహూకరించారు.

జాతి, వర్గ, ప్రాంతీయ విభేదాలను అతిగమించడానికి కళ ఒక్కటే సాధనమని కళాక్షేత్ర కార్యదర్శి శ్రీ బందా కనకలింగేశ్వర రావు చెప్పారు. భరత మహాముని యావద్భారతాన్ని దృష్టిలో వుంచుకొని నాట్యశాస్త్రాన్ని రూపొందించారనీ, భిన్నత్వంలో ఏకత్వ సాధనకు ఆయనచేసిన కృషి గొప్పదనీ చెప్పారు.

శ్రీ రాజగోపాల్‌కు, మణిపురీ సోదరీమణులకు వారు కూచిపూడి వచ్చినందుకు అభినందనలు సమర్పించారు.

ఝవేరీ సోదరీమణులు మణిపురి నాట్య ప్రదర్శనం చేశారు.

కళాక్షేత్రం విద్యార్థులు కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేశారు.

కూచిపూడిలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శ్రీ జమ్యాల నరసింహశాస్త్రి రు. 5000 లు విరాళం యిచ్చారు.

'కళింగ' సంపాదకుడు, ప్రచురణ కర్తలపై సభాహక్కుల తీర్మానం

భువనేశ్వర్, డిసెంబరు 23

కటక్ నుండి ప్రచురింపబడే ఒరియా దినపత్రిక 'కళింగ' సంపాదకుడు శ్రీ సురేంద్ర మహంతి, ప్రచురణకర్త నరసింగ త్రిపాఠి తమకున్న హక్కులను దుర్వినియోగపరచారని ఒక తీర్మానాన్ని ఒరిస్సా శాసనసభలో హక్కుల కమిటీకి అందజేశారు.

"రాజేంద్ర నారాయణ్‌సింగ్‌దేవ్ రాజకీయ కుట్ర బట్టబయలు" అనేశీర్షిక క్రింద డిసెంబరు 22 పత్రికలో ప్రచురించిన రిపోర్టు ప్రాతిపదికపై ఆ హక్కుల తీర్మానం యివ్వబడింది.

ఒరిస్సా శాసనసభ స్పీకరుపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానంపై డిసెంబరు 20 న జరిగిన చర్చను తప్పుదారిపట్టించేవిధంగాను, క్రమ విరుద్ధంగాను ఆపత్రిక ప్రకటించిందని తెలియజేస్తూ స్వతంత్రపార్టీ సభ్యులు రాజభల్లభ్‌మిశ్రా మరో ముగ్గురు సంయుక్తంగా ఆ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన విద్యుత్‌శాఖ కార్మికులు

కార్మికసంఘ సంతాపం

విజయవాడ, డిసెంబరు 22

కృష్ణాజిల్లా నూజివీడు సమీపంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో విద్యుచ్ఛక్తి శాఖ పనివారల సంఘ సభ్యుడు శ్రీ ఎమ్. వెంకటేశ్వర్లు 21 వ తేదీన మృతిచెందారు. వారి అంత్యక్రియలకు 200 మందికార్మికులుహాజరై తమసంతాపాన్ని వెల్లడించారు. ఇదే దుర్ఘటనలో శ్రీ ఎస్. రాంబాబు, శ్రీ ఎస్. రాములు కుమారుడు కూడ చనిపోయారు. వీరి మృతికి కూడా కార్మిక సంఘంవారు సంతాపం వెలిబుచ్చారు.

మద్రాసు పాడి కేంద్రానికి 4 వేల పశువులు

మద్రాసు, డిసెంబరు 24

మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యమున నడుస్తున్న పాల సరఫరా కేంద్రానికి యెక్కువగా పాలను యిచ్చే 4 వేలపశువులను కొనడానికిమద్రాసు ప్రభుత్వం అనుమతిచ్చింది.

ఇప్పటికి యీపాడి కేంద్రంలో 17 వందల పశువులు పాలిస్తున్నాయి.

తిరుమల తిరుపతి దేవస్థానములు - తిరుపతి.

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పనులకు సీలువేసిన టెండరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరుమల తిరుపతి దేవస్థానములు - తిరుపతి వారికి 15-1-1966 తేదీ సాయంత్రం 4 గంటల లోపల చేరునట్లు కోరబడుచున్నవి. మిగతా వివరములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానములు - తిరుపతి వారి నుండి పొందవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	ఎస్టిమేటు మొత్తం రూ.	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు రూ.	పని పూర్తి చేయు కాలము	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1.	హెచ్. పి. డబ్ల్యు. కాలేజి, తిరుపతి వారికి అమెరికన్ టైపు కుర్చీలు సప్లయి చేయుట (సాంపిలు హెచ్. పి. డబ్ల్యు. కాలేజి ప్రిన్సిపాల్ వద్ద చూడవచ్చును	30,000/-	1,000/-	2 నెలలు	రు. 2/-
2	హెచ్. పి. డబ్ల్యు. కాలేజి. తిరుపతి ([illegible]) వారికి మంచి దేశవాళీ టేకువెక్కతో తయారుచేసిన భోజనపు బల్లలు వగైరా సప్లయిచేయుట	14,000/-	700/-	2 నెలలు	రు. 2/-
3	నాగాశివసదనం, హైదరాబాద్‌లో వివాహ హాలుకు లైటింగు వగైరా అభివృద్ధి చేయుట	8,000/-	375/-	2 నెలలు	రు. 2/-

(సం) కె. ఉమాపతి.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
తిరుపతి, 22-12-1965.

రేడియో

సోమవారం, డిసెంబరు 27

శక 1887 ★ పుష్య 6

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం. శుభోదయం – ప్రసార విశేషాలు; 6.40 ఆం. వా: 6.45 భక్తిరంజని. హై. రిలే: 6.55 సూక్తి ముక్తావళి: 7.00 తె. వా: 7.15 హై. వలె: 7.30 సంగీతశిక్షణ: 7.45 అల్లంరాజు సోమేశ్వరరావు; 8.00 ఆం. వా: 8.15 హిం. వా; 8.30 హై. వలె; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 హై. రిలే; 12.05 వాద్య సంగీతం: 12.15 దేశభక్తి పాటలు; 12.30 కార్మికులకు; 1.00 అల్లంరాజు సోమేశ్వరరావు; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 హై. రిలే: 6.00 ఆం. వా: 6.05 వాద్య బృందం: 6.15 ప్రాం. వా: 6.25 ప్రస్తుతాంశం; 6.30 వ్యవసాయికవిషయాలు: 7.00 తె.వా: 7.15 దీక్ష; 7.30 సంగీతోత్సవము; 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వా: 9.30 సంగీతోత్సవము; 11.55 ఆం. వా: 12.00 వాతావరణసూచన – జన గణ మన – ప్రసార సమాప్తి.

హైదరాబాద్ – ఎ

(405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం – కార్యక్రమవివరణ: 6.40 ఆం. వా: 6.45 భక్తిరంజని: 6.55 సూక్తి ముక్తావళి: 7.00 తె. వా: 7.15 లలిత సంగీతం: 7.30 గానసుధ: 8.00 ఆం. వా: 8.15 సంకీర్తనం: 8.30 ఖయాల్: 9.00 ప్రసార సమాప్తి.

11.45 [illegible]: 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు: 1.00 వేణువు: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 మరాఠీ శ్రోతలకు: 2.10 ఉ. వా: 2.20 నిర్మలాదేవి, బేగం అఖ్తర్; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 లలిత సంగీతం: 5.50 పద్య పఠనం: 6.00 ఆం.వా: 6.05 ప్రాం. వా – ఉర్దూ: 6.15 ప్రాం.వా: 6.25 ప్రస్తుతాంశం: 6.30 వి. రిలే: 7.00 తె.వా: 7.15 [illegible]: 7.30 హై. బి. వలె; 8.55 ప్రస్తుతాంశం: 9.00 ఆం. వా: 9.15 ఉ. వా: 9.30 హై. బి. వలె: 10.30 ఆం. వా: 11.00 నేటి భావన – జన గణ మన – ప్రసార సమాప్తి.

హైదరాబాద్ – బి

కడప

265.5 మీ (1130 కిలోసై.)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై.)

సాయంత్రం 5.30 నుండి రాత్రి 9.30 వరకు

89.42 మీ (3355 కిలోసై.)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6.30 హై.ఎ.వలె: 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8.0 హై. ఎ. వలె: 9.30 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై.)

(హైదరాబాద్ మాత్రమే)

11.45 హై. ఎ. వలె; 12.15 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 హై. ఎ. వలె: 1.00 వేణువు: 1.30 హై. ఎ. వలె: 2.00 వేణువు: 2.30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

సాయంత్రం: 5.30 హై. ఎ. వలె: 7.00 తె. వా: 7.15 హై. ఎ. వలె: 7.30 సంగీతోత్సవం; 8.55 హై.ఎ.వలె: 9.15 ఆంగ్ల: 9.30 సంగీతోత్సవం; 11.00 నేటి భావన – జన గణ మన – ప్రసార సమాప్తి.

మద్రాస్ – బి

211.3 మీ (1420 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం–మంగళగానం; 6.35 నేటి కార్యక్రమవివరణ; 6.40 ఆం. వా: 6.45 తుడిప్పాడగళ్: 7.0 త. వా: (193.5 మీటర్లపై కూడా) 7.15 ఇత్తికోలం: 7.30 సంగీతామృతం: 8.00 ఆం. వా: 8.15 ప్రసార సమాప్తి.

211.3 మీ. (14.20 కిలోసై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 మధురగీతం: 2.10 సమాప్తి.

5.30 నుండి 6.40 వరకు 60.9మీ. పైగూడా

సాయంత్రం: 5.30 క్రిస్మస్ సంగీతం; 6.00 ఆం.వా: 6.05 ప్రాంతీయ తెలుగువార్తలు; (193.5 మీటర్లపై కూడా) 6.20 స్థానిక ప్రకటనలు – వాణిజ్య వార్తలు – కార్యక్రమ వివరణ: 6.40 వేణువు: 7.00 త. వా: (193.5 మీటర్లపై కూడా) 7.15 సంగీతోత్సవం: 8.0 ఆంగ్ల: 8.15 సంగీతోత్సవం: 8.55 ప్రస్తుతాంశం: 9.00 ఆం. వా: 9.30 పటేల్ మెమోరియల్ లెక్చర్స్: 10.30 ఆం. వా. 10.35 జన గణ మన – సమాప్తి.

* * *

కనిపించుటలేదు

ఆరెకపూడి క్రాంతికుమార్ వయస్సు 22. ఎరుపు. కుడిమోచేయి కొంచెం అవుడు. చొంగకార్తూ వుంటుంది. జాడ తెలిసిన, తీసుకు వచ్చినా తగిన బహుమతి. క్రాంతీ అమ్మ మంచం పట్టింది నీకోసం. వెంటనే రా. అడ్రసు యిస్తే డబ్బు పంపిస్తాను. చదవకపోయేమానిలే వెంటనే రా.

ఆరెకపూడి నాగభూషణం,
హిందీ పండిట్
అంగలూరు. కృష్ణాజిల్లా.

* * *

రహదారీ చీటీలు సరిగాలేవని కమర్షియల్ టాక్స్ అధికార్లు సాగిస్తున్న అక్రమ వసూళ్లు

వెంటనే నిలుపుదల చేయాలని తణుకుతాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీసుబ్బరాజు విజ్ఞప్తి

తణుకు, డిసెంబరు 23

రైతాంగం మార్కెట్టుకు సరుకు తీసుకొని వెళ్ళేటప్పుడు తమతో వుంచుకోవలసిన రహదారీచీటీలు సరిగాలేవనే సాకుతో [illegible] కమర్షియల్ టాక్స్ ఆఫీసరు విపరీతంగా అపరాధపు సొమ్ము వసూలు చేస్తున్నారనీ. రహదారీ చీటీలోవున్న లోపాలను సాకుగా తీసుకొని ఇటువంటి కాంపౌండింగ్ టాక్స్ వసూలు చేయటం చట్టసమ్మతం కాదనీ ప్రభుత్వం ఈ విషయంలో తగుచర్య తీసుకొని రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే తొలగించాలనీ తణుకు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ భూపతిరాజు సుబ్బరాజు ఒక విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తి ఈ విధంగా ఉంది:

పశ్చిమ గోదావరిజిల్లాలో తాడేపల్లిగూడెం. బెల్లం మార్కెట్టుకు ముఖ్యకేంద్రము. జిల్లాలోని అన్ని తాలూకాలనుండి రైతులు స్వయంగాను, కమిషన్‌దార్ల ద్వారాను తాము ఉత్పత్తి చేసిన బెల్లమును లారీల ద్వారాను, పడవలమీదను, బళ్ళమీదను తాడేపల్లిగూడెం తీసుకొని వచ్చి అమ్ముతుంటారు. మనరాష్ట్రంలోని వర్తకులు మాత్రమే గాకుండా, ఇతర రాష్ట్రాలనుండి కూడా వర్తకులు తాడేపల్లిగూడెం వచ్చి బెల్లం కొనుక్కొంటూ ఉంటారు. ఇది చాలా కాలమునుండి జరుగుచున్నది.

1963 సంవత్సరములో సేల్సు టాక్సు సవరణ చట్టం అమలులోకి వచ్చింది. సరుకు ఒకచోటనుండి మరియొకచోటుకు ఎగుమతి చేసేటప్పుడు రహదారీచీటీ ఉండాలని అందులో ఉంది. ఇటువంటి రహదారీ చీటీలను రైతులు, చదువురానివారు, అమాయకులయినందువలన తప్పులులేకుండా వ్రాయుట అనేది అసాధ్యం. ఈ విషయమును దాని వ్యాఖ్యానము పిటీషన్ల ద్వారా అసెంబ్లీ ను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చాను. కాని ప్రభుత్వము ఈ విన్నపమును పెడచెవిని పెట్టింది. ఒకే లారీపైన 4, 5 గురు రైతులు కలిసి తాము తయారుచేసిన బెల్లంను తీసుకొని వెళుతూ ఉంటారు. ఒక గుమాస్తా చేయవలసిన పనిని ప్రతిరైతు చేయాలి అనుకొంటే సాధ్యముకాని పని. ఏదోరకంగా రహదారీచీటీ వ్రాసి పట్టుకొని వస్తుంటా రైతు వెళ్ళుచున్నప్పుడు పాలకొల్లు డి. సి. టి. ఓ. ఆ లారీలను ఆపుచేసి సరుకు దింపివేసి కాంపౌండింగు టాక్సు వసూలు చేయుచున్నారు.

మార్కెట్టు ఎప్పుడూ ఒకరకంగా వుండదు. అనవేళ ధరలు పడిపోయి విపరీత నష్టమునకు బెల్లం రైతులు గురి అవుతున్నారు. సేల్సు టాక్సు ఆఫీసర్ల విపరీత ప్రవర్తనవలన అమాయక రైతులు తమవెంట ఊళ్ళో తిండి తిప్పలులేక సరుకునకు కాపలా ఉండవలసి వస్తోంది. తాము రైతులని. వేరెలు సరిగా వ్రాయలేదని. తమ గ్రామాధికారుల నుండి తాము రైతులని వ్రాయించుకొని వస్తామని ఎన్ని విధాల చెప్పినను వినకుండా 3 లేక 4 రోజులు ఉప్పు తర్వాత కాంపౌండింగ్ టాక్సు వేసి అది కట్టిన తరువాతనే సరుకు తీసుకొని వెళ్ళమని చెబుతున్నారు. దీనిపై అప్పీలుకూడా చేసుకొనుటకు వీలులేదు. "డిఫెక్టివ్ బిల్లు" అన్నా రైతులపై ఈ రకంగా కాంపౌండింగ్ టాక్సు వేయుట చట్టవిరుద్ధము కాన వెంటనే ప్రభుత్వం ఈ అన్యాయమును నివారించవలెనని కోరుచున్నాను.

ఇదివరకు అక్రమంగా ఈ పద్ధతుల వసూలు చేయబడిన సొమ్మును రైతులకు తిరిగి వాపసు ఇవ్వవలసినదని కోరుచున్నాను.

సింహళంలోని విదేశీ బ్యాంకులలో 2 వేల మంది పనివారి సమ్మె

ఈనెల 28 నుండి ప్రారంభం

కొలంబో, డిసెంబరు 24

సింహళంలో వున్న విదేశీ బ్యాంకులలో పనిచేస్తున్న రెండువేలమంది ఉద్యోగులు యీనెల 28 నుండి సమ్మె ప్రారంభించాలని నిర్ణయించారు.

మూడు భారతీయ బ్యాంకులతో కలుపుకొని సింహళంలో పన్నెండు విదేశీబ్యాంకులున్నాయి.

వైద్య సదుపాయాలు, రెండు నెలల మొత్తం వేతనంగాని, మూడు నెలల మూల వేతనంగాని, పెన్షనుమీద అలవెన్సులు, పూర్తి జీతంతో మూడు మాసాల సెలవు మొదలైన డిమాండ్లను కోరుతూ ఉద్యోగులు సమ్మెచేయుటానికి నిర్ణయించారు.

మంత్రికి శాసనసభ్యుని వినతి పత్రం

ఏలూరు, డిసెంబరు 23

రివెన్యూశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఇటీవల ఏలూరు వచ్చిన సందర్భంలో శాసన సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ వారిని కలుసుకొని తణుకు తాలూకా చెరకు రైతుల తరఫున మంత్రి కొక విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు.

ఆ విజ్ఞప్తి పత్రంలో ఇలా తెలిపారు. తణుకు తాలూకాలో ఎక్కువమంది రైతులు చెరకు పండించడం జరుగుతున్నది. రైతులు చెరకును పంచదార మిల్లులకు సప్లయి చేయుదురు. మరి కొంతమంది బెల్లం తయారు చేయడము జరుగుతున్నది. తయారుచేసినబెల్లాన్ని పడవల మీద, బండ్ల మీద, లారీలమీదకూడా మార్కెట్టుకు తీసుకొని వెళ్ళడం జరుగుతున్నది. లారీల మీద తీసుకొనివెళ్ళే బెల్లాన్ని, చెక్ పోస్టుల వద్ద కమర్షియల్ టాక్సు అధికారులు అడ్డగించి అనవసరంగా, అక్రమంగా రైతులకు నష్టము, కష్టము కల్గించుచున్నారు.

దారి బిల్లులు పూర్తి చేయడములో ఏవైనా చిన్న పొరపాట్లు రైతులకు తెలియక జరిగితే రోజుల తరబడి సరుకుతో వున్న లారీలు ఆపు జేయడం, రైతులపై కాంపౌండింగ్ ఫీజు విధించడము జరుగుతున్నది. ముఖ్యంగా పాలకొల్లు కమర్షియల్ టాక్సు అధికారి ఈ విధంగా రైతులను విపరీతంగా కష్టనష్టాలకు గురిజేస్తున్నారు.

ఈ విషయాన్ని పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలిచ్చి చెరకు పండించి బెల్లం తయారు జేసుకొనే రైతులకు ప్రోత్సాహము సహాయం అందించవలెనని శ్రీ వంకా సత్యనారాయణ అందజేసిన విజ్ఞప్తిలో కోరారు.

(వి. ప్ర.)



7 వ వారం

ఆడబ్రతుకు

జెమినీ వారి
మహత్తర తెలుగు చిత్రం

దర్శకత్వం
వేదాంతం రాఘవయ్య
సంగీతం..విశ్వనాథన్. రామమూర్తి
పాటలు..సి.నారాయణరెడ్డి. ఆచార్య ఆత్రేయ
మాటలు..ఆచార్య ఆత్రేయ
నిర్మాత
యస్. యస్. వాసన్



Roopkala

త్వరలో!

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్

జమీందార్

స్క్రీన్‌ప్లే-డైరెక్షన్: వి.మధుసూదన రావు..... నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి

కథ • మాటలు
ముళ్ళపూడి వెంకటరమణ
పాటలు: సి. నారాయణ రెడ్డి
ఆరుద్ర. కొసరాజు, దాశరథి
సంగీతం
T. చలపతి రావు
కళ
జి.వి. సుబ్బారావు
నృత్యం
హీరాలాల్
కూర్పు
అక్కినేని సంజీవరావు
కెమెరా
సెల్వరాజు

వాహినీ రిలీజ్

VANIE PUBLICITIES

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్ ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్ విజయవాడ - 4. ప్రధాన సంపాదకుడు; ఏటుకూరు బలరామమూర్తి.